# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, మార్చి 7, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- III నంబరు -- 4

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 17

## WEDNESDAY, THE 7th MARCH, 2012

**13 L.A. IX SESSION, VOL— III No. - 4**

**17 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి |
| | | శ్రీ జి. వెంకట శేషు |
| | | శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు |
| | | శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి |
| | | శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : పదహారవ రోజు)

## బుధవారం, మార్చి 7, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. ప్రత్యేక ప్రస్థావనలు

5. ప్రకటన

   అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు కామన్‌వెల్త్ దినోత్సవ నిర్వహణ గురించి

6. లఘుచర్చ

   రాష్ట్రంలోని విద్యుత్తు సరఫరా పరిస్థితిపై లఘుచర్చ

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## బుధవారం, మార్చి 7వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

MR. SPEAKER: (1) I am in receipt of adjournment motion given notice of by Sri Ramana Garu regarding ban on export of cotton is DISALLOWED.

(2) Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding scarcity of drinking water and fodder due to drought is DISALLOWED.

(3) Adjournment Motion given notice of by Sri E. Lakshminarayana Garu regarding alleged increase of property tax is DISALLOWED.

(4) Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding alleged increase of water charges in municipal areas is DISALLOWED.

Let us go on for Question Hour.

Q.No. 101 ( 4697 ) is postponed.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి 'పత్తి రైతులను ఆదుకోండి , సంక్షోభంలో రైతాంగం, చలనం లేని ప్రభుత్వం' అని వ్రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER : I have already assured you that we will have a detailed discussion. Government has also come forward to discuss on farmers' issues.

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) ః ఈ సభలో వచ్చే పరిస్థితి కనబడడం లేదు. ప్రభుత్వాన్ని ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. కాటన్ ఎక్స్‌పోర్ట్‌ని ప్రోత్సహించండి.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు విద్యుత్ సమస్య పైన చర్చ పూర్తయిన తరువాత సోమవారం కాని మంగళ వారం కాని మీరందరూ నిర్ణయించిన మేరకు రైతుల మీద చర్చించుకోవచ్చు. రైతులు ఎదుర్కొంటున్న సమస్య మీద తప్పకుండా చర్చిద్దాము. గత సమావేశంలో శాసనసభలో కూడా

చర్చించుకున్నాము. తప్పకుండా చర్చించుకుందాము. You must come in a different form. You can utilize other devices.

( అంతరాయం )

అవునండి, డిమాండ్స్ ఉన్నాయి. you can come in a different form.ఇది కాకుండా అవసరమయితే షార్ట్ డిస్కషన్ రైతుల మీద టేకప్ చేద్దాము.

( సభ్యులు శ్రీ జె. రంగారెడ్డి, శ్రీ ఇ. లక్ష్మీనారాయణ తమ తమ స్థానాలలో నిలబడి రైతులను ఆదుకోండని కోరారు )

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) : స్పిన్నింగ్ మిల్స్ వారు, రైతులు దెబ్బ తిన్నారు. రైతులంతా సంక్షోభంలో ఉన్నారు.

( అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (వ్యవసాయ శాఖా మంత్రి) : అధ్యక్షా, క్రిందటి సంవత్సరం పత్తికి సంబంధించి 80 లక్షల బేళ్లు ఎగుమతి చేసిన తరువాత లోకల్ కన్జమ్షన్ కోసం బ్యాన్ పెట్టారు. ఈ సంవత్సరం 95 లక్షల బేళ్లు ఎగుమతి చేసిన తరువాత బ్యాన్ పెట్టారు. రైతుల వద్ద ఇంకా 20 శాతం పత్తి ఉంది.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు నుంచి రైతుల వద్ద ఇంకా 60 శాతం పత్తి ఉందని వినవచ్చింది)

లేదు, 20 శాతం మాత్రమే ఉంది. మా దగ్గర లెక్క ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారితో, కేంద్ర మంత్రి గారితో నిన్ననే మాట్లాడారు. ఈ రోజు లేఖలు కూడా వ్రాసారు. మరొక 20 లక్షల బేళ్ల ఎగుమతి సదుపాయం ఇవ్వమని చెప్పడం జరిగింది. 3.45 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి దేశంలో అయితే, 2.45 లక్షల బేళ్లు వినియోగంలోకి వస్తుంది. తేడా 100 లక్షల బేళ్లు. ఇప్పటికి 95 లక్షల బేళ్ల వరకూ ఎగుమతి అయింది. 5 లక్షల బేళ్లు మాత్రమే దేశం మొత్తం మీద చేయవలసి ఉంది. ఎగుమతి దేశం మొత్తం గురించి ఉంటుంది. ఇది కూడా లోకల్ కన్జమ్షన్ ఫ్లక్చుయేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టింది. 95 లక్షల బేళ్లు ఎగుమతి అయిన తరువాత బ్యాన్ పెట్టుడం జరిగింది. దక్షిణాదిలో ఈ మధ్య విద్యుత్ కొరతను దృష్టిలో పెట్టుకొని మరొక 20 లక్షల బేళ్లు తక్కువ వస్తోందనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు నిన్న మాట్లాడడం జరిగింది. ఈ రోజు కూడా ఆ మేరకు లేఖలు వ్రాసారు. నిన్ననే వారితో మాట్లాడారు. దాని కోసం ప్రయత్నం చేస్తున్నాము.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః డిమాండ్స్‌లో మాట్లాడుకోండి. Minister for Municipal Administration.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి (మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి)ః అధ్యక్షా, దీనికి సంబంధించి రేపు డిమాండ్స్‌లో మాట్లాడేటప్పుడు సమాధానం చెప్పడం జరుగుతుంది.

(ఈ సందర్భంలో కొందరు తెలుగు దేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకొని 'పత్తి రైతులను ఆదుకోవాలని' నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః డిమాండ్స్‌లో మాట్లాడవచ్చు. అప్పుడు చర్చించుకుందాము. ఇప్పుడు వినండి. డిమాండ్స్ అప్పుడు ఖచ్చితంగా మాట్లాడుకోవచ్చు. ప్రభుత్వం తరపు నుండి మంత్రి గారు స్పష్టంగా చెప్పారు. ప్రస్తుతం ఉన్న వివరాలు అందచేశారు. త్వరలో మనం షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దాము. అప్పుడు మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్రకుమార్ ః మున్సిపల్ శాఖా మాత్యులను మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్ః మున్సిపల్ శాఖ మంత్రి గారు అదే సమాధానం చెప్పారు. మీకు వినపడ లేదు. చర్చలో మాట్లాడండి. డిమాండ్స్‌లో పాల్గొనండి. తప్పకుండా మీకు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. సమాధానం ఇస్తారు. We will take up discussion next week.

ఉ.9.10

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు ' ప్రత్తి రైతులను కాపాడండి – ప్రత్తి రైతులను కాపాడండి' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు.)

MR.SPEAKER : Please call back your Members. Let us go into the Question Hour. ఇదే అంశంపై మీరు వేరే నిబంధన ప్రకారం రండి. తప్పకుండా చర్చించవచ్చు. ప్రభుత్వం నుండి మీకు కావాల్సిన సమాచారాన్ని తీసుకోవచ్చు. దయచేసి మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(అంతరాయం)

వ్యవసాయం పైన డిమాండ్స్‌ని మూవ్ చేయడం జరిగింది. ఆ డిమాండ్స్‌పై చర్చించేప్పుడు మీరు మాట్లాడండి.

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు 'ప్రత్తి ఎగుమతులను వెంటనే ప్రారంభించాలి' అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు.)

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, సంబంధిత శాఖ మంత్రి గారు రైతులకు సంబంధించి, ప్రత్యేకించి ప్రత్తి రైతులకు సంబంధించి వారు ఏ ఏ చర్యలు తీసుకొంటున్నారన్న విషయాలు స్పష్టంగా చెప్పడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలకు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకొంటామో, వారిని కాపాడే ప్రయత్నం ఏ విధంగా చేస్తామో, ఆ విషయాలు కూడా చెప్పడం జరిగింది. సభ సజావుగా జరగడానికి సహకరించాలని వారిని కోరతున్నాను. ఒక అంశంపై అడ్జర్న్‌మెంట్ మోషన్ మొత్తం ఒక సిటింగ్‌లో ఒకసారే ఇవ్వాలని రూలింగ్ ఉంది. ఈ విషయంలో వారిని కోరేదేమంటే, వారు ఈ అంశాన్ని చర్చించడానికి వివిధ రూపాల్లో నిబంధనల ప్రకారం రావచ్చు. ఈ రోజు పపర్‌పై చర్చ పూర్తి స్థాయిలో వచ్చే అవకాశం ఉంది. డిమాండ్స్, క్వశ్చన్స్ కూడా చర్చకు రావాల్సి ఉన్నందున సభ్యులు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు ' ప్రత్తి రైతులను కాపాడండి – ప్రత్తి రైతులను కాపాడండి' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ : షార్ట్ డిస్కషన్ టేకప్ చేసినప్పుడు రైతుల సమస్యలపైన, ప్రత్తి రైతులకు సంబంధించిన అంశంపైనా తప్పకుండా మాట్లాడండి.

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు 'కాపాడాలి కాపాడాలి, ప్రత్తి రైతులను కాపాడాలి' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు.)

(అంతరాయం)

MR.SPEAKER: The Govt. has come forward. I am also assuring to the Members that you will have short discussion on that. ప్రభుత్వం దృష్టికి మీరు తీసుకు వచ్చారు. మంత్రి గారు సమాధానం చెప్పారు. వ్యవసాయంపై చర్చించినప్పుడు, రైతుల సమస్యలపైన, ప్రత్తి

రైతులకు సంబంధించిన అంశంపైనా తప్పకుండా మాట్లాడండి. అవకాశం కల్పిస్తాను. వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్స్ ఆల్‌రెడీ మూవ్ అయ్యాయి. ఆ డిస్కషన్ వచ్చినప్పుడు మీరు పార్టిసిపేట్ చేయండి. ఈ రోజు విద్యుత్ పై చర్చించిన పిమ్మట, వ్యవసాయంపై చర్చిద్దాం. Please appeal to your Members to come back to their seats. Let us go on to the Question Hour. Please cooperate.

(అంతరాయం)

దయచేసి సహకరించండి. ప్రశ్నోత్తరాల సమయం వృథా చేసుకోకండి. చాలా మంది సభ్యులకు సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి.

(అంతరాయం)

The House is adjourned for 15 minutes.

(At 9-15 a.m. the House was adjourned for 15 minutes.)

ఉ.9.50

(The House re-assembled at 9.51 A.M of the Clock of the House and the Hon'ble Speaker took the Chair.)

MR. SPEAKER: Q. No. 101(4697) has been postponed. Now, Q. No.102(5146) Minister for Animal Husbandry and Fisheries.

(ఈ దశలో తెలుగు దేశం పక్ష సభ్యులు శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు మరియు శ్రీ డి.నరేంద్ర కుమార్ పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పత్తి రైతుల సమస్యలపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేయసాగారు.

MR. SPEAKER: We will take it up in the discussion. Please co-operate.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : పత్తి రైతుల సమస్యలమీద చర్చించటానికి ఒక సమావేశం ఏర్పాటు చేయమని సంబంధిత మంత్రిగారిని ఆదేశించండి సర్.

MR. SPEAKER: I am assuring you that we will take up the discussion రైతుల సమస్యలపై మనం చర్చించుకున్నప్పుడు మీరు ఆ విషయం గురించి తప్పకుండా ప్రస్తావించండి. ప్రభుత్వం నుంచి కూడా మీకు సమాధానం వస్తుంది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

## మత్స్యకారులకు గృహ నిర్మాణం

ప్రశ్న నెం.102(5146)

సర్వశ్రీ జె.వెంకట రమణ (కైకలూరు), వి.వి.శివరామ రాజు (ఉండి), అంబటి బ్రాహ్మణయ్య (అవనిగడ్డ), వి.జోగేశ్వరరావు (మండపేట), దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం – గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, పశు వైద్య విశ్వ విద్యాలయం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో మత్స్యకారులకు చెల్లించాల్సిన డీజిల్ సబ్సిడీ బకాయి ఉన్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, అందుకు సంబంధించిన సంవత్సరం వారీ వివరాలు ఏమిటి ;

ఇ) 2005 సంవత్సరంలో సునామీ వల్ల గృహాలు కోల్పోయినటువంటి మత్స్యకారుల కుటుంబాలకు గృహాల నిర్మాణాలు ఇప్పటి వరకు పూర్తి కాలేదన్న విషయం వాస్తవమేనా ;

ఈ) మంజూరు చేసిన గృహాల సంఖ్య ఎంత ; పూర్తి చేసిన గృహాల సంఖ్య ఎంత ;

ఉ) అట్టి గృహాలను పూర్తి చేయకపోవటానికి గల కారణాలు ఏమిటి?

**మత్స్య పరిశ్రమ, పశు వైద్య విశ్వ విద్యాలయం శాఖ మంత్రి (శ్రీ పి.విశ్వరూపు) ః**

అ) లేదండీ.

ఆ) బకాయిలను పరిష్కరించటానికి రూ.2937.73 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

ఇ) లేదండీ.

2005-06 సంవత్సరంలో, సునామీ పోటు అలల్లో పూర్తిగా నష్టపోయినటువంటి గృహాల నిర్మాణం కోసం "రాజీవ్ గాంధీ పునరావాస ప్యాకేజీ" అని పిలిచే కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వం 481 గృహాలను మంజూరు చేసింది. 481 గృహాలన్నింటినీ పూర్తి చేయడమయింది.

పై దానికి అదనంగా, 9 కోస్తా జిల్లాలలో సునామీ పోటు అలలు కారణంగా నష్టపోయినవారికి ప్రత్యేకించి మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం 40,000 గృహాలను మంజూరు చేసింది.

మంజూరు చేసిన 40,000 గృహాలకు గాను, 34,789 గృహాలను చేపట్టి, పూర్తి చేయడమయింది. ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద సంతృప్తీకరణ విధానం పై అన్ని బిపిఎల్ కుటుంబాల వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినందున, 34,789 గృహాలకు మాత్రమే ఈ పథకాన్ని పరిమితం చేయడమయింది.

ఈ) కేంద్ర ప్రతిపాదిత 'ఆర్‌జెఆర్‌పి' క్రింద 481 గృహాలను, రాష్ట్ర ప్రభుత్వ పథకం క్రింద 34,789 గృహాలను మొత్తం 35,270 గృహాల నిర్మాణాన్ని పూర్తి చేయడమయింది.

ఉ) మత్స్యకారుల కోసం మిగిలి వున్న గృహ నిర్మాణ అవసరాలను ఒక సంతృప్తీకరణ విధానం పై ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద తీర్చడమవుతున్నది.

శ్రీ జె.వెంకట రమణః నమస్కారం అధ్యక్షా, ఈ రోజు మంత్రి గారు చెప్పిన సమాధానంలో చాలా అవాస్తవాలున్నాయి. వాస్తవాలకు సత్యదూరమని చెబుతారు కదా. వారి సమాధానం సత్య దూరంగా వున్నట్లు అనిపిస్తున్నది. ఏమంటే మత్స్యకారులకు సంబంధించి 2002 కన్నా ముందున్న మెకనైజ్డ్ బోట్లకు, అంతకుముందు రిజిస్టరైన బోట్లకు మాత్రమే ప్రభుత్వం సబ్సిడీ మీద డీజిల్ ఇవ్వడానికిప్రభుత్వం నిర్ణయించింది. ఆ విషయం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. ఎక్కడైనా సరే మెకనైజ్డ్ బోట్స్ కానీ సోనా బోట్స్ కాని పది సంవత్సరాల తరువాత డిమాలిష్ చేస్తారు కాబట్టి అవన్నీ పాతపడిపోయిన బోట్లు కాబట్టి అలాగ 80 శాతం బోట్లు పాతపడి పోయాయి కాబట్టి వాటికిసబ్సిడీ ఇవ్వకుండా విరమించటం కోసం మత్స్యకారులకు అన్యాయం చేసేవిధంగా 2002 వరకు వున్న బోట్లకు మాత్రమే ఇస్తామని చెబుతున్నారు. 80 పర్సెంట్ బోట్లన్నీ 2002 తరువాత కొనుగోలు చేసినవే. వాటన్నిటికీ కూడా సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరముంది. నాకు తెలిసినంత వరకు పాత సడ్సిడీ క్రింద ఇవ్వాల్సిన మొత్తం దాదాపు రు. 60 కోట్ల వరకు ప్రభుత్వం బాకీ వుందన్న విషయం మంత్రి గారికి తెలుసో లేదో నాకు తెలియదు. అదే విధంగా మెకనైజ్డ్ బోట్లు పెద్దపెద్ద వాళ్ల చేతుల్లో వున్నాయి. కాని సోనా బోట్లు చిన్న చిన్న వాళ్ల చేతుల్లో వున్నాయి. వాళ్లకు కేవలం 300 లీటర్ల వరకే సబ్సిడీ ఇస్తున్నారు. దానిని 600 లీటర్ల వరకు పెంచుతామని చెప్పి ఇప్పటి వరకు ప్రపోజల్ పెట్టలేదు. మత్స్యకారులకు ఎన్నో చేస్తున్నామని చెబుతున్నారు. ఏం చేస్తున్నారు సార్? కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన తరువాత వృద్ధాప్య పెన్షన్లు ఇస్తున్నారు. మత్స్యకారులు వాళ్లకన్నా ఏం తీసిపోయారు? వాళ్లకన్నా చాలా దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వాళ్లు అర్ధ రాత్రి లేచి ఎముకలు కొరికే చలిలో రాత్రనక, పగలనక సముద్రంలో వేటకు వెళ్లి ఎప్పుడు తిరిగొస్తారో తెలియని పరిస్థితుల్లో వాళ్లకు 50 సంవత్సరాలు రాకముందే వృద్ధాప్యం వచ్చేస్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాళ్లకు కూడా వృద్ధాప్య పించన్లు చెల్లించే ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. మత్స్యకారుల గృహాల గురించి మంత్రి గారు చెప్పారు? గృహాలకు సంబంధించి ఏంటండీ మీరు చేసింది? గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు 2004 సంవత్సరానికి ముందు ఐరన్

కేవలం  రు. 13 నుండి 15 వేలలోపు టన్ను వుండేది. సిమెంట్ బస్తా రు.  90 రూపాయలుండేది. అప్పుడే ప్రతి మత్స్యకారుడికి  రు. 40,000 చొప్పున గృహాన్ని మంజూరు చేయడం జరిగింది. కాని ఈ రోజున సిమెంట్ బస్తా  దగ్గరదగ్గర రు. 250 నుంచి రు. 300 వరకుంది. ఐరన్ టన్ను రు. 50,000 నుండి రు.60,000 వరకుంది. ఇట్టి పరిస్థితుల్లో ఒక్కొక్క గృహానికి కనీసం రు. లక్ష నుండి లక్షా 20 వేల వరకు మంజూరు చేయాల్సిన అవసరమున్నది.  కాని మీరు ఇందిరమ్మ గృహాలు శాచురేషన్ పద్ధతి అంటున్నారు. ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నాను. మత్స్యకారులకు అది చేస్తాం, ఇది చేస్తామంటూ ఏదో ఒరగబెడతామంటున్నారు. అయ్యా మీరు ఇచ్చేది చాలా అన్యాయం.  దీనిపై  మంత్రి గారు స్పందించాల్సిన అవసరముంది.  ఇక ఇన్సూరెన్స్ విషయానికొస్తే  మత్స్యకారుడెవరైనా చనిపోతే లక్షరూపాయల ఇన్సూరెన్స్ మొత్తం వస్తుందని ఆ రోజున రవీంద్ర భారతిలో  మత్స్యకారుల దినోత్సవం రోజున స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు ఎలక్షన్ల ముందు ఓట్ల కోసం  మత్స్యకారులందర్నీ పోగు చేసి మీటింగ్ పెట్టి  చెప్పిందేమిటంటే మత్స్యకారుడెవరైనా సరే  చనిపోయిన సందర్భంలో  ఒక్కొక్క మత్సకారునికి   లక్ష రూపాయలు ఇన్సూరెన్స్  కంపెనీ నుంచి, లక్ష రూపాయలు ప్రభుత్వం నుంచి కలిపిమొత్తం రెండు లక్షల రూపాయలు చెల్లించే ఏర్పాటు చేస్తామని చెప్పారు.  అది ఈ రోజు వరకు ఆచరణలోకి రాకపోవడం దురదృష్టకరం.  అదేవిధంగా మత్స్యకారుల సొసైటీలకు  సంబంధించి రు. 60 కోట్లు  ఉంది. ఆధారాలు  కూడా వున్నాయి, తెలుసుకోండి.  ఆ రోజున రవీంద్ర భారతిలో సభ జరిగింది. అదేవిధంగా మత్స్యకారులకు సంబంధించి.......

మిస్టర్ స్పీకర్ః  అనుబంధ ప్రశ్న అడగండి మీరు.....

శ్రీ జె.వెంకట రమణః  అదే సార్......   నేననేది .....     సార్,  సంక్షేమం  సంక్షేమం అంటున్నారు. సంక్షేమం గురించి చెప్పేటప్పుడు  ఈ విషయాలగురించి మాట్లాడాల్సి వస్తున్నది. అదేవిధంగా  మత్సకారులకు  సంబంధించి రు. 60 కోట్లు రద్దు చేస్తామన్నారు.   ఇందిరమ్మ ఇళ్లు అంటున్నారు.  రు. 40,000  ఇస్తే ఏ మూలకు సరిపోతుంది సార్?  కోస్టల్ ఏరియా అంతా కూడా లూజ్‌గా వుండే ప్రాంతం.   అది అంతా డెల్టా ప్రాంతం.   అదేవిధంగా ఉప్పుటేరు   పక్కన కూడా మత్స్యకారులున్నారు.  సిఆర్‌జడ్ జోన్‌లో వున్న వారికి మాత్రమే మత్స్యకార  ప్రత్యేక  సౌకర్యాలు కల్పించడం అన్యాయం.   గంగపుత్రులనే వారు చెరువుల్లో బ్రతుకుతున్నారు. అప్‌ల్యాండ్‌చెరువుల్లో వున్నారు. నది ఒడ్డున వున్నారు. ఉప్పుటేరు ఒడ్డున కూడా వున్నారు.  మత్సకారులకు ఏవైతే సౌకర్యాలు వర్తిస్తున్నాయో  వీరికి  కూడా ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను.  అదేవిధంగా  ఏప్రిల్ 15 నుంచి మే ఆఖరు వరకు  45 రోజులు హ్యాచింగ్ టైమ్ అని హంటింగ్  హాలిడే వుంది.  అన్ని రోజులు మత్సకారుడు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదు.  ఆ సమయంలో చేప పిల్లలు పుడతాయి, చేప విత్తనాలు పుడతాయి అన్న ఉద్దేశంతో నిషేధించారు.  తప్పు లేదు. కాని దాని విషయంలో వారిని ఆదుకుంటామని చెప్పారు.  దాని కోసం  పది నెలల పాటు  కేవలం రు. 50 రూపాయల చొప్పున  ప్రతి నెలకు

మత్స్యకారుడు  కడితే దానికి రు. 50 ప్రభుత్వం అదనంగా  వేస్తామని చెప్పారు. ఇక్కడ నేను ఒకటి అడుగుతున్నాను. ఆయనే వుంటే తెల్ల చీర  ఎందుకని ఆ   యాభై రూపాయలే వుంటే మా వాళ్లు ఇక్కడి దాకా రారండీ!  ఏ బ్రాందీ షాపుకో ఇంకో చోటుకో  వెళతారు. కనుక ఆ విధానం లేకుండా  పక్కనున్న కేరళ వారు కాని తమిళనాడు వారు కాని  పాండిచేరి వారు కాని ఇలాంటి విరామం సందర్భంలో రూ.5,000 ప్రతి మత్స్యకారునికి ఇస్తున్నారు.  అదే పద్ధతిలో మీరెందుకు ఇవ్వకూడదు?(ఈ దశలో మంత్రి సమాధానం ఇవ్వబోగా)  ఆగండి మంత్రి గారూ, మీరు ఎంతవరకు సంక్షేమం చేశారు, ఎన్ని కోట్లు ఇప్పించారో మాకూ తెలుసు. కనుక మీరు మత్స్యకారులకు సబ్సిడీ మీద వలలు, బోట్లు  కూడా ఇప్పించాల్సిన అవసరముందని నేను డిమాండ్ చేస్తున్నాను.  థాంక్యూ వెరీ మచ్.......

మిస్టర్ స్పీకర్ః  ప్రశ్న ఏమిటండీ?

ఉ.10.00

శ్రీ  కె.పార్థసారథిః  బ్రాందీ షాపులకు వెళతారని సభలో చెప్పడం అన్యాయం సార్........

శ్రీ పి. కేశవ్ః  ఆయన స్వయంగా మత్స్యకారుడు  సర్ .......

శ్రీ ఎ.బ్రాహ్మణయ్యః  మంత్రిగారు సమాధానంలో మొదటి ప్రశ్నకు సమాధానం లేదండీ అని చెప్పారు.  గత 2010, 2011 సంవత్సరాలలో ఫిషర్‌మెన్‌కు సబ్సిడీ  ఇవ్వలేదనేది వాస్తవం కాదా.  ఇటీవల రెండు రోజుల క్రితం  డీజిల్  సబ్సిడీ గురించి  ఆన్‌లైన్‌లో కృష్ణా జిల్లాకు సమాచారం పంపించారు.  రెండు సంవత్సరాల నుండి ఎందుకు డీజిల్ సబ్సిడీ ఇవ్వలేదు?   మీరిచ్చే దానికి కేంద్ర ప్రభుత్వం రు.6.03 లు ఇస్తుంది.   రెండు సంవత్సరాల నుండి కేంద్రం విడుదల చేసిన నిధులు ఇవ్వకుండా ఆపడం జరిగింది. 2005లో సునామీకి వచ్చినప్పుడు ఇళ్లు పూర్తిగా నిర్మాణం చేస్తామని చెప్పారు.  నా నియోజక వర్గంలో 25,000 మంది ఫిషర్‌మెన్ ఓటర్సు ఉన్నారు.  వారు ఏ గ్రామానికి వెళ్లినా ఇళ్లు మంజూరు చేయమని అడుగుతున్నారు.   ఇందిరమ్మ స్కీమ్‌లో మంజూరు చేస్తామని అన్నారు.  ఇంతకుముందు ఒక్కో ఇంటికి ఫిషర్‌మెన్‌కు సునామీలో  కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది రూ.40,000.  కాని ఇందిరమ్మ గృహానికి అప్పట్లో రూ.32,000 మాత్రమే ఇచ్చే వారు.  కోస్తా తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు ఇళ్లు నిర్మాణం పూర్తి కాలేదు.  మంత్రిగారు సమాధానంలో మేము కట్టామని చెబుతున్నారు.  కేంద్ర ప్రభుత్వం ఆర్‌కెవివై స్కీమ్‌ను వాళ్లు అమలు పరుస్తున్నారు.  అది ఎవరికి వరిస్తుందంటే సముద్రం లోపలికి వెళ్లి వేట చేసే మత్స్యకారుడికి ఇస్తున్నారు.  ఈ రేవుల్లో  మత్స్యకారులు చేపల కోసం  సముద్రం – రేవు  కలిసే చోట వేటకు వెళతారు.  వారిది ప్రమాదకరమైన జీవితం .  రేవులలో వేటాడే మత్స్యకారులకు కూడా అందిస్తే చాలా మేలు జరుగుతుందని మంత్రిగారికి తెలియ చేస్తున్నాను.   హౌసింగ్ స్కీమ్ చాలా చోట్ల పూర్తి

కాలేదు. ఆ స్కీమ్ పూర్తి చేయడానికి ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం)ః సునామీ వల్ల, కృష్ణ గోదావరి వరదల వల్ల పేద మత్స్యకారులంతా వేటకు వెళ్లని సమయంలో 30 కిలోల బియ్యం, 10 లీటర్లు కిరోసిన్ కావాలని ఎప్పటి నుండో అడుగుతున్నారు. కాని వారు పట్టించుకోవడం లేదు. గోడౌన్‌లో బియ్యం పాడవుతున్నాయి. ఆ బియ్యం మత్స్యకారులకు ఇవ్వడానికి అభ్యంతరమేమిటి? మంత్రిగారు బకాయిలు లేవని చెప్పి తే.25.8.11న జి.ఒ. నెం 392 ప్రకారం 2007-08 నుండి 2010-11 సంవత్సరం బకాయిలు రూ. 29.37 కోట్లు రిలీజ్ చేసినట్టు జి.ఒ. ఇచ్చి బకాయిలు లేవని చెబుతున్నారు. వాటిలో ఎంత పేమెంట్ జరిగింది? ఏ ఏ జిల్లాలో ఎంత ఇచ్చారు? ప్రభుత్వం రూ.40,000 సునామీ ఇళ్లు కట్టలేని పరిస్థితిలో ఉందా? పేద మత్స్యకారులు చాలా ఇబ్బంది పడుతుంటే పెద్దయెత్తున వారికి సహాయం చేయవలసింది పోయి మేము ఇందిరమ్మ ఇళ్లు కడుతామంటూ, కాంగ్రెస్ దళారులకు, మీ పార్టీ నాయకులకు ఇళ్లు కట్టుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సునామీ వచ్చిన ఏరియాలలో 9 కోస్తా జిల్లాల్లోని పేద మత్స్యకారులు అంతా ఇళ్లు కట్టలేక పోయారు. ప్రభుత్వ సమాధానం బాధ్యతా రాహిత్యంగా ఉంది. మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ(నిజామాబాదు-అర్బన్)ః నిజామాబాద్ నగర శివారులో ఉన్న మత్స్య శాఖ కార్యాలయం కొన్ని ఎకరాల పరిధిలో ఉంది. ఆ కార్యాలయం ఉన్న స్థలం కోట్లాది రూపాయల విలువైన భూమి. ఆ భూమిని కబ్జాదారులందరూ, మిగతా వారితో కుమ్మక్కై ఈ భూమికి సంబంధించిన విషయాలను మార్చి రికార్డులలోకి ఎక్కించే ప్రయత్నం చేసిన విషయం వాస్తవమేనా? దానికి బాధ్యులైన వారిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? కోట్లాది రూపాయల విలువైన భూమిని పరిరక్షించడం కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసే ఆలోచన ఉందా? అది ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః గత సంవత్సరం కృష్ణా నది వరదలు వచ్చినప్పుడు నా నియోజక వర్గంలో అడవి దేవుల పల్లి గ్రామం వద్ద మత్స్యకారులు కృష్ణా నది ఒడ్డున పక్కన ఇళ్లు కట్టుకొని ఉండేవారు. సడన్‌గా అవి కొట్టుకుపోవడం జరిగింది. అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. వాస్తవంగా ఇళ్లు మునిగిపోయి నష్టపోయారు కాబట్టి వారికి ఐఎవై క్రింద ఇళ్లు మంజూరు చేస్తారా? కృష్ణానది పొడుగునా పులిచింతల ప్రాంతంలో అనేక ప్రాంతాలలో ఉన్న ఇళ్లు కోల్పోయారు. కాబట్టి వారందరికీ ఎప్పటిలోగా ఇళ్లు మంజూరు చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ జి.వి. శేషు (కొండపి)ః సునామీలో ప్రకాశం జిల్లాలో మత్స్యకారులు చాలా ఆపదకు గురి అయ్యారు. అప్పుడు సునామీ వచ్చిన సంగతి కూడా మాకు తెలియదు. ఆ రోజు ఉదయమే వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు వస్తున్నారని తెలిసింది. ఊరిలో ఉదయం 7.00 గంటలకు వెళితే అనేక శవాలు పడి ఉన్నాయి, గృహాలన్నీ ధ్వంసమై ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు సునామీలో ఎన్ని ఇళ్లు శాంక్షన్ అయ్యాయి? వాటిలో ఎంతవరకు పూర్తి చేశారు? ఇంకా చేయవలసినవి ఉన్నాయి. ఆ వివరాలుంటే మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె. జగన్నాయకులు (పలాస)ః అధ్యక్షా, ఈ సభలో నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ దేశంలో అత్యంత వెనుకబడిన కులాలు ఏమైనా ఉన్నాయా అంటే అది మత్స్యకారుల కులం అని విన్నవించుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులు అతి దీన స్థితిలో సముద్ర తీర ప్రాంతాలలో ఎక్కువగా జీవిస్తున్నారు. వీరి బోట్లకు సబ్సిడీ మీద ఇచ్చే ఆయిల్ విషయంలో 2002-03 ముందు కొన్ని బోట్సు గుర్తించడం జరిగింది.

ఉ.10.10

అధ్యక్షా, మా జిల్లా వరకూ సుమారు ముప్పై బోట్లకి, మూడు వందల లీటర్ల డీజిల్‌ను సబ్సిడీకి ఇవ్వడం జరుగుతోంది. ఇంతవరకూ మా జిల్లాలో 500 బోట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వాటిని గుర్తించి, వాళ్లకు కూడా ఈ మూడు వందల లీటర్ల డీజిల్‌ను సబ్సిడీగా అందించాలని కోరుతున్నాను. 2005 సంవత్సరంలో సునామి వచ్చినప్పుడు అందరికీ ఇళ్లను ఇవ్వడం జరిగింది. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ ఒక వర్గం, ఒక పార్టీకి చెందిన వారికే ఇళ్లు ఇచ్చారని, మిగతా వాళ్లకు ఇవ్వలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా, ఇళ్లు కట్టుకుంటామన్న ప్రతి ఒక్కరికీ ఇళ్లను కేటాయించడం జరిగింది. కొంతమంది మత్స్యకారులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండడం వల్ల అవి కూడా పూర్తి చేసుకోలేకపోయారు. రూ. 40,000/- సరిపోలేనందు వల్ల వాళ్లు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోలేకపోయారు. వజ్రపుకొత్తూరు మండలానికి ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు, రూ.40,000 /- పునాదులను వేసుకోడానికే సరిపోవడం లేదని, అదనంగా రూ.20,000/- వారికి ఇళ్లను నిర్మించుకోడానికి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రతి పక్ష ఎం.ఎల్.ఏ మాట్లాడినప్పుడు మత్స్యకారులకి రూ.50,000/- సారా తాగడానికి పనికివస్తాయని, మత్స్యకారుల కులాన్ని అవమానపరచే విధంగా మాట్లాడారు. దానిని విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చాలా మంది మత్స్యకారులు సముద్రంలో చనిపోతే వారికి రూ.20 నుంచి 30,000/- నష్టపరిహారాన్ని అందించారు. 300 మంది మత్స్యకారులు చనిపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినతరువాత అప్పుడున్న ముఖ్యమంత్రి గారు వెంటనే ఒకొక్కరికీ లక్ష రూపాయలకు నష్టపరిహారంగా ఇచ్చారు. మత్స్యకారులకు సంబంధించి అవమానకరంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. విజయ్‌కుమార్ (విశాఖపట్నం -నార్త్) : అధ్యక్షా, తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మా విశాఖజిల్లాలో సుమారు 8 నియోజకవర్గాలు సముద్రతీర ప్రాంతాన ఉన్నాయి. అత్యధిక మత్స్యకారులున్నది మా విశాఖ జిల్లాలోనే. పాయకరావు పేట, ఎలమంచిలి, పరవాడ, గాజువాక, పెందుర్తి, విశాఖపట్నం సౌత్, విశాఖపట్నం ఈస్ట్, భీమునిపట్నంలలో అనేక మంది మత్స్యకారులున్నారు. వాళ్ల జీవనాధారం పూర్తిగా ఈ వేట పైనే ఆధారపడి ఉంది. సునామి వచ్చిన తరువాత ప్రభుత్వం వీరికి అనేక రకాలుగా సహాయం చేసింది. వీరికి సామాజికంగా, ఆర్థికంగా గుర్తింపు రావాలని, మా జిల్లా నుండి రేవు రత్నకుమారి గారికి ఎం.ఎల్.సి పదవినిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున పులి జనార్ధన్‌ని విశాఖపట్నం మేయర్‌ని చేశారు. విశాఖపట్నంలో ఒక ఫిషింగ్ హార్బర్ ఉంది. రెండవ ఫిషింగ్ హార్బర్‌ను భీమునిపట్నంలో ఏర్పాటు చేసే ఆలోచన ఉందా అని అడుగుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ (పిఠాపురం): అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఉప్పాడ కొత్తపల్లి మండలంలో మత్స్యకారులు ఎక్కువగా ఉన్నారు. డీజిల్ సబ్సిడీ బకాయినీ ఈ మధ్యకాలంలో చెల్లించడం జరిగింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

జీఓలు ఉంటే ఉండవచ్చు. మా దగ్గర జరిగింది నేను చెబుతాను. మీ దగ్గర జరిగింది మీరు చెప్పండి. మత్స్యకారులకు సంబంధించి గతంలో, చాలా సంవత్సరాల క్రింద రిజిస్ట్రేషన్ చేసుకున్న బోట్స్ ఉన్న మత్స్యకారులకు మాత్రమే డీజిల్ సబ్సిడీ ఇస్తున్నారు. రిజిస్ట్రేషన్స్ ఆపివేయడం వల్ల చాలా మంది అర్హత గలిగిన మత్స్యకారులకు డీజిల్ పొందే అవకాశం లేకుండా పోతుంది. రిజిస్ట్రేషన్లను తక్షణమే చేయించి, మత్స్యకారులను ఆదుకోవాలని కోరుతున్నాను. రెండవది, హౌసింగ్‌కి సంబంధించిన విషయం. వీళ్లందరూ CRZ పరిధిలో ఉంటారు. సముద్రానికి అతి సమీపంలో నివసిస్తున్న మత్స్యకారులున్నారు. వారికి హౌసింగ్ నిర్మాణం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలి. CRZ పరిధి నుండి బయటకి తీసుకొస్తే వారిని రక్షించినట్లవుతుందని కోరుతున్నాను. రూ. 20,000/- ఎస్.సి, ఎస్.టి లకు ఏ విధంగా అయితే గృహ నిర్మాణాల కోసం అదనంగా ఇస్తున్నారో, ఆ విధంగా మత్స్యకారులకు కూడా ఇవ్వడం జరిగింది. అవి కొంత కాలం నుండి ఆపివేయడం జరిగింది, మళ్లీ పునరుద్ధరించి, అదనంగా రూ. 20,000/- మత్స్యకారులకు ఇళ్లను నిర్మించుకోడానికి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి.వి. సతీష్ కుమార్ : అధ్యక్షా, ఈ మధ్యనే ముమ్మిడివరం నియోజకవర్గంలో అతి భయంకరమైన అగ్నిప్రమాదం సంభవించి సుమారు 460 ఇళ్లు కాలిపోయాయి. గతంలో ముమ్మిడివరం నియోజకవర్గంలో కాట్రేనికోన మండలంలో సునామి టైమ్‌లో హౌసింగ్ నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం సహాయాన్ని అందించింది. అక్కడ 550 ఇళ్లు అసంపూర్తిగా ఆగిపోవడం జరిగింది. ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారు శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో పర్యటించినప్పుడు, మత్స్యకారులకు ఇళ్లను నిర్మించుకోడానికి అదనంగా రూ. 20,000/- ఇస్తామని ప్రకటించడం జరిగింది. దీనికి సంబంధించి జీఓ రూపంలో తొందరగా ఆర్డర్స్ తీసుకొచ్చినట్లయితే, తీర ప్రాంతంలో ఉండే మత్సకారులు ఇళ్లను నిర్మించుకోడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ సిహెచ్. రమేష్ (రాజమండ్రి-రూరల్): అధ్యక్షా, మత్స్యకారులకు ఇందిరమ్మ హౌసింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఇళ్లు శాంక్షన్ చేసినప్పటికీ వారు సముద్రతీర ప్రాంతంలో ఉండడం వల్ల, ఇళ్లను కట్టుకోడానికి అవస్తలు పడుతున్నారు. సముద్ర తీర ప్రాంతాలలో వాళ్లు నివసించడం వల్ల, ఆ ప్రాంతం అంతా CRZ లో ఉండడం వల్ల మత్స్యకారుల వరకూ హౌసింగ్ కార్యక్రమం తోబాటు, దూర ప్రాంతాలలో స్థలాలు కేటాయిస్తే బాగుంటుందని దానిని పరిశీలించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, రమణ గారు జూనియర్ సభ్యులు, ఆయన మాట్లాడినా అర్థం ఉంది. సీనియర్ సభ్యులైన ఉమామహేశ్వర రావు గారు, బ్రాహ్మణయ్య గారు కూడా మాట్లాడారు. ఇది ఫస్ట్ క్వశ్చన్. రాష్ట్రంలో మత్సకారులకు చెల్లించవలసిన డీజిల్ సబ్సిడీ బకాయి ఉన్న మాట వాస్తమేనా అని ఉంది, దానికి నేను లేదని సమాధానం చెప్పాను. ప్రభుత్వం తరపున మా దగ్గర ఆధారాలు ఉంటాయి కాబట్టి లేదని చెప్పాను. దీనికి సంబంధించి జీవో రిలీజ్ అయ్యిందని చెప్పారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఉమామహేశ్వర రావు గారూ, సమాధానం చెప్పనివ్వండి. మీరు కృష్ణా జిల్లా గురించి చెబుతున్నారు. ఈ డీజిల్ సబ్సిడీ పథకమనేది కేంద్రప్రభుత్వ పథకం. రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తుంది. గతంలో ఎప్పుడూ లేని పథకం. 2007-08, 2008-09, 2009-10, 2010-11, 2011-12 సంవత్సరాలకు సంబంధించి కొద్ది బకాయిలున్న మాట వాస్తవమే. ప్రభుత్వ నిధులు రానందు వల్ల బకాయిలు ఏర్పడ్డాయి. గౌరవ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారి చొరవతో నిధులను రిలీజ్ చేయడానికి జీవోను విడుదల చేశారు. అంతేకాకుండా అన్ని జిల్లాలకు నిధులను డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఆప్కాబ్ ద్వారా ఆయా జిల్లాల అకౌంట్‌లలోకి అమౌంట్ కూడా వెళ్లింది. జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూషన్ వివరాలను చెబుతాను. శ్రీకాకుళం జిల్లాలో మెకనైజ్డ్ బోట్స్ లేవు, మోడ్రనైజ్డ్ బోట్స్ 30

ఉన్నాయి దానికి  రూ. 6,90,000/-  ఖర్చు అయ్యింది.  విజయనగరం జిల్లాలో మెకనైజ్డ్ బోట్స్ లేవు, మోట్రనైజ్డ్ బోట్స్  47 ఉన్నాయి,  దీనికి సంబంధించి అమౌంట్ రూ. 3,69,000/-  గాను రూ. 3,36,000/-  అమౌంట్‌ను ఇవ్వడం జరిగింది. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి మెకనైజ్డ్ బోట్స్  362, మోట్రనైజ్డ్ బోట్స్  4 ఉన్నాయి. అందుకు  రూ. 13,32,17,000/-  గాను, రూ. 14,00,000/-  రిలీజ్ చేయడం జరిగింది, పేమెంట్ కూడా చేసాము.  తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి మెకనైజ్డ్ బోట్స్ 300,  మోట్రనైజ్డ్ బోట్స్ 220 ఉండగా, రూ. 6,75,800/- గాను,  మొత్తం అమౌంట్‌ని రిలీజ్ చేయడం జరిగింది,  రూ. 4,38,00,000/-  ఆల్‌రెడీ పే చేయడం జరిగింది.  కృష్ణా జిల్లాకి సంబంధించి మెకనైజ్డ్ బోట్స్  6,  మోట్రనైజ్డ్ బోట్స్  50  కాగా  రూ. 12,39,000/- గాను రూ. 10,34,000/-  రూపాయలను రిలీజ్ చేసాము.  రెండు రోజుల క్రితం అమౌంట్‌ను రిలీజ్ చేసాము, పేమెంట్ కూడా అయిపోయింది. గుంటూరు జిల్లాకు సంబంధించి  120 మెకనైజ్డ్ బోట్స్,  13 మోట్రనైజ్డ్ బోట్స్ ఉన్నాయి.  ఇందుకు రూ.18,18,27,000 లకుగాను, రూ.1,25,00,000 లకు సంబంధించి పేమెంట్ కూడా చేయడం జరిగింది.

ఉ.10.20

ప్రకాశం జిల్లాలో మెకనైజ్డ్ బోట్లు 39, మోటారు బోట్లు 273 ఉన్నాయి.  ఆ జిల్లాలో పెండింగ్ మొత్తం రూ.1,46,75,000/-లు ఉంది.  రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే రూ.25 కోట్లు పంపిణీ చేశాం.   అదే విధంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి రూ.1,35,35,000/-లు చెల్లించవలసి ఉన్నప్పటికీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన అక్కడ చెల్లించలేదు.  నిధులను మాత్రం మంజూరు చేయడం జరిగింది. సబ్సిడీ మొత్తం రూ.29,37,73,000/-లు.  అందులో రూ.29,37,73,000/-లు విడుదల చేయడం జరిగింది.  జిల్లాల నుంచి వోచర్లు తెప్పించుకోవడం జరిగింది.  దానిలో వాస్తవంగా రూ.25 కోట్లకు మాత్రమే వోచర్లు వచ్చాయి.  వోచర్లు వచ్చినవరకు చెల్లింపులు చేశాం.  వోచర్లు వచ్చిన వెంటనే మిగిలిన మొత్తాన్ని చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర నిధులు సిద్ధంగా ఉన్నాయి.  డీజిల్ సబ్సిడీకి సంబంధించి అన్ని వాస్తవాలు చెప్పాను తప్ప ఎక్కడా అవాస్తవాలు లేవు.  గౌరవసభ్యులు ఒకరు మాట్లాడుతూ రూ.65 కోట్లు అంటున్నారు.  మంత్రులుగా మాకు తెలుస్తుంది, అధికారులకు తెలుస్తుంది.  శాసనసభ్యులకు ఎలా తెలుస్తుందో నాకు అర్థం కావడం లేదు.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, శ్రీ జె. వెంకట రమణల నుంచి అంతరాయం)

2002వరకు రిజిస్టరైన బోట్లకు మాత్రమే డీజిల్ సబ్సిడీ అందిస్తున్నారు, 2002 తర్వాత రిజిస్టరైన బోట్లకు కూడా డీజిల్ సబ్సిడీ కావాలని సభ్యులు కోరుతున్నారు.  నేను స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది.

( తిరిగి అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి. గౌరవసభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు నేను ఇచ్చిన సమాధానాన్ని అవాస్తవం అంటున్నారు. మేం మొత్తం నిధులు మంజూరు చేసి విడుదల చేశాం. ఇంతకు ముందు జయమంగళ వెంకట రమణ గారు మాట్లాడుతూ సబ్సిడీ బకాయి రూ.29 కోట్లు కాదన్నారు కానీ అది వాస్తవం. ఆయన ఉద్దేశమేమంటే 2002 వరకు రిజిస్టరైన బోట్లకు మాత్రమే డీజిల్ సబ్సిడీ ఇస్తున్నారు, ఆ తరవాత రిజిస్టరైన బోట్లకు కూడా సబ్సిడీ డీజిల్ అందించాలని వారు కోరుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పథకం 2010తో పూర్తి అయింది. అది కూడా దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కింద సబ్సిడీని అందిస్తుంది. పెద్దలు బ్రాహ్మణయ్య గారు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఇందిరమ్మ గృహాల గురించి, సునామీలో దెబ్బతిన్న మత్స్యకారులకు ఐఏవై పథకం గురించి అడిగారు. ప్రశ్నకు సమాధానంలోనే నేను పూర్తి వివరాలు చెప్పాను. సునామీలో దెబ్బతిన్న గృహాలను ఐఏవై పథకంలో రూ.40,000 ఇస్తే ఇందిరమ్మ పథకంలో రూ.45,000 ఇస్తున్నాం. కాబట్టి మత్స్యకారులు తమకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయమని అడుగుతున్నారు. ఈ రెండు పథకాలలో మొత్తం 40,481 గృహాలు మంజూరు చేస్తే 35,270 గృహాలు పూర్తి చేయడం జరిగింది. మత్స్యకారులు కూడా సునామీలో దెబ్బతిన్న గృహాలలో ఐఏవై కంటే ఇందిరమ్మ గృహాలకే మొగ్గు చూపుతుండడంతో వారి కోరిక మేరకు ఇందిరమ్మ గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. కాబట్టి సునామీలో కొత్తగా ఇళ్లు మంజూరు చేసే అవకాశం లేదు.

(అంతరాయం)

దేవినేని ఉమ గారు నేను చెప్పిన సమాధానాన్ని సత్యదూరమన్నారు. దానికి కూడా సమాధానం చెప్పడం జరిగింది. లక్ష్మినారాయణ గారు కంపాడ పడవల గురించి చెప్పారు, దానిని కూడా పరిశీలించడం జరుగుతుంది. జూలకంటి రంగా రెడ్డి గారు కృష్ణా నది వరదల్లో ఇళ్లు కోల్పోయిన వారికి, నష్టపోయినవారికి ఐఏవై పథకం కింద ఇళ్లు మంజూరు చేయమని అడిగారు. దరఖాస్తు చేసుకొంటే ముఖ్యమంత్రి గారు తప్పకుండా మంజూరు చేస్తారు. జి.వి.శేషు గారు ప్రకాశం జిల్లాలోని మత్స్యకారులకు ఎన్ని ఇళ్లు మంజూరు చేశారని అడిగారు. హౌసింగ్‌కు సంబంధించిన అంశం ఇది. కానీ సునామీకి సంబంధించి రాష్ట్రంలో 35,000 ఇళ్లు మంజూరు చేశాం. పూర్తి కానివి ఏమైనా ఉంటే ఇందిరమ్మ పథకంలో దరఖాస్తు పెట్టుకుంటే తప్పకుండా మంజూరు చేయడం జరుగుతుంది. జగన్నాయకులు గారు మత్స్యకారుల వెనుకబాటుతనం గురించి చెప్పారు. 300 కొత్త బోట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మర పడవలకు డీజిల్ సబ్సిడీ పథకం పూర్తి అయింది. కానీ ముఖ్యమంత్రి గారికి మత్స్యకారులపై ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో ఆ పథకాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. అందుకు వారికి సభ్యులందరూ ధన్యవాదాలు తెలిపాలి. కేంద్ర ప్రభుత్వ పథకం

2010తో పూర్తి అయింది. సభ్యులు కోరితే, కొత్త బోట్ల గురించి నిర్ణయం తీసుకోవాల్సినది ముఖ్యమంత్రి గారు.

గౌరవ సభ్యులు విజయకుమార్ గారు విశాఖ ప్రాంతంలోని మత్స్యకారుల గురించి అడిగారు. వంగా గీత గారు ఉప్పాడ కొత్తపల్లి మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ అందించాలని కోరారు. 2002 తర్వాత రిజిస్టరైన బోట్లకు కూడా సబ్సిడీతో డీజిల్ అందించాలని కోరారు. వాటికి కూడా సబ్సిడీ డీజిల్ అందించాలంటే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. సతీష్ కుమార్ గారు వారి నియోజకవర్గంలో జరిగిన అగ్నిప్రమాదం గురించి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు వజ్రపుకొత్తూరులో ఇచ్చిన హామీ గురించి కూడా చెప్పారు. ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చి ఉంటే తప్పకుండా పూర్తవుతుంది. మొన్న మోపిదేవి వెంకట రమణారావు గారు కూడా పల్లం వచ్చి పరామర్శించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.20,000 ఇస్తున్నట్లుగానే మత్స్యకారులకు కూడా అందించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట ఇస్తే.........

(అంతరాయం)

ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాటిపై మాట్లాడడం బాగుండదు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట ఇస్తే తప్పనిసరిగా నెరవేరుతుంది. సభ్యులు రమేశ్ గారు మాట్లాడుతూ, సిఎజెడ్‌లో స్థలాలున్నాయి కాబట్టి మినహాయించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. తప్పనిసరిగా రాబోయే కాలంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు మత్స్యకారులకు తప్పనిసరిగా ఇస్తామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం చెప్పినవన్నీ వాస్తవాలు, అవాస్తవాలు ఎంతమాత్రం కాదు.

(అంతరాయం)

ఎక్కడా కూడా బ్యాలెన్స్ లేవు. చేపల వేట నిషేధం ఉన్న సమయంలో ఇవ్వాల్సినవన్నీ ఇస్తున్నాం.

(అంతరాయం)

శ్రీ జె. వెంకట రమణః అధ్యక్షా, ఇపుడు సభలో ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. 2002 తర్వాత రిజిస్టరైన బోట్లకు కూడా సబ్సిడీ డీజిల్ అందించాలి. విదేశీ మారక ద్రవ్యం తీసుకొస్తున్న మత్స్యకారులకు సహాయం అందించాల్సిన అవసరముంది. విదేశాలలో కూడా ప్రభుత్వాలు అక్కడి మత్స్యకారులకు సబ్సిడీలు అందిస్తున్నాయి. కావున 2002 తర్వాత రిజిస్టరైన బోట్లకు కూడా సబ్సిడీపై డీజిల్ అందించాలని కోరుతున్నాను. మత్స్యకారులు సముద్రంలో 45 రోజులు చేపల వేటకు వెళ్లకుండా హాలిడే ప్రకటిస్తున్నారు. పాండిచ్చేరి, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ప్రతి మత్స్యకారునికి చేపల వేట నిషేధ సమయంలో రూ.5,000 ఇస్తున్నారు. అదే విధంగా తుఫానుల సమయంలో వారు వేటకు

వెళ్లడానికి వీలుండదు. ఒక్కోసారి నెల రోజులు కూడా వారు సముద్రంలోకి వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో బియ్యం, కిరోసిన్ తదితరాలను అందించేందుకు ప్రభుత్వం అందించాలి.

శ్రీ పి.విశ్వరూప్ః అధ్యక్షా, ఇంతకు ముందే గౌరవసభ్యులు అడిగారు. 2002 తర్వాత రిజిస్టరైన బోట్లకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అందించే పథకం ద్వారా ఇస్తున్నాం. ఆ పథకం 2010తో ముగిసింది. అయినప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి మత్స్యకారులపై ఉన్న ప్రత్యేక అభిమానంతో ఆ పథకాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. కావున ఆ నిధులను విడుదల చేయడం జరిగింది. 2002 తర్వాత రిజిస్టరైన బోట్లకు సబ్సిడీ డీజిల్ గురించి సభ్యులు జగన్నాయకులు గారు, వంగా గీత కూడా అడిగారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ముఖ్యమంత్రి గారితో చర్చించిన తర్వాత విధాన నిర్ణయం తీసుకోవాలి. తుపానులు, వరదలు వచ్చినపుడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ద్వారా కావాల్సిన బియ్యం, కిరోసిన్ బాధితులకు అందించడం జరుగుతుంది. అదేమీ కొత్త కాదు.

## జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం.క్రింద బస్సుల కొనుగోలు

ప్రశ్న నెం.103 (4761)

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ-సెంట్రల్) - గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో అమలుపరుస్తున్న జెఎన్ఎన్యుఆర్ఎం పథకం కింద అనేక మునిసిపల్ కార్పోరేషన్లలో ప్రజా రవాణా సదుపాయాన్ని అభివృద్ధి చేసేందుకు బస్సులను కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) సదరు బస్సులను విజయవాడ కార్పోరేషన్ పరిధిలోని శివారు ప్రాంతాలకు కేటాయించే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా;

ఇ) అయితే ఆ వివరాలేమిటి?

**రవాణా శాఖ మంత్రి(శ్రీ బొత్స సత్యనారాయణ)ః**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) ప్రస్తుతం 36 మార్గాలలో నిర్వహణ కింద ఉన్న 200 బస్సుల వివరాలపై ఒక పట్టికను సభా సమక్షంలో ఉంచడమైంది.

ప్రశ్న నెం. 4761లోని (సి) ఖండానికి సమాధానం.

విజయవాడ నగరానికి సంబంధించి ప్రతీ మార్గంలో జెఎన్ఎన్‌యుఆర్ఎం బస్సుల సంఖ్య వివరాలు.

| వరుస సంఖ్య (1) | మార్గం (2) | మార్గం దిశ (3) | ఏర్పాటు చేసిన బస్సుల సంఖ్య (4) |
|---|---|---|---|
| 1. | 1 | ఇబ్రహీంపట్నం - పోరంకి | 9 |
| 2. | 3 డి | కబేల - దేవినగర్ | 1 |
| 3. | 11 జె | జక్కంపూడి కాలనీ - ఆటోనగర్ | 1 |
| 4. | 14 ఎస్ | ఆర్‌డబ్ల్యుఎస్ కాలనీ - మధురానగర్ | 10 |
| 5. | 26 హెచ్ | హెచ్.బి. కాలనీ - ఆటోనగర్ | 2 |
| 6. | 23 | కె.ఆర్. మార్కెట్ - పెనమలూరు | 2 |
| 7. | 23 హెచ్ | కె.ఆర్. మార్కెట్ - పెనమలూరు | 4 |
| 8. | 28 బి | పంజా - పంజా (బందరు రోడ్డు) | 1 |
| 9. | 28 ఇ | పంజా - పంజా (ఏలూరు రోడ్డు) | 1 |
| 10. | 31 | మిల్క్ ప్రాజెక్టు - ఆటోనగర్ | 6 |
| 11. | 31 హెచ్ | హెచ్.బి. కాలనీ - ఆటోనగర్ | 3 |
| 12. | 48 కె | కంద్రిక - ఆటోనగర్ | 5 |
| 13. | 77 | కె.ఆర్. మార్కెట్ - రామవరప్పాడు | 2 |
| 14. | 77 ఎస్ | రైల్వే స్టేషన్ - రామవరప్పాడు | 2 |
| 15. | 79 బి | హోల్‌సేల్ మార్కెట్ - పోరంకి | 1 |
| 16. | 144 | కొండపల్లి - ఆటోనగర్ | 5 |
| 17. | 145 | నిడమానూరు - కొండపల్లి | 5 |
| 18. | 188 | కొండపల్లి - గన్నవరం | 7 |
| 19. | 47 హెచ్ | రైల్వే స్టేషన్ - హాయిలాండ్ | 2 |
| 20. | 47 వి | రైల్వే స్టేషన్ - మంగళగిరి | 3 |

-3-

-3-

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 21. | 116 | కె.ఆర్.మార్కెట్ - గన్నవరం | 11 |
| 22. | 150 | కొండపల్లి - కంకిపాడు | 6 |
| 23. | 218 | పిఎన్‌బిఎస్ - మైలవరం | 5 |
| 24. | 222 | కె.ఆర్.మార్కెట్ - ఉయ్యూరు | 10 |
| 25. | 248 | ఆగిరిపల్లి - కంకిపాడు | 6 |
| 26. | 252 బి | కె.ఆర్. మార్కెట్ - హెచ్. జంక్షన్ (ఎంజి రోడ్డు) | 10 |
| 27. | 252 ఎస్ | రైల్వేస్టేషన్ - హెచ్. జంక్షన్ | 4 |
| 28. | 266 | విజయవాడ - కంచికచర్ల | 8 |
| 29. | 301 | పిఎన్‌బిఎస్ - అమరావతి | 8 |
| 30. | 308 | విజయవాడ - విస్సన్నపేట | 14 |
| 31. | 333 | కె.ఆర్. మార్కెట్ - పామర్రు | 14 |
| 32. | 350 | మైలవరం - విజయవాడ | 8 |
| 33. | 450 | విజయవాడ - కోదాడ | 7 |
| | | ఏ.సి. బస్సులు | |
| 34. | 151 | విజయవాడ - గుంటూరు | 4 |
| 35. | 151 ఎ | గుంటూరు - గన్నవరం విమానాశ్రయం | 2 |
| 36. | 689 | విజయవాడ - మచిలీపట్నం | 2 |
| | | మొత్తం | 191 |
| | | ప్రత్యామ్నాయంగా వున్నవి | 9 |
| | | వెరశి మొత్తం | 200 |

ఉ.10.30

శ్రీ మల్లాది విష్ణు ః అధ్యక్షా, విజయవాడ నగరంలో జెఎన్ఎన్‌యూఆర్ం పథకం క్రింద దాదాపు 200 బస్సులు తిరుగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఈ పట్టికలో ఈ బస్సులు విజయవాడని బేస్ చేసుకుని ఇతర ప్రాంతాలకు ఎక్కువగా తిరుగుతున్నట్లుగా అర్థమవుతున్నది. విజయవాడ నగరంలోని ప్రభుత్వ హాస్పిటల్, కాళేశ్వరరావు మార్కెట్, రైల్వే స్టేషన్ లాంటి ప్రాంతాలకు కంద్రిక, వాంబే కాలనీ, సింగునగర్

లాంటి శివారు ప్రాంతాల నుంచి కార్మికులు గానీ, విద్యార్థులు గానీ, మహిళలు గానీ, పని చేసుకునే వారందరూ నగరంలోకి రావలసిన అవసరం ఉంటుంది కాబట్టి ఇప్పుడున్న బస్సు ఫ్రీక్వెన్సీని ఇంకా ఎక్కువగా పెంచితే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ఎక్కడ నుంచైతే ప్రజలు రావాలనుకుంటున్నారో అక్కడ అదనంగా బస్ స్టాప్స్‌ని ఏర్పాటు చేసి అంటే ఫ్రీక్వెన్సీని పెంచడం ద్వారా, నగరానికి, శివారు ప్రాంతాలకి అనుసంధానం చేయడం ద్వారా ప్రజలు నగరంలోకి రావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది కాబట్టి మీ ద్వారా మంత్రి గారిని ఆ విధమైన ఏర్పాట్లను చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దాని ప్రకారం విజయవాడలో 240 జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. బస్సులను ఆపరేట్ చేయడం జరుగుతోంది. దానికి సంబంధించి వివిధ రూట్లలో ఎక్కడెక్కడ ఏయే బస్సులను నడుపుతున్నామో పట్టికలో ఇవ్వడం జరిగింది. వారు ప్రత్యేకంగా అడుగుతున్నదేమంటే విజయవాడ నగరంలో జనసాంద్రత ఉన్న ఏరియాల్లో ఇంకా ఎక్కువ బస్సులను ఏర్పాటు చేయాలనేది వారి ఆలోచనగా ఉన్నది. తప్పకుండా వాళ్లు ఏ పేర్లైతే చెప్పారో అవన్నీ సర్వే చేయడం జరుగుతుంది. అవసరమైతే తప్పకుండా కొత్త బస్సులను వేసే ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## గుంటూరులో కంటి ఆసుపత్రి

ప్రశ్న నెం.104(4992)

సర్వశ్రీ షేక్ మస్తాన్ వలీ (గుంటూరు–తూర్పు), కె.కమల (మంగళగిరి), ఎం.ఉగ్ర నరసింహా రెడ్డి (కనిగిరి) – గౌరవనీయులైన వైద్య, విద్య, ఆరోగ్యశ్రీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) గుంటూరులో ఏరియా కంటి ఆసుపత్రిని 1984వ సంవత్సరంలో మంజూరు చేసినప్పటికీ ఇంకా ఏర్పాటు చేయలేదన్న విషయం వాస్తవమేనా ః

ఆ) ఐదు జిల్లాలకు ఒక వైద్య కేంద్రంగా వున్నట్టి గుంటూరులో సదరు ఆసుపత్రిని కనీసం ఇప్పుడైనా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**వైద్య, విద్య, ఆరోగ్యశ్రీ శాఖ మంత్రి (శ్రీ కొండ్రు మురళీ మోహన్) ః**

అ) లేదండీ.

ఆ) లేదండీ

శ్రీ షేక్ మస్తాన్ వలి ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు లేదండీ అని సమాధానం చెప్పారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి దాదాపుగా రాష్ట్రంలోనే రెండవ పెద్ద ఆసుపత్రి. అయితే అక్కడకు కంటికి సంబంధించిన రోగులు దాదాపుగా సంవత్సరానికి 35,000 నుంచి 40,000 వరకూ వస్తారు. గౌరవ మంత్రి గారిని నేను ముందుగా అభినందిస్తున్నాను. ఎందుకంటే రాష్ట్రంలో 104 గానీ, 108 గానీ, జూనియర్ డాక్టర్ల సమస్యలను గానీ అతి చాకచక్యంగా పరిష్కరించిన గౌరవ మంత్రి గారు ఈ విషయంలో కూడా పెద్ద మనసు చేసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఇ.ఎన్.టి. హాస్పిటల్ 1984 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అక్కడ మంజూరు చేసిన విషయం వాస్తవం కాదా? అది వాస్తవమైనప్పుడు ఈ రోజుకి కూడా ఆచరణలోకి ఎందుకు రాలేదు? ఇవాళ అక్కడున్న హాస్పిటల్‌లో రోగులు అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. షుగర్ వల్ల గానీ, రెటీనా దెబ్బతినడం వల్ల గానీ, కళ్లు క్రిందకు వాలిపోయే పరిస్థితుల్లో దాదాపుగా సంవత్సరానికి 35,000 నుంచి 40,000 మంది ఆ ఆసుపత్రికి కంటికి సంబంధించిన జబ్బులతో పేషెంట్లు వస్తున్నారు. అక్కడ సరియైన వైద్యం దొరక్క హైదరాబాదు లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారనే విషయాన్ని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. నేను మరొక విషయం చెప్పదలిచాను. గుంటూరు గవర్నమెంటు ఆసుపత్రిలో ఎన్నో సంవత్సరాలుగా ఒక కలగానే మిగిలిపోయింది. మీరైనా దయచేసి చేస్తారనే ఆశతో గుంటూరు ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్‌ని ఇవ్వాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, మస్తాన్ వలీ గారు గుంటూరులో ఏరియా కంటి ఆసుపత్రిని 1984 వ సంవత్సరంలో మంజూరు చేసినప్పటికీ అది ఇంకా ఏర్పాటు చేయలేదనే విషయం వాస్తవమేనా అని అడిగారు. ఇలాంటివన్నీ ప్రపోజల్స్ వస్తుంటాయి. 1984 తరువాత ఎక్స్‌పర్ట్ కమిటీ అన్ని ఆలోచించి వరంగల్‌లో ఒక ఏరియా ఆసుపత్రిని ఇవ్వడం జరిగింది. మనకు ఈ రాష్ట్రంలో మూడు ఏరియా ఆసుపత్రులు కర్నూలు, విశాఖపట్టణం, వరంగల్‌లో ఉన్నాయి. అయితే గుంటూరు ఆసుపత్రికి ఒక స్పెషాలిటీ ఉంది. ఎందుకంటే ఈ రీజనల్ ఆసుపత్రులను ఇచ్చినా వాటిల్లో ఒక్కో ఆసుపత్రిలో 75 బెడ్స్ మాత్రమే ఉంటే గుంటూరులో 120 బెడ్స్ ఇవ్వగలిగాం. రీజనల్ ఆసుపత్రిలో నలుగురు ప్రొఫెసర్లు, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఐదుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు ఉంటే గుంటూరులో నలుగురు ప్రొఫెసర్లు, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఇద్దరు, పది మంది అసోసియేట్ ప్రొఫెసర్లు ఉన్నారు. అలాగే గుంటూరు ఆసుపత్రి కొంత పాతదిగా ఉంది కాబట్టి దాన్ని మిలీనియం బ్లాక్ మరియు ఇంకా కొన్ని బ్లాకులను ఎక్స్‌టెండ్ చేసి కొత్తగా కట్టాలనుకుంటున్నాం. అవి కట్టిన తరువాత అందులోకి ఈ ఆసుపత్రిని మార్చడం జరుగుతుంది. స్పెషలైజ్డ్ ఏరియా ఆసుపత్రికి, గుంటూరులో ఉన్న మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కి తేడా లేదు. పేషెంట్ల సంఖ్య చూసినా గుంటూరు ఆసుపత్రి కంటే రీజనల్ ఆసుపత్రుల్లో కొంచెం తక్కువగా

వస్తున్నారు. చాలా చక్కగా అక్కడ ఉన్న అధ్యాపకులు గానీ లేదా స్టాఫ్‌గానీ పేషెంట్లను రిసీవ్ చేసుకోవడం బాగున్నది. పేషెంట్లు కూడా ఎక్కువ మంది రావడం జరుగుతోంది. ఏరియా ఆసుపత్రిలో ఏవైతే ఉన్నాయో వాటి కంటే మెరుగ్గా అన్ని పరికరాలను ఇవ్వడం జరిగింది. ఆపరేషన్ థియేటర్లన్నీ చక్కగానే పని చేస్తున్నాయి. మస్తాన్ వలీ గారు అడిగినట్లుగా ఖచ్చితంగా అక్కడ మంచి బ్లాక్ కట్టిన తరువాత అక్కడకు షిఫ్ట్ చేసిన తరువాత మంచిగా చేయడానికి ముఖ్యమంత్రి గారు కూడా నాకు మాటివ్వడం జరిగింది. కాబట్టి దాన్ని చేయడం జరుగుతుంది. అదే విధంగా కంటి ఆసుపత్రికి సంబంధించి సరోజినీ దేవి ఆసుపత్రిలో ఏ విధంగా జరుగుతున్నాయో అదే విధంగా గుంటూరు ఆసుపత్రిలో కూడా కంటికి సంబంధించిన జబ్బులన్నీ నయం చేయడం జరుగుతుంది. అలాగే ఎంఆర్ఐ స్కానింగ్ గురించి అడిగారు. పిపిపి పద్ధతిలో ఇప్పటికే నాలుగు మెడికల్ కాలేజీల్లో పెట్టాం. గుంటూరులో కూడా దాని ప్రాధాన్యతను గుర్తించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఆయన కూడా దీనికి సమ్మతంగా ఉన్నారు. ఖచ్చితంగా రానున్న కాలంలో ఎంఆర్ఐని స్కానింగ్‌ని కూడా గుంటూరు ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతుంది.

## భీమునిపట్నం నియోజక వర్గంలో జూనియర్ కళాశాలలు

ప్రశ్న నెం. 105 (5254)

శ్రీ ఎం.శ్రీనివాసరావు (భీమిలి) – గౌరవనీయులైన మాధ్యమిక విద్య, ఇంటర్మీడియట్ విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) భీమునిపట్నం నియోజక వర్గంలోని మధురవాడ, ఆనందపురం, తగరపువలసలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**మాధ్యమిక విద్య, ఇంటర్మీడియట్ విద్యా శాఖ మంత్రి (శ్రీ కె.పార్థసారధి) ః**

అ) అవునండీ.

ఆ)　ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

శ్రీ ఎం.శ్రీనివాసరావు : అధ్యక్షా, ప్రతి ఒక్కరికీ విద్య అందించడం ప్రభుత్వాల బాధ్యత. ఈ దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు ఒక సందర్భంలో ఒక మాటన్నారు. జాతి నిర్మాణం, దేశ భవిష్యత్తు అనేది తరగతి గది మీదే ఆధారపడి ఉందన్నారు. అయితే ఈ రాష్ట్రంలో ఇంకా ఆరువేల కాలేజీలివ్వాలని ప్రభుత్వమే ఒక సర్వే ప్రకారం చెప్పింది. రాష్ట్రంలో పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని కొత్త కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. విశాఖపట్టణం జిల్లా విషయం చూస్తే 168 కాలేజీలు అవసరమని చెప్పారు. ఈ జిల్లాకు కనిష్టంగా 152 గరిష్టంగా 400 కాలేజీలు అవసరం ఉంది. మండలానికొక జూనియర్ కాలేజీ అవసరం ఉంది. రాష్ట్రంలో 65 మండలాల్లో ఒక్క కాలేజీ కూడా లేదు. 35 కిలోమీటర్ల పరిధిలో ఒక్క కాలేజీ కూడా లేకపోవడం వలన సుమారుగా 50,000 మంది పై చదువులు మానేస్తున్నారు. ముఖ్యంగా విజయవాడ, విశాఖ, హైదరాబాద్ లాంటి మహా నగరాల్లోనే 70 శాతం కాలేజీలన్నీ ఉన్నాయి. నా నియోజక వర్గంలో సుమారుగా రెండు లక్షల మంది జనాభాకి మూడు మండలాల్లో ఒక్క ప్రభుత్వ జూనియర్ కాలేజీ కూడా లేదు. ప్రైవేటు కాలేజీలు మాత్రం చాలా ఉన్నాయి. నా నియోజక వర్గం చాలా వెనుకబడిన నియోజక వర్గం. కొన్ని వేల మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు లేకపోవడం వలన చదవ లేకపోతున్నారు. ఈ విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి గారికి, రోశయ్య గారికి మరియు ప్రస్తుత ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగింది. నేను మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే ప్రభుత్వం ఏటా సుమారు రూ.500 కోట్లు స్కాలర్‌షిప్పులకు అందజేస్తున్నది. విద్యా పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నది. ఎన్నో వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. ఆ డబ్బుని ప్రైవేటు కాలేజీలకు స్కాలర్‌షిప్పులు ఇచ్చే బదులు సంవత్సరానికి కొన్ని అయినా కొత్త కాలేజీలు ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా స్కూల్సు విషయంలో గానీ, జూనియర్ కాలేజీల విషయంలో గానీ చాలా గ్రామీణ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌ని బలోపేతం చేసే విధంగా ఉండాలని, వాటిని వీక్ చేయకుండా ఉండే విధంగా ప్రభుత్వం ఎక్కువ శాతం నిధులు బడ్జెట్‌లో కేటాయించి దాని ద్వారా సమాజాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. సంక్షేమ కార్యక్రమాలు ఎన్ని చేసినా ఇంకా అభివృద్ధి ఆమడ దూరంలో ఉంది కాబట్టి మంత్రి గారు విద్యావంతులు, విద్యకు ప్రాధాన్యతనిచ్చే వ్యక్తి కాబట్టి నేను మూడు కాలేజీలు అడిగాను వాటిల్లో కనీసం ఒక్క కాలేజీ నైనా మంజూరు చేయాలని కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీ కె. పార్థసారధిః అధ్యక్షా, గౌరవ సభ్యులు జవహర్‌లాల్ నెహ్రూ గారి దగ్గర నుండి చెప్పారు. మా ముఖ్యమంత్రి గౌరవ కిరణ్ కుమార్ రెడ్డి గారు పదవీ స్వీకారం చేయగానే చెప్పిన మొట్టమొదటి

మాటేమిటంటే మా ప్రాధాన్యతలు విద్య, వైద్యం అని చెప్పారు. అదేవిధంగా విద్యా పక్షోత్సవాలు నిర్వహించడం కానివ్వండి, విద్యా రంగానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు కానివ్వండి, లేకపోతే విద్యా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వం ఎటువంటి జాప్యం లేకుండా పరిష్కరిస్తోంది. అదేవిధంగా జూనియర్ కళాశాలల విషయం తీసుకున్నట్లయితే, ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరంలో దాదాపు 730 కాలేజీలను మోడల్ స్కూల్స్ పేరు మీద ఈ ప్రభుత్వం ప్రారంభిస్తుంది. ఏదో ఆషామాషీగా వీటిని ప్రారంభించడం కాకుండా ఒక్కొక్క కాలేజీని దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించడమే కాకుండా, వాటిల్లో రూ.1.5 కోట్లతో హాస్టల్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తాం.

ఇందాక సర్వే గురించి కూడా చెప్పారు. జనరల్‌గా ప్రతి సంవత్సరం జనాభాను బట్టి ఎక్కడెక్కడ కాలేజీలు ప్రారంభించడానికి అవకాశముందో ఒక సర్వేని ప్రభుత్వం నిర్వహిస్తుంది. దాంట్లో ప్రైవేటు యాజమాన్యాలు కూడా పెట్టుకోవచ్చు. ఆ విధంగా ఒక సర్వే రిపోర్టు కూడా ఇచ్చాము. ఇప్పుడు ఏదైతే మన గౌరవ సభ్యులు అడిగారో వాటిల్లో ముఖ్యంగా మధురవాడ, ఆనందపురంకు సంబంధించి అక్కడ కాలేజీలు తెరవాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. తగరపువలసకు సంబంధించి ఇప్పటివరకు మాకు ప్రతిపాదనలు అందలేదు. ఇప్పుడు ప్రస్తుతం ఆ మధురవాడ ప్రాంతం మున్సిపల్ కార్పోరేషన్‌లో చేరింది కాబట్టి మేము ఇప్పటికే మున్సిపల్ కార్పోరేషన్‌కు స్థలాన్ని కేటాయించమని, అలాగే కొంత నిధులు కూడా కేటాయించమని వారికి వ్రాయడం జరిగింది. తప్పకుండా అక్కడ కాలేజీని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాం.

ఇంకా ఆనందపురంకు సంబంధించి నేను ఇందాకే చెప్పినట్లు అన్ని సౌకర్యాలు కలిగిన మోడల్ స్కూలు అంటే ఇంగ్లీషు మీడియం జూనియర్ కాలేజీని అక్కడ ఏర్పాటు చేస్తాం. అక్కడ 6 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు అంటే జూనియర్ కాలేజీ కూడా వుంటుంది. అక్కడ శాంక్షన్ అయ్యింది కాబట్టి ఆనందపురంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. తగరపువలస గురించి ప్రతిపాదన ఏదన్నా వస్తే తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ ఎం. శ్రీనివాసరావుః అధ్యక్షా, మంత్రి గారికి ధన్యవాదాలు. నేను కోరేదేమంటే ఆల్‌రెడీ మధురవాడ హైస్కూలుకి కావాల్సిన స్థలముంది, బిల్డింగ్ కూడా వుంది. దానికి కట్టాల్సిన కార్పస్‌ఫండ్ కూడా కట్టడం జరిగింది. తప్పనిసరిగా హైస్కూల్లోనే జూనియర్ కాలేజీ ఈ సంవత్సరం శాంక్షన్ చేయొచ్చు కాబట్టి ఆ విధంగా చేయండి. అలాగే తగరపువలసకు సంబంధించి కూడా ఈ సంవత్సరం ప్రతిపాదనలు పంపిస్తాము. మంత్రి గారు ఆ రెండు ప్రతిపాదనలను కన్సిడర్ చేయాలని సభాముఖంగా కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, Question No. 106 (4967) is Postponed at the request of the Member. Q.No.107(5248) is postponed at the request of the Member and Q.No.108(5386) is also postponed at the request of the Member.

Now, we will move in to Q.No.109(4978), Minister for Animal Husbandry and Fisheries.

## రంగారెడ్డి జిల్లాలో పశు వైద్యశాల

ప్రశ్న నెం.109(4978)

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి (పరిగి)– గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య, పశు వైద్య విశ్వవిద్యాలయం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో వున్న పశు వైద్య ఆసుపత్రుల సంఖ్య ఎంత ;

ఆ) ప్రతి జిల్లా ప్రధాన కార్యస్థానంలోనూ ఒక ఆసుపత్రి ఉందన్న విషయం వాస్తవమేనా ;

ఇ) గుంటూరు జిల్లాలో రెండు ఆసుపత్రులు ఉన్నాయన్న విషయం, అందులో ఒక ఆసుపత్రిని తరలించడానికి అప్పటి మంత్రి గారు హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా ;

ఈ) సదరు ఆసుపత్రిని, ఇప్పటివరకు తరలించకపోవడానికి గల కారణాలు ఏమిటి ;

ఉ) రంగారెడ్డి జిల్లాలోని ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయిన కారణంగా, సిబ్బందిని అక్కడికి బదిలీ చేసే

ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఊ) అయితే, వారిని ఎప్పటిలోగా బదిలీ చేయడమవుతుంది?

**పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ పి. విశ్వరూప్)** :

అ) రాష్ట్రంలో 278 పశు వైద్య ఆసుపత్రులు ఉన్నాయి.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ) లేదండీ.

ఊ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః అధ్యక్షా, మేం క్వశ్చన్ ఒకటి వేస్తే మంత్రి గారు సమాధానం మరొకటి చెబుతున్నారు. మేము అడిగిందేమంటే వ్యాధి నివారణ కేంద్రం కావాలని అడిగాము. అది మరి ఏవిధంగా పోయిందో తెలియడం లేదు. ఈ రాష్ట్రంలో హాస్పిటల్స్ గురించి నేను అడగలేదు. మేం అడిగింది పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం గురించి అడిగాము. ఇది వరకు పార్థసారథి గారు మంత్రిగా వున్నప్పుడు అస్యూరెన్స్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాదుకు దాదాపు 5 నుండి 10 లక్షల లీటర్లు పాలు వస్తున్నాయి. కాస్ట్లీ యానిమల్స్ వున్నాయి. ఇక్కడ ఒక వ్యాధి నిర్ధారణ కేంద్రం వుండాలని కోరాం. వారు అస్యూరెన్స్ ఇచ్చిన తరువాత మేం ఒక బిల్డింగ్ కూడా కట్టించాము. పిఆర్‌జిఎఫ్ నుంచి ఒక బిల్డింగ్ కూడా కట్టించాము. అప్పుడు ఇచ్చిన అస్యూరెన్స్ ఇప్పటిదాకా కంప్లీట్ కాలేదు. దయచేసి మీరు అస్యూరెన్స్ కమిటీని ఎప్పటికప్పుడు కొంచెం వాచ్ చేయాలి. ఎందుకంటే, సభలో అస్యూరెన్స్ ఇస్తున్నా పనులు జరగడం లేదు, దాన్ని మళ్లీ క్వశ్చన్ చేయాల్సిన అవసరం పడుతోంది. మేం అడిగింది వ్యాధి నిర్ధారణ కేంద్రమని అంటే మంత్రి గారేమో - ఇన్ని వున్నాయి, లేదండీ, వున్నదండీ అని చెబుతున్నారు. గవర్నమెంట్ కూడా అస్యూరెన్స్ ఇచ్చింది. ఈ వ్యాధి నిర్ధారణ కేంద్రాలు అన్ని జిల్లా కేంద్రాల్లో వున్నాయి, గుంటూరు జిల్లాలో అయితే రెండున్నాయి. కాబట్టి, రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన అవసరముందని చెబుతూ గుంటూరు జిల్లాలో రెండున్నాయని ఒక ఉదాహరణగా చెప్పాను. రంగారెడ్డి జిల్లా చాలా ముఖ్యమైంది. హైదరాబాదులో కాస్ట్లీ యానిమల్స్ వున్నాయి. ఒకొక్కటి రూ.60,000 నుండి నుండి రూ.1 లక్ష వరకు విలువ చేసే బర్రెలు గాని, ఆవులు గాని లక్షలాది యానిమల్స్ వున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేనంత పాల సరఫరా రంగారెడ్డి జిల్లా నుండి జరుగుతుంది. ఎందుకంటే ఇంపోర్టెడ్ యానిమల్స్ తెస్తున్నారు. హెచ్.ఎఫ్. రకంగాని, ముర్రా జాతి గేదెలను బయట నుండి తీసుకువస్తున్నారు. అందువల్ల వ్యాధి నిర్ధారణ కేంద్రమనేది చాలా ముఖ్యమైంది. ప్రభుత్వం అస్యూరెన్స్ ఇచ్చినా కూడా చేయలేదు. అందుకనే మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఎప్పటిలోపు ఈ వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేస్తారు? మేం బిల్డింగ్ కూడా కట్టించి పెట్టాము. సార్, దయచేసి వారు చెప్పాలి. ఎందుకంటే ఇది చాలా ఇంపార్టెంటు క్వశ్చన్. ఎందుకంటే రంగారెడ్డి జిల్లాలో వ్యాధి నిర్ధారణ కేంద్రం లేదు.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అడగండి. వారు దానికి సమాధానం చెబుతారు కదా?

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః సార్ ఇదే క్వశ్చన్ సార్. క్వశ్చనే రాంగ్‌గా వచ్చింది. అది మీ సెక్రటేరియట్ నుండా, లేకపోతే గవర్నమెంట్ సెక్రటేరియట్ నుండా అనేది తెలియదు. మేము వ్రాసింది...

MR.SPEAKER: Hariswar Reddy garu, you are a Senior Member. You know it very well.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః సార్ ఇది చాలా ఇంపార్టెంటు క్వశ్చన్. లక్షల రూపాయల విలువైన ఒక్క బర్రె చనిపోతే రైతు కుటుంబం ఆరిపోతుంది సార్.

మిస్టర్ స్పీకర్ః ఔనండీ. సభ నుండి వెళ్లిన ప్రశ్నకి మంత్రి గారు సమాధానం చెబుతారు. దానికి అనుబంధంగా మీరేమన్నా అడగాలనుకుంటే అడగండి.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః ఇదివరకు మంత్రి గారిచ్చిన అస్యూరెన్స్ ఫుల్‌ఫిల్ కాలేదని చెబుతున్నాను. అందుకనే అస్యూరెన్స్ కమిటీని కూడా మీరు స్ట్రెంగ్తెన్ చేయాలి సార్.

మిస్టర్ స్పీకర్ః తప్పకుండా.

శ్రీ పి. విశ్వరూప్ః అధ్యక్షా, ఏదైతే ప్రశ్న ఈ ప్రశ్నాపత్రంలో ముద్రణ అయ్యిందో, దానికి సంబంధించిన సమాధానమిచ్చేందుకు మేం ప్రిపేరవుతాము. వాస్తవానికి గౌరవ సభ్యులు వేసిన ప్రశ్న ఈవిధంగా వుందేమిటనేది మాక్కూడా డౌట్ వచ్చింది. కానీ, ఏదైతే ప్రశ్న అడిగారో దానికి మాత్రమే మేం సమాధానం చెప్పడం జరిగింది. అందువల్ల ఇది మా లోపం కాదు.

అధ్యక్షా, రాష్ట్రంలో 22 పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగ శాలలు వున్నాయి. పశువుల్లో వ్యాధి నిర్ధారణ సేవలు అందించడానికి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలు రంగారెడ్డి జిల్లాలో తప్ప ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేయడమైంది. రాష్ట్ర స్థాయిలోని వ్యాధి నిర్ధారణ కేంద్రమైన వెటర్నరీ బయలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (విబిఆర్ఐ) ఇది ఆల్‌రెడీ రంగారెడ్డి మరియు హైదరాబాదు జిల్లాలకు కలిపి హైదరాబాదులో వుంది. అంటే రాష్ట్రంలోని 22 జిల్లాల్లో వుంది గాని, రంగారెడ్డి జిల్లాలో లేదు. అదేవిధంగా గౌరవ సభ్యులు చెప్పినట్లు రంగారెడ్డి జిల్లా నందు పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏర్పాటు చేయడం కొరకు ప్రభుత్వం ప్రతిపాదనల లేఖ నెం. 32153/కె1/కె1/2004, తేదీ.22.02.2005 ద్వారా పంపడమైంది. ప్రభుత్వ లేఖ నెం.721/యానిమల్ హస్బెండరీ 3(1)/06-01, తేదీ. 07.02.2000 ద్వారా నిధుల కొరత కారణంచే ఈ ప్రయోగశాల ఏర్పాటు సాధ్యం కాదని తెలియపరిచాము. అయితే మెంబర్ సెక్రటరీ, జిల్లా ప్లానింగ్ కమిటీ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేయుటకై రూ.25 లక్షల నిధులు విడుదల చేశారు. అధ్యక్షా, లోకల్‌గా జిల్లా అడ్మినిస్ట్రేషన్ రూ.25 లక్షల నిధులు విడుదల చేసింది. ఇప్పటికే 75 శాతం భవనం పూర్తి చేశారు. అయితే, సంచాలకులు, పశు సంవర్ధక శాఖ హైదరాబాదు వారు రంగారెడ్డి మరియు హైదరాబాదు జిల్లాలలో పశువులలో వ్యాధి నిర్ధారణ సేవలు అందించుటకు వెటర్నరీ బయలాజికల్ రీసెర్చ్ సెంటర్ ఆల్‌రెడీ వుంది కాబట్టి ఇది అక్కర్లేదని అనుకున్నారు. అయినప్పటికీ పోస్టుల శాంక్షన్ అంటే గౌరవ ముఖ్యమంత్రి గారు

నిర్ణయం తీసుకోవాలి. క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి. గౌరవ సీనియర్ శాసన సభ్యులు అడుగుతున్నారు కాబట్టి, తప్పకుండా ఇప్పటికే 75 శాతం బిల్డింగ్ కూడా పూర్తయ్యింది కాబట్టి ముఖ్యమంత్రి గారితో చర్చించి గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. ఇవాళ బిల్డింగ్ పూర్తయ్యింది కాబట్టి, సాధ్యమైనంత వరకు గతంలో మంత్రి పార్థసారధి గారు కూడా అస్యూరెన్స్ ఇచ్చారంటున్నారు కాబట్టి అవన్నీ పరిశీలించి గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ కె.హరీశ్వర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే వున్నారు. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల చుట్టుపక్కల వున్నటువంటి ఏరియాలో పాల ఉత్పత్తి ఎక్కువగా వుంది. కాస్ట్లీ యానిమల్స్ వున్నాయి. ఈ విబిఆర్ఐ అనేది రాష్ట్రానికి సంబంధించింది. అన్ని జిల్లాలో వ్యాధి నిర్ధారణ కేంద్రాలున్నాయి, ఒక జిల్లాలో రెండు కేంద్రాలు కూడా వున్నాయని ఎగ్జాంపుల్ చెప్పాను. రంగారెడ్డి జిల్లాలో కూడా ఏర్పాటు చేయమని మా పిఆర్‌జిఎఫ్ నుండి రూ.25 లక్షలు వెచ్చించి బిల్డింగ్ పూర్తి చేశాము. ఇంకొక 15 రోజుల్లో పూర్తి చేసి ఇస్తాము. ఇది గవర్నమెంట్ అస్యూరెన్స్ ఇచ్చింది. ఇది చాలా అవసరం. ఎందుకంటే క్రాస్ బ్రీడింగ్ యానిమల్స్ తీసుకువస్తున్నాం. ఎక్కడి నుండి ఏ రోగమొస్తుందో తెలియదు. చాలా పశువులు చనిపోతున్నాయి. ఇన్సూరెన్స్‌లు టైమ్‌లో ఇవ్వడం లేదు. కాబట్టి, ముఖ్యమంత్రి గారు ఇక్కడే వున్నారు కాబట్టి, ఇమ్మీడియట్‌గా స్టార్ట్ చేయడానికి సభాముఖంగా అంగీకారం తెలపాలి, ఇమ్మీడియట్‌గా స్టార్ట్ కూడా చేయాలి. మా జిల్లా ఫండ్ నుండి కూడా నిధులు వెచ్చించాం కాబట్టి, దయచేసి ముఖ్యమంత్రి గారు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ః ఎస్... మినిస్టర్ గారూ...

ఉ.10.50

శ్రీ పి.విశ్వరూప్ ః అధ్యక్షా, ఇంతకు ముందు కూడా నేను చెప్పాను. గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఈ స్టాఫ్‌కి సంబంధించి క్యాబినెట్‌లో డెసిషన్ తీసుకోవాలి. ఇది ఇంపార్టెంట్, ఆల్‌రెడీ బిల్డింగు పూర్తయ్యింది అంటున్నారు కాబట్టి, ఇంతకు ముందు మంత్రి గారి అష్యూరెన్స్ కూడా ఇచ్చారంటున్నారు కాబట్టి, ఆ సమాచారాన్ని తెప్పించుకొని తప్పని సరిగా గౌరవ సభ్యులు కోరిన విధంగా దానిలో స్టాఫ్‌ను ప్రొవైడ్ చేయడం జరుగుతుంది.

## సాలూరు పట్టణంలో బై-పాస్ రోడ్డు

ప్రశ్న నెం.110(4607)

సర్వ శ్రీ పీడిక రాజన్న దొర (సాలూరు), శ్రీ బొత్సా అప్పల నర్సయ్య (గజపతినగరం) - గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) 43వ జాతీయ రహదారి పై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగినందున విజయనగరం జిల్లా సాలూరు పట్టణంలోని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) ప్రజలను రక్షించడానికి బై-పాస్ రోడ్డును నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఇ) అయితే, ఎప్పటిలోగా నిధులను విడుదల చేసి, పనులను పూర్తి చేయడమవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) 2010-11 వార్షిక ప్రణాళికలో భూ సేకరణ కోసం రోడ్డు రవాణ, హైవే ల మంత్రిత్వ శాఖ అనుమతి ఆధారంగా సాలూరు బై-పాస్‌ను ఏర్పాటు చేయడానికి సంబంధించిన అలైన్‌మెంటు ప్రతిపాదనలను మంత్రిత్వ శాఖకు సమర్పించడమయింది. అలైన్‌మెంటుకు ఆమోదం అందిన మీదట, భూ సేకరణను చేపట్టడమవుతుంది. భూ-సేకరణ పూర్తయిన తర్వాత, సాలూరు బై-పాస్ నిర్మాణ పనికి మంత్రిత్వ శాఖ నుండి మంజూరును పొందడమవుతుంది. ఆ తర్వాత సాలూరు బై-పాస్ నిర్మాణాన్ని చేపట్టడమవుతుంది.

శ్రీ పీడిక రాజన్న దొర : అధ్యక్షా, సానుకూలంగా స్పందించినందుకు తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. అయితే, ఈ సమస్య ఇప్పటిది కాదు. నేను ఎలిమెంట్రి స్కూల్లో ఉన్నప్పటి నుండి ఈ బై-పాస్ గురించి ప్రయత్నాలు జరిగేవి జరుగుతూనే ఉన్నాయి. నేను కోరేది ఒక్కటే అధ్యక్షా, కనీసం మన ప్రభుత్వంలోనైనా మిగతా రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా, మిగతా ప్రభుత్వాల మాదిరిగా కాకుండా.. మన ప్రభుత్వ హయంలోనైనా తప్పనిసరిగా ఈ బై-పాస్‌ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

విజయనగరం జిల్లాలోని సాలూరు బై-పాస్‌కి రెండు సమస్యలు ఉన్నాయి. ఒకటి ట్రాఫిక్ సమస్య, రెండవది ఆరోగ్య సమస్య. సరిగ్గా సాలూరు నడిబొడ్డు మీద నుండి నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన వెహికల్స్ వెళ్లవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌కి సంబంధించిన వాహనాలు మొత్తం సరిగ్గా సాలూరు మధ్య నుండి వెళ్లాలి. దీనితో పాటు ఒక సాలూరు పట్టణంలోనే 1500 లారీలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ బై-పాస్‌కి ఉన్న ప్రాధాన్యతను గమనించాల్సిందిగా తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా విజయనగరం జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీల్లో బై-పాస్ లేని ఏకైక మున్సిపాలిటీ సాలూరు మున్సిపాలిటీ. ఈ విధంగా సంవత్సరాల తరబడి హామీలు ఇచ్చుకుంటూ పోయినా, లేదంటే అసెంబ్లీలో మనం మాట్లాడినా, ఈ సమస్య పరిష్కరించబడకపోతే, రేపు మన ప్రజలకు సరైన సమాధానం చెప్పుకోలేని పరిస్థితులు అక్కడ ఉన్నాయి. అందుకే తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ మధ్య నెల రోజుల క్రితం ఢిల్లీ నుంచి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంజనీర్లు వచ్చి, అలైన్‌మెంట్ చూశారట. అలైన్‌మెంటు తీసుకొని ప్రపోజ్ చేశారట. దాంట్లో one of the alignments will be selected అని చెప్పారట. కానీ, ఎప్పటికప్పుడు మనం హామీలు ఇచ్చుకొనో, లేక చూసుకొనో కాలం గడుపుకుంటూ ఉంటున్నాం. కాబట్టి, తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమంటే, ఒక నిర్దిష్టమైన సమయం, ఒక నిర్థిష్టమైన కాల పరిమితిని, ఫలానా టైంలో చేస్తాం, ఒక సంవత్సరం లేక రెండు సంవత్సరాల్లో చేస్తామని చెప్పగలిగితే, నేను కూడా ప్రజలకు చెప్పి, మన మీద ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం ఉండే విధంగా చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నదని తెలియజేస్తూ, మీరు ఎప్పటిలోగా ఈ బై-పాస్‌ను ప్రారంభిస్తారనే విషయాన్ని గౌరవ మంత్రి గారు తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, సభ్యుల అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వారి ఆవేదన కూడా ప్రభుత్వానికి అర్థమైయ్యింది. ఈ మున్సిపాలిటీకి బై-పాస్ అవసరం కూడా ఉందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, హైవేస్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు నేరుగా మోనెటర్ చేస్తారు. ఇప్పుడు వార్షిక ప్రణాళికలో ల్యాండ్ అక్విజిషన్‌కి రూ.5 కోట్లు పెట్టారంటే, ఇది కేవలం హామీగానే మిగిలిపోయిన అంశం కాదని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే, అలైన్‌మెంట్ అన్నది చాలా ముఖ్యమైనది. ఒక అలైన్‌మెంటు తీసుకోవడంలోనే జాప్యమంతా జరుగుతుంది. ఈ అల్టర్‌నేటీవ్ అలైన్‌మెంటు కోసం ఆరు అల్టర్‌నేటీవ్స్ ఐడెంటిఫై చేశారు. ఆ అరింటిలో, ఆరు ప్రతి పాదనలను పంపించడం జరిగింది. ఆ ఆరింటిలో మూడును మనం కూడా ఆప్ట్ చేశాము. మూడవది బాగుంది, దానిని ఫైనలైజ్ చేయమని అడిగాం. ఆ మేరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ మంత్రిత్వ శాఖకు సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. నిర్ణయం తీసుకున్న తర్వాత అది కమ్యూనికేట్ అయితే, టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేసి పూర్తి చేయడానికి కొంత సమయం పడుతుంది. ఇదంత ఎర్లీగా అయిపోయే కార్యక్రమమైతే కాదు. ఎందుకంటే మన రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే అన్ని డెసిషన్స్ మనం తీసుకోలేము. అయితే ఒకటైనే నేను వారికి చెప్పగలను. ఇది ఎగవేసే కార్యక్రమం కాదు. దీనికి ఆల్‌రెడీ భూ- సేకరణ కోసం వార్షిక ప్రణాళికలో డబ్బును కూడా పెట్టడం జరిగింది.

ఒకసారి అలైన్‌మెంట్ ఫైనలైజ్ అయిపోతే, భూ–సేకరణ చేసే కార్యక్రమం సాగుతుంది, తర్వాత పని పూర్తయిపోతుంది. దీంట్లో ఇది శాంక్షన్ చేయడానికి నిర్ణయమైతే అయిపోయినట్లే లెక్క. ఈ ప్రొసీజరల్ డిలే మాత్రం ఉంటుంది. ఒక హైవేని నిర్మాణం చేసేటప్పుడు చాలా యాస్‌పెక్ట్స్‌ని స్టడీ చేస్తారు. అందుకే ఆరు రకాల ఆల్టర్‌నేటీవ్స్ చూసి తర్డ్ ఆల్టర్‌నేటీవ్ బెటర్ అని మనం కూడా సజెస్ట్ చేశాం. మన దగ్గర నుండి కరస్పాండెన్స్ అంతా వెళ్లిపోంది. వాళ్లు ఫైనలైజ్ చేసి వచ్చిన వెంటనే ల్యాండ్ అక్విజిషన్ చేసే దానికి కార్యక్రమం బిగిన్ అవుతుంది. అన్ని చూసి టెండర్ పిలిచిన తర్వాత వర్క్ కంప్లీట్ చేయడానికి రెండు సంవత్సరాలు పడుతుంది. ఇది తప్పకుండా అవుతుంది, ఆ సభ్యులకు మంచి పేరొస్తుంది. ప్రభుత్వం వారి సమస్యను పరిష్కరించిందని గౌరవం కూడా దక్కుతుంది. ధైర్యంగా మీరు మీ ప్రజలకు చెప్పొచ్చని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

# జీరో అవర్

శ్రీ ఎం.రాజేష్ కుమార్ (చింతలపూడి)ః అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి నియోజక వర్గంలో ' మైలార్లు ' అనే ఒక కులం ఉంది. వారి జీవన విధానం ఏమంటే, కన్యకాపరమేశ్వరి వారి దేవాలయం ఉన్న చోట్ల వారు నివసిస్తూ, అక్కడ ఉన్న కొన్ని కులాల వారి దగ్గర యాచక వృత్తి చేయడమనేది వారి జీవనశైలి. 1986వ సంవత్సరం వరకు వారిని బీసీలుగా గుర్తించడం జరిగింది. తదుపరి వచ్చిన జీఓల్లో ఆ కులాన్ని ఎలిమినేట్ చేయడం జరిగింది. ఈ రోజు వరకు చదువు సంజల్లో వాళ్లు లేరు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల వల్ల వాళ్లు చదువుకోవాలంటే, ప్రభుత్వం వారు వాళ్లని ఓసీలుగా పరిగణిస్తున్నారు. దయచేసి, వారిని 1986లో ఏదైతే జిఓ ప్రకారం వాళ్లని బిసి–ఏ లుగా గుర్తించారో మరలా అదే కేటగిరీ క్రిందకు వారిని తీసుకువచ్చి ఆదుకోవాల్సిందిగా గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఏదైతే గతంలో ఉన్న జీఓనే తప్పనిసరిగా అమలు జరిగే విధంగా సంబంధిత మంత్రి గారితో మాట్లాడి వారికి సమాధానాన్ని తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పి.వెంకట సతీష్ కుమార్ ః కోనసీమ కొబ్బరి రైతుల గురించి అధ్యక్షా. ఈ రోజు కొబ్బరి రైతాంగం మొత్తం అతి దీన పరిస్థితిలో ఉన్నారు. ఈ రోజు బజారులో ఒక జామకాయ కొనాలంటే రూ.5 ఉంది, నిమ్మకాయ కొనాలంటే రూ.3 ఉంది. కానీ కొనసీమలో కొబ్బరి కాయ రూ.2 లకు కూడా కొనే పరిస్థితి

లేదు.  కొబ్బరి రైతాంగాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాల్సిన బాధ్యత మన  మీద ఉంది.  దయచేసి వెంటనే నాఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కోనసీమలోని కొబ్బరి రైతాంగాన్ని ఖచ్చితంగా ఆదుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది.  దయచేసి, వెంటనే అక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి కోనసీమ ప్రాంతం కాబట్టి, మాది కూడా అదే ప్రాంతం. తప్పనిసరిగా నాఫెడ్ అధికారులతో మాట్లాడి ఆ కేంద్రాలను తెరిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా.జి.కుతూహలమ్మ (గంగాధర నెల్లూరు): అధ్యక్షా, ఇది పశువైద్య శాఖా మంత్రి గారికి సంబంధించిన విషయం.  వైద్య శాలల గురించి ఇంతకు ముందు ఓరల్ క్వశ్చన్స్‌లో కూడా వచ్చింది.  కానీ గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్ ఉన్నాయి.  వాటికి భవనాలు లేవు, సిబ్బంది కూడా లేరు.  నూతనంగా కొన్ని ఆర్ఎల్ యూనిట్లు కావాల్సిన పరిస్థితి ఉంది.  అదే విధంగా పశువైద్య శాఖ ద్వారా గోపాల మిత్ర సెంటర్లను ఇస్తున్నారు. ఆ సెంటర్లకు, గౌరవవేతనమిచ్చి ఒక ఉద్యోగిని ఏర్పాటు చేస్తున్నారు.  ఆ ఉద్యోగులకు సరైన శిక్షణను ఇవ్వడం లేదు.  నైటోశాక్‌సైడ్, అర్టిఫిషియల్ ఇన్‌సెమ్‌నేషన్ ఇస్తున్నారు.  అవి సరైన పద్ధతుల్లో ఇవ్వడం లేదు.  దాని గురించి ఆర్ఎల్ యూనిట్లకు భవనాలు, గోపాల మిత్ర సెంటర్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సీనియర్ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.  క్రొత్తగా, రాష్ట్రంలో ఉన్న దాదాపు 500 ఆర్ఎల్‌యులను అప్‌గ్రేడ్ చేసి డాక్టర్ హోదాను ఇవ్వడం జరుగుతుంది.  దానికి డాక్టరుకు సంబంధించిన అడ్వర్‌టైజ్‌మెంట్‌ను ఇచ్చాం.  అవి పూర్తి చేసి తొందరలోనే  ఆర్ఎల్‌యులను అప్‌గ్రెడ్ చేస్తాం.  అదే విధంగా దానికి సంబంధించిన భవనాల గురించి చెప్పారు.  ఈ బడ్జెట్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు నిధులను అత్యధికంగా కేటాయించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన ఆర్ఎల్ యూనిట్లకు భవనాలు, అదే విధంగా గోపాల మిత్ర సెంటర్లకు సంబంధించిన అంశాలను కూడా తప్పనిసరిగా పరిశీలించడం జరుగుతుంది.

ఉ. 11.00

శ్రీ డి.వై.దాసు (పామర్రు): అధ్యక్షా, నా నియోజకవర్గంలోనే కాకుండా ఇతర నియోజకవర్గాలలో కూడా అనేక మంది బడుగు బలహీన వర్గాల వారు తుంటి మరియు మోకాళ్ల నొప్పులతో ఇబ్బంది పడుతున్నారు.  రోజుకు రూ.100/-  కూలీ తెచ్చుకునే  వారు చివరికి పేషెంట్లుగానే మిగిలిపోయే

పరిస్థితులు చూస్తున్నాం. మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, విజయవాడ వంటి పెద్ద పెద్ద నగరాలలో ఉన్న ఆసుపత్రులలో సంబంధిత నొప్పులకు ఆపరేషన్ చేసే వసతులు, స్పెషలిస్టులున్నారు కానీ సంబంధిత ఆపరేషన్‌కు కేవలం రూ.5000/- లు మాత్రమే హాస్పటల్‌కి శాంక్షన్ చేస్తున్నారు. ఉన్నత వర్గాలకు చెందిన వారు ఇటువంటి ఆపరేషన్‌లను చేయించుకోవాలంటే ఆరోగ్యశ్రీలో ఇది వర్తించదు కాబట్టి లక్షలాది రూపాయాలను చెల్లించి నీస్ అండ్ హిప్ జాయింట్స్‌ను రిప్లేస్‌మెంట్ చేయించుకోగల్గుతున్నారు. పేద ప్రజలకు అటువంటి అవకాశం లేదు కాబట్టి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి రోజుకు రూ.100/- కూలీ తెచ్చుకుంటేనే కానీ కుటుంబ పోషణ జరగని పరిస్థితి. సంబంధిత ఆపరేషన్‌కు రూ.60,000/- ఖర్చు అవుతుందని నేను తెలుసుకున్నాను. ఈ మధ్యనే నా నియోజకవర్గంలోని ఒక కూలి చేసుకునే మహిళ హిప్ జాయింట్ నొప్పితో బాధ పడుతుంటే లక్ష రూపాయలు ప్రభుత్వం నుంచి శాంక్షన్ చేయించి హిప్ జాయింట్ ట్రీట్‌మెంట్ ఇప్పించాను. ఇప్పుడామె కూలీ పని చేసుకొని కుటుంబాన్ని పోషించుకోగల్గుతుందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. అటువంటి రిప్లేస్‌మెంట్స్‌కి అవకాశం ఉన్నట్లైతే వెనువెంటనే ప్రభుత్వం నుంచి కనీసం లక్ష రూపాయలను శాంక్షన్ చేసి ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి ఆపరేషన్‌లు చెయ్యడానికి వసతులు కల్పించి పేద, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి, వారి ఆరోగ్యాలను మెరుగుపర్చుకునే విధంగా సహాయ సహకారాలను అందించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారితో మాట్లాడి గౌరవ సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుంది.

డా.(శ్రీమతి) బి. చంద్రావతి (వైరా): థ్యాంక్యూ సార్. మన రాష్ట్రంలో చాలా మంది థలసేమియా వ్యాధితో బాధ పడుతున్నారు. ఇందులో చాలా మంది చిన్న పిల్లలు కూడా ఉన్నారు. ప్రాక్టికల్ సిట్యుయేషన్ ఏమిటంటే సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న వారికి పదిహేను, ముప్పై రోజులకొకసారి బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ చేసుకోవడానికి నగరాలకు రావలసి ఉంటుంది. ఈ జబ్బుతో బాధ పడే వారికి ఉచిత రైల్వే పాసులు ఇచ్చారు గానీ మారుమూల ప్రాంతాలు, కుగ్రామాల నుంచి వచ్చే వారికి రైలు వసతులు లేని ప్రాంతాల నుంచి రావాలంటే వారికి బస్సు చార్జీలు భారంగా మారుతున్నాయి గనుక రైల్వే పాసులతో పాటు బస్ పాసులను కూడా ఇస్తే రెండు వేల నుంచి మూడు వేల మంది వ్యాధిగ్రస్తులకు మేలు చేసినవారమవుతాం. అందువల్ల తక్షణమే వారికి రైల్వే పాసులు ఏ విధంగా ఇస్తున్నారో అదే మాదిరిగా బస్ పాసులనివ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖమంత్రి గారితో మాట్లాడి గౌరవ సభ్యురాలికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ చందన రమేష్ (రాజమండ్రి-రూరల్)ః అధ్యక్షా, ఈరోజు నాకీ అవకాశమిచ్చిన మీకు ముందుగా నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. చేనేత రంగానికి సంబంధించి అయిదు సంవత్సరాల క్రిందట రూ.312/- కోట్లు రుణ మాఫీ చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ప్రకటించారు. ఈ విషయంలో వారినొకసారి కలవడం కూడా జరిగింది. అలాగే రోశయ్య గారిని కూడా కలవడం జరిగింది. ఆ తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి గారి పరిపాలనలో ఒకసారి రూ.107/- కోట్లు, ఇంకొకసారి రూ.27/- కోట్లు రుణ మాఫీ చేశారు. చేనేత కార్మికుల రుణ మాఫీ విషయంలో ఎప్పటిలోగా మీరు చేస్తారని అడుగుతున్నాను. దయచేసి మీరు వెంటనే రుణ మాఫీ చేసి మా చేనేత కార్మికులను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ మంత్రి గారితో మాట్లాడి గౌరవ సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీమతి పరిటాల సునీతమ్మ (రాప్తాడు)ః నమస్కారం అధ్యక్షా. నా నియోజక వర్గంలో 2003 సంవత్సరంలో పిఎబిఆర్ డ్యామ్ నుంచి రూ.22 కోట్ల నిధులతో కనగానపల్లి, రామగిరి మండలాలలోని 54గ్రామాలకు త్రాగు నీటి పథకాల్ని ప్రారంభించారు. కానీ అవి నేడు ఎందుకు సక్రమంగా పని చేయడం లేదని అధికారులను అడిగితే విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పాటు నీటి సమస్య కూడా చాలా ఎక్కువగా ఉన్నదని అంటున్నారు. గతంలో దీని గురించి ముఖ్యమంత్రి గారికి కూడా ఒక లెటర్ ఇచ్చాం. ఆ లెటర్ మీద ఇప్పటివరకు కూడా ఎటువంటి యాక్షన్ లేదు. దాదాపు రూ.22 కోట్లతో ప్రాజెక్టును నిర్మించారు. దీని ద్వారా నీళ్లు సక్రమంగా అందితే దాదాపు 54 గ్రామాలకు మంచి నీటిని అందించినవారమవుతాం. అదే విధంగా అనంతపురం మున్సిపాలిటీకి కూడా మా రూరల్ మండలం నుంచి తాగునీరు పోతున్నది. కళ్యాణదుర్గం రోడ్డు వెంట నాలుగైదు కాలనీలు కూడా ఉన్నాయి. ఆ కాలనీలకు కూడా పిఎబిఆర్ డ్యామ్ ద్వారా మా నియోజకవర్గంలో నాలుగు మండలాలకు నీళ్లు అందించే విధంగా చూడాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో 6 మండలాలున్నాయి. 6 మండలాలలో నీటి సమస్య ఎక్కువగా ఉన్నది. మా అనంతపురం జిల్లా అంటేనే నీటి సమస్య ఉన్న జిల్లా కాబట్టి మా జిల్లాకు పది కోట్ల రూపాయలు అనౌన్స్ చెయ్యాలని కోరుతున్నాను. నా నియోజకవర్గానికి కూడా కోటి యాభై లక్షల రూపాయలు కేటాయించి నీటి సమస్యను తీర్చాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సభ్యురాలు చెప్పినట్లుగా తాగునీటి సరఫరాకు ఇరవై నాలుగు గంటల కరెంట్ సప్లై ఉన్నది. సంబంధిత శాఖ మంత్రి గారితో మాట్లాడి గౌరవ సభ్యురాలికి సమాధానం పంపించడం జరుగుతుంది.

MR.SPEAKER: Drinking water is most important. Yes Soma Garu.

శ్రీ ఎస్.సోమ (అరకువాలి)ః అధ్యక్షా, మా గిరిజన ప్రాంతంలో రక్షిత మంచి నీటి పథకం అనేది ఉండదు. ఎంతసేపటికీ మేం గడ్డలో ఉండే నీళ్లు తాగుతున్నాం. నా నియోజకవర్గ పరిధిలో 6 మండలాలు, 2051 గ్రామాలున్నాయి. ఇప్పుడంతా బోర్లు, కుండీలు, నుయ్యిలు, గ్రావిటీ స్కీంలు వంటి మూడు రకాలైన పథకాలే మాకున్నాయి. ఇవన్నీ పాడైపోయి లేదంటే మైనర్ రిపేర్స్ ఉండి నీరంతా ఇంకిపోయి తాగు నీటి కోసం మా గిరిజనులంతా బాధ పడుతున్నారు. మీరు అరకు వచ్చినప్పుడు అరకు డిక్లరేషన్ కింద రూ.800 కోట్లు గిరిజన ప్రాంతాలకు మంచి నీటి కోసమని ప్రకటించారు. అందుకు మీకు నా ధన్యవాదాలు. అలాగే ప్రతి ఎమ్మెల్యే నుంచి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.6 కోట్లు మా గిరిజన ప్రాంతాలలో తాగునీటి కోసమని కేటాయిస్తామన్నందుకు కూడా మీకు ధన్యవాదాలు. మీరు కేటాయించిన నిధులను త్వరితగతిన ఇస్తే గిరిజన ప్రాంతాలలో ఉండే తాగునీటి సమస్య తీరుతుంది. పల్లపు ప్రాంతాలలోని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సప్లై చేస్తున్నారు. మా ప్రాంతంలో ట్యాంకర్లు ద్వారా గాని ఇంకొక రకంగా గాని మంచి నీటిని సప్లై చేసే అవకాశముండదు. ఏది ఏమైనా గడ్డ నీరు గాని లేదంటే ఇతర స్కీంల ద్వారా సప్లై అయ్యే నీటినే మేం తాగుతున్నాం కాబట్టి ఎక్కువ నిధులను కేటాయించి, కేటాయించిన నిధులను త్వరితగతిన వెచ్చించి గిరిజన ప్రాంతాలలో ఉండే తాగునీటి సమస్యను పరిష్కారం చెయ్యడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయం మీ దృష్టిలో కూడా ఉన్నది కాబట్టి తప్పనిసరిగా సంబంధిత శాఖ మంత్రి గారితో మాట్లాడి గౌరవ సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుంది.

SRI T.PRABHAKARA RAO(Nadigama): May I please the Chair my question pertaining to Social Welfare Department. 2008 సంవత్సరం నుంచి యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీల నుంచి ఎవరికైతే పదవ తరగతిలో 525, 550 పైగా మార్కులు వస్తాయో అటువంటి పేద, బడుగు బలహీన వర్గాల వారికి కార్పోరేట్ కాలేజీలలో సీట్లు ఇస్తున్నారు. వారి భోజనానికి ఖర్చయ్యే డబ్బును సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు వారు చెల్లిస్తున్నప్పటికీ వారికివ్వాల్సిన పాకెట్ మనీ మరియు కాస్మోటిక్ చార్జీలను ఈ ప్రభుత్వం 2008సంవత్సరం నుంచి ఇంత వరకు చెల్లించలేదు. కార్పోరేట్ కాలేజీలకు చెందిన యాజమాన్యం అక్కడ చదువుకునే బడుగు బలహీన వర్గాల

వారి పిల్లల తల్లిదండ్రులకు లెటర్ ద్వారా మీ పిల్లవాడికి రూ.3,000/-, రూ.3,500/- వాషింగ్ చార్జీలు కట్టాలి కానీ అవి మీరు కట్టనందువల్ల మీ పిల్లవాడి హాల్ టికెట్‌ను ఇవ్వము, పరీక్షలకు పంపించమని తాఖీదులు పంపిస్తున్నారు. కాబట్టి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు వారు వెంటనే స్పందించి ఆ పిల్లలకు చెందవలసిన పాకెట్ మనీ మరియు కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 11.10

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రితో మాట్లాడి, గౌరవ సభ్యులకు సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ బి.కె.పార్థసారధి (పెనుకొండ): అధ్యక్షా, పెనుకొండ నియోజకవర్గంలో పెనుకొండ మండలంలో శెట్టిపల్లి అనే ఒక గ్రామం ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఆ శెట్టిపల్లి గ్రామానికి వెళ్లాలంటే, పెనుకొండ - శెట్టిపల్లికి మధ్య ఒక బ్రిడ్జి లేకపోవడంతో దాదాపుగా మూడు నెలల కాలం వాగు వెళ్తుంది. ఆ సమయంలో బ్రిడ్జి పొంగిపొర్లడం వల్ల రాకపోకలకు చాలా ఇబ్బంది కల్గుతోంది. ప్రజలు తీవ్ర అవస్థలకు గురి అవుతూ, తరుచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మొన్న రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామానికి వెళ్తే, అక్కడి ప్రజలందరూ కూడా మాట్లాడుతూ, మనకు స్వరాజ్యం వచ్చి అరవై ఐదు సంవత్సరాలైంది, కానీ మా గ్రామానికి ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణం జరగలేదని, మా గ్రామానికి ఎవరూ కూడా రావద్దని చెబుతూ, రచ్చబండ కార్యక్రమాన్ని అక్కడి ప్రజలు బహిష్కరించడం కూడా జరిగింది. కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నదేమిటంటే, పెనుకొండ - శెట్టిపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణాన్ని సత్వరమే చేపట్టి, ప్రజలను ఆదుకోవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, పార్థసారధి గారు చెప్పినటువంటి విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రితో మాట్లాడి, గౌరవ సభ్యులకు సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ యరపతినేని శ్రీనివాసరావు (గురజాల): అధ్యక్షా, నాగార్జున సాగర్ కుడి కాలువ పరిధిలో మార్చి 10వ తారీఖు దాకా నీరు ఇస్తామని అధికారులు చెబుతున్నారు. కుడికాలువ పరిధిలో మనం నింపాల్సిన చెరువులు, కుంటలు గానీ రేపటి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటికీ కూడా ఇంకా 50 శాతం మేరకు చెరువులు, కుంటలకు నీరు నింపలేదు. దీనివల్ల భవిష్యత్తులో రేపు సమ్మర్‌లో చాలా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉంది. అదేకాకుండా, ఇంకా మిర్చి, జొన్న పంటలకు ఈ నెలాఖరు దాక నీరు అందించాల్సినటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి,

అధికారులు చెబుతున్నట్టుగా మార్చి 10వ తారీఖు నుంచి కాకుండా కనీసం మార్చి నెలాఖరుదాకా నీరు ఇచ్చినట్లైతే, ఆ పంటలు నీరు లేక ఎండిపోకుండా రైతు చేతికి పంట వచ్చే అవకాశం ఉంటుంది. తద్వారా, నాగార్జునసాగర్ కుడి కాలువ క్రింద ఉండేటటువంటి కుంటలు, చెరువులు కూడా నీటితో నిండే అవకాశం కూడా ఉంటుంది కాబట్టి, ప్రభుత్వం ఆ విషయంలో సత్వరమే స్పందించి, నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలో మార్చి నెలాఖరు వరకు నీరు ఇవ్వవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, శ్రీనివాసరావు గారు చెప్పినటువంటి విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. వారు నాగార్జున సాగర్ కుడి కాలువ పరిధిలోని చెరువులు, కుంటలకు నీరు నింపే ఏర్పాటు చేయాలని, మిర్చి, జొన్న పంటలకు కూడా నీరు అందించాలనే విషయాన్ని ప్రస్తావించారు. సంబంధిత ఇరిగేషన్ శాఖా మంత్రితో మాట్లాడి, గౌరవ సభ్యులకు సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ యం.శ్రీనివాసరావు : అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు. నేను ప్రస్తావించదలచుకున్న అంశం చాలా ముఖ్యమైనది. మన రాష్ట్రంలో చాలా ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి. అందులో సింహాచలం దేవస్థానం కూడా తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం తరువాత చాలా ప్రముఖమైన దేవాలయం. ఆ దేవాలయానికి గాను సుమారు 10,000 ఎకరాల భూమి ఉన్నది. ఆనాడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, 1998వ సంవత్సరంలో ప్రభుత్వం చేసిన చిన్న తప్పిదం వల్ల, దేవాలయ భూములకు ప్రక్కన ఉన్నటువంటి రైతుల భూములను కూడా అప్పటి పెందుర్తి మండల రెవెన్యూ అధికారి దేవాదాయ,ధర్మాదాయ శాఖకు అప్పగించడం జరిగింది. అప్పటి నుంచి సుమారుగా ఒక లక్ష మంది ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, సింహాచల భూముల అప్పగింతవల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఆ విషయమై పీఠాధిపతులు కోర్టులో కేసు నమోదు చేయడం మూలాన, తప్పనిసరిగా, ఆ భూ సమస్య 1998 వ సంవత్సరం అంటే సుమారు పదహేను సంవత్సరాల నుంచి పరిష్కారం గాకుండా పెండింగ్‌లో ఉన్నది కాబట్టి, సంబంధిత ఎమ్మెల్యేగా ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. కాబట్టి మరోసారి ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ అంశానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి, సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నాను.

ఇంకో విషయం సార్. మీరు చాలా మంచి పనులను చేస్తున్నారు. ఈ దేవాలయ భూములకు సంబంధించిన సమస్య అనేది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యే కాబట్టి, మీరు ప్రత్యేకంగా ఈ అంశంపై కూడా సభలో ఒక రోజు ప్రత్యేకంగా చర్చించే విధంగా సభా కార్యక్రమాన్ని రూపొందించి, చర్చకు అనుమతినివ్వవలసిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మీరు డిమాండ్స్ అప్పుడు ప్రస్తావించండి.

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, పార్థసారథి గారు చెప్పినటువంటి విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రితో మాట్లాడి, గౌరవ సభ్యులకు సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణ (నిజామాబాద్ (అర్బన్): అధ్యక్షా, డిచ్‌పల్లి నుంచి నిజామాబాద్ వరకు వచ్చేటటువంటి ఆర్ అండ్ బి రోడ్డేదైతే ఉందో, దాన్ని నాలుగు లైన్లుగా చేయాల్సినటువంటి అవసరం ఉంది. 13 కిలో మీటర్ల దూరమే ఉన్నటువంటి ఆ రోడ్‌ను, ప్రభుత్వానికి బి.వో.టి. క్రింద ఇచ్చేటటువంటి ప్రతిపాదన ఉన్నట్టుగా తెలుస్తోంది. కానీ, ప్రభుత్వ నిధులతో మాత్రమే ఆ నాలుగు లైన్ల రోడ్‌ను అభివృద్ధి చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు వచ్చే రహదారిలో ఇప్పటికే రెండు చోట్ల టోల్ ఫ్రీ ప్లాజాలను ఏర్పాటు చేశారు. అదే రోడ్ పైనే మళ్లీ మరో టోల్ ట్యాక్స్‌ను ఏర్పాటు చేస్తే, ప్రజలపై అధిక భారం పడే అవకాశం ఉంటుంది. అంతేగాకుండా నిజామాబాద్ - నర్సి ప్రతిపాదిత రోడ్‌ను ఇవాళ అభివృద్ధి చేయకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్న కారణంగా చాలా మంది మృత్యువాతపడడం జరుగుతోంది. అదేవిధంగా నిజామాబాద్ నగరానికి సంబంధించిన రింగ్ రోడ్ ఇప్పటి వరకు సగం అభివృద్ధి చేసే నిమిత్తమే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయడం జరిగింది. మిగతా సగం రోడ్‌కు కూడా సత్వరమే నిధులు మంజూరు చేసి, ఆ పనిని పూర్తి చేయవలసిందిగా కూడా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, లక్ష్మీనారాయణ గారు చెప్పినటువంటి విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత ఆర్ అండ్ బి శాఖా మంత్రితో మాట్లాడి, గౌరవ సభ్యులకు సమాధానం పంపడం జరుగుతుంది.

SRI AHMED BIN ABDULLAH BALALA(Malakpet): Sir, through you, I want to bring to the notice of the Government that 4% reservation is not being implemented properly in favour of Muslim minority candidates in various Government Departments.

صاحب! ہیلتھ ڈپارٹمنٹ، آرٹی سی، پاور ڈپارٹمنٹ، ایجوکیشن ڈپارٹمنٹ، پیرامیڈکل اسٹاف، ڈاکٹرس، کنڈکٹرس، ڈرائیورس، میکانکس، لائنمین، ہلپرس اور الکٹریشنس، اسکول ایجوکیشن، ہائیر ایجوکیشن ڈپارٹمنٹ میں ودیا والنٹیرس، ٹیچرس اور لیکچررس کے تقررات، ایسے ہی اے پی سکریٹریٹ اور قانون ساز کونسل میں بھی مسلمانوں کے لئے چار فیصد تحفظات پر عمل آوری نہیں کی جا رہی ہے۔ ماضی میں Contract basis پر کئی لوگوں کو نوکریاں دی گئیں جن کو آج حکومت regularize کر رہی ہے۔ ماضی میں چونکہ اقلیتوں کو contract basis پر نہیں لیا گیا تھا، آج جبکہ ان لوگوں کو regularize کیا جارہا ہے تو اقلیتوں کے ساتھ ناانصافی ہورہی ہے۔ تو آج جتنے بھی کانٹراکٹ ملازمین کو باقاعدہ کیا جارہا ہے، چارفیصد تحفظات پر عمل کرتے ہوئے اقلیتوں کے ذریعہ ان کو fill up کیا جائے۔ اس کے ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ حکومت راجیو یوا کرنا لو کے تحت ایک لاکھ بیس ہزار جائیدادوں کو پر کر رہی ہے، اس میں بھی اور تمام محکموں میں حکومت چار فیصد تحفظات پر سختی سے عمل آوری کرے۔ صاحب! contract labourers کے سلسلہ میں بھی چار فیصد تحفظات پر بالکل عمل نہیں ہورہا ہے، جس کی وجہ سے مسلم اقلیت کو بہت زیادہ نقصان ہورہا ہے۔ تو میری یہی گزارش ہے کہ جتنے بھی محکموں میں contract basis کے ملازمین کو آپ جو regularize کررہے ہیں، وہاں پر چار فیصد تحفظات پر فوری عمل آوری کریں۔ صاحب! ہمارا مطالبہ یہی ہے کہ آپ اس سلسلہ میں حکومت کو ہدایت دیجئے۔ شکریہ۔

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదైతే ముస్లిమ్‌లకు నాలుగు శాతం రిజర్వేషన్స్ కొన్ని డిపార్టుమెంట్లల్లో ఇంప్లిమెంట్ జరగడం లేదని చెప్పారో, ఆ అంశాన్ని తప్పనిసరిగా సంబంధిత శాఖా మంత్రితో మాట్లాడి గౌరవ సభ్యులకు సమాధానం పంపడం జరుగుతుంది. అదే విధంగా వారి యొక్క సూచనను ఈ ప్రభుత్వం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, అరవై వేల మంది గ్రామీణ అనుభవ వైద్యులకు సంబంధించినటువంటి సమస్య ఇది. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కారం చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆ విషయంలో, 7.2.2012 తేదీ నాడు, ప్రభుత్వం ఒక మెమో కూడా జారీ చేసి, వాళ్లకు శిక్షణ ఇస్తున్నటువంటి శిక్షణా కేంద్రాలనన్నింటినీ కూడా నిలుపుదల చేయడం జరిగింది. కానీ, ముఖ్యంగా 1.4.2008 వ తేదీన ప్రభుత్వం జి.వో.ఆర్.టి. నెంబర్. 429 విడుదల చేసి, 14 మంది నిపుణులతో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ కూడా సిఫారస్ చేసింది. ఏమిటంటే, ఈ గ్రామీణ అనుభవ వైద్యుల యొక్క సేవలు తీసుకోవాల్సినటువంటి అవసరం ఉందని, వీళ్లకు వైద్యం పట్ల మరింతగా పరిజ్ఞానం పెంచడానికి గాను రాష్ట్రంలో కొన్ని శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకుని, 37 శిక్షణా కేంద్రాలను, Community Para Medics అనే పేరుతో ఏర్పాటు చేయడం కూడా జరిగింది. వెయ్యి గంటలు వీళ్లకు

శిక్షణ ఇవ్వాలనే నిబంధనను కూడా పెట్టారు. అవి బాగా సక్సెస్‌ఫుల్‌గా పనిచేస్తున్నాయి. కానీ, మధ్యలో శిక్షణా కేంద్రాలు పనిచేయడం మానేశాయి. అందు నిమిత్తం రూ.4.35 కోట్లు నిధులను కూడా బడ్జెట్ కేటాయించి, నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఆ నిధుల్లో కొంత మేరకు ఖర్చు చేసి, మిగిలిన మొత్తాన్ని చెల్లించకుండా నిలుపుదల చేశారు. అందుకే వాళ్లంతా కూడా మొన్న "ఛలో అసెంబ్లీ" కార్యక్రమం పెట్టుకుని ఇక్కడకు రావడం కూడా జరిగింది. వారు కోరుకునేది ఒక్కటే, ఏమిటంటే, గతంలో వారికి ఏ విధంగానైతే గతంలో శిక్షణ ఇచ్చి, ఐ.డి. కార్డ్స్ ఇచ్చారో, అదే పద్ధతిలో ఆ సెంటర్స్‌ను తిరిగి పున : ప్రారంభించి, శిక్షణ ఇవ్వండని కోరుతున్నారు. అదే విధంగా వారికి అవసరమైన వైద్య పరమైన సహకారం అందించడంతో పాటు, బోధన పరికరాలు, పుస్తకాలు తదితరవాటిని సరఫరా చేయాలని కూడా వారు కోరుతున్నారు.

ఉ.11.20

అధ్యక్షా, వారు కోరుకునేది ఒకటే. గతంలో ఏ విధంగా శిక్షణ ఇచ్చి మాకు ఐడెంటిటి కార్డ్స్ ఇచ్చారో అదే పద్ధతిలో ఆ సెంటర్లను ప్రారంభం చేసి శిక్షణ ఇవ్వండి. మాకు అవసరం ఉన్న వైద్య పరమైన సహకారం అందించాలని, బోధనా పరికరాలు, పుస్తకాలు సరఫరా చేయాలని కోరుతున్నారు. ఇది 60,000 మందికి సంబంధించిన సమస్య. గౌరవ మంత్రిగారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ ః గౌరవ సభ్యులు గ్రామీణ ప్రాంతంలో వైద్యానికి సంబంధించిన సమస్యలు చెప్పడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారితో మాట్లాడి గౌరవ సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ కె. వెంకట ప్రసాద్ (కదిరి) ః అధ్యక్షా, కదిరి మున్సిపాలిటిలో వైఎస్ఆర్ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ క్రింద రూ.100 కోట్లు ప్రభుత్వం ఇచ్చింది. అందుకుగాను ధన్యవాదాలు. దీనికిగాను ఎక్స్‌పెండిచర్ క్రింద కరెంటు బిల్లు రూ.15 లక్షలు వస్తోంది. ఎస్టిమేషన్ ప్రిపేర్ చేసినప్పుడు అక్కడ పొందుపరచ లేదు. ముఖ్య మంత్రి గారు కదిరి వచ్చినప్పుడు చెప్పాము. తరువాత చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇంతవరకూ తీసుకోలేదు. కదిరి మున్సిపాలిటి సంవత్సరాదాయం రూ.1.30 కోట్లు. ఈ ఒక్క స్కీమ్‌కే రూ.15 లక్షలు ఈ విధంగా పెడితే, మున్సిపాలిటిలు డీఫంక్ట్ అయ్యే పరిస్థితి ఉంది. దీనికిగాను చర్యలు తీసుకోవాలి. రాష్ట్రం మొత్తం మీద ఇటువంటి స్కీముల వల్ల కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతోంది. ప్రతీ స్కీమ్‌లోనూ ఈ సమస్య ఉంది. ప్రభుత్వం ఇటువంటి స్కీముల మీద సీరియస్‌గా ఆలోచించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు కదిరి మున్సిపాలిటి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ గురించి, కరెంటు బిల్లు గురించి చెప్పారు. సంబంధిత శాఖా మంత్రి గారితో మాట్లాడి వారికి తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. లింగా రెడ్డి : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్‌లో లింగారెడ్డిగారూ, మీకు అవకాశం రాదు. మీరు కూర్చోండి.

SRI M. LINGA REDDY : Sir, Point of Order.

MR.SPEAKER: There is no point of Order. Please sit down. Come to my Chambers and explain.

శ్రీ జి. రామానాయుడు (మాడుగుల) : అధ్యక్షా, మాడుగుల నియోజక వర్గంలో దేవరాపల్లి మండలంలో గిరిజన గ్రామాలకు వెళ్లే రహదారి ఇబ్బందికరంగా ఉంది. శారదానది వద్ద గతంలో జల్ తుఫాను వల్ల ఇద్దరు, అకాల వర్షాల వల్ల ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. చనిపోయిన రోజు ఆర్‌డిఓ గారు వచ్చారు. ఆ రోజు జిల్లా అధికారులు వచ్చి రూ.1 లక్ష చొప్పున చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు. మా నియోజక వర్గంలో నలుగురు వ్యక్తులు చపోయారని ఈ రోజు ముఖ్య మంత్రి గారి దృష్టికి కూడా తీసుకు వచ్చాము. తుఫాను వల్ల చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు. వీరికి ఇవ్వలేదని చెప్పడం జరిగింది. అనంతగిరి మండలంలో మాడుగుల, దారేపల్లి మండలంలో 110 గిరిజన గ్రామాలున్నాయి. వర్షాలు వస్తే, శారదానది మీద బ్రిడ్జ్ లేకపోవడం వల్ల 110 గ్రామాల వారికి ఇబ్బంది. వర్షాలు, తుఫాను వస్తే ఏదయినా ఒక్కటి కూడా నిత్యావసర వస్తువు పట్టుకువెళ్లే పరిస్థితి లేదు. దాదాపు రెండు నెలలు రహదారి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నారు. ఆ బ్రిడ్జ్‌కి రూ.15 లక్షలు, రూ.20 లక్షలు, రూ.1 కోటి పెట్టినప్పటికీ శాశ్వత ప్రాతిపదికన నిర్మించనందుకు ఇబ్బందిగా ఉంది. ఈ విషయంలో మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు జీరో అవర్‌లో అనేక అంశాలు ప్రస్తావించారు. శారదా నది వద్ద నలుగురు వ్యక్తులు మృతి చెందారని చెప్పారు. అప్పుడు జిల్లా యంత్రాంగం ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఉంటే, ఆ ప్రకటన కాపీ ఇస్తే, ముఖ్యమంత్రి గారితో మాట్లాడి వెంటనే ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది. బ్రిడ్జ్ గురించి కూడా చెప్పారు. సంబంధిత మంత్రి గారితో మాట్లాడి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ ఆర్. వరప్రసాద రావు (రాజోలు)ః అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాజోలు నియోజక వర్గంలో చాలా కాలంగా పరిష్కారం కాని సమస్య ఒకటి ఉంది. నర్సాపురం, సకినేటిపల్లి బ్రిడ్జ్‌ని ముగ్గురు ముఖ్య మంత్రులు శంకుస్థాపన చేశారు. చివర్లో రాజశేఖర రెడ్డిగారు రూ.194 కోట్లతో annuity పద్ధతిలో టెండర్ పిలవడం జరిగింది. మైటాస్ కంపెనీ వారికి టెండర్ వచ్చింది. పనులు ప్రారంభించేటప్పుడు మైటాస్ కంపెనీ సంక్షోభంలో పడితే పనులు ఆగిపోయాయి. ముఖ్య మంత్రి ఒకసారి టైమ్ ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. వారు పని పూర్తి చేయకపోవడంతో ఇప్పుడు టెండర్‌ని రద్దు చేసి వేరే టెండర్‌ని పిలవాలని ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. దాని మీద తమకు ఇంటిమేట్ చేయలేదని మైటాస్ వారు కోర్ట్‌కి వెళ్లారు. కోర్ట్‌లో స్టే ఉంది. దానిని వెంటనే పరిష్కారం చేయండి. ఆ బ్రిడ్జ్‌ని అప్పటి ముఖ్య మంత్రి భవనం వెంకటరాం గారు తరువాత ఎన్.టి. రామారావు గారు చివర్లో రాజశేఖర రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. గౌరవ ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డిగారి సమయంలో అది అవ్వాలని ఉంది. తప్పకుండా వారు శ్రద్ధ తీసుకొని బ్రిడ్జ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు నర్సాపురం, సకినేటిపల్లి బ్రిడ్జ్ గురించి చెప్పారు. సంబంధిత శాఖా మంత్రితో , ముఖ్య మంత్రిగారితో మాట్లాడి దాని మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇది చాలా ముఖ్యమైన బ్రిడ్జ్. మా ప్రాంతానికి అత్యంతం ముఖ్యమైనది. కాబట్టి గౌరవ ముఖ్య మంత్రి గారితో మాట్లాడి సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీమతి పి. రాజేశ్వరి దేవి (గన్నవరం)ః అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకుగాను తమరికి ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కోనసీమ అంటే కొబ్బరి . కొబ్బరి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. గన్నవరం నియోజక వర్గంలో నాలుగు మండలాలలో ముఖ్యంగా అంబాజీపేటలో ఎక్కువగా ఈ పంట ఉంది. దింపు, ఒలుపు కార్మికులు ఎక్కువగా ఉన్నారు. వారికి ఏమయినా ప్రమాదం జరిగితే వారిని ఆదుకునే పరిస్థితి లేదు. కల్లు గీత కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే వారికి ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2 లక్షలు ఇస్తున్నారు. దింపు ఒలుపు కార్మికులకి కూడా ఆ విధంగా ఎక్స్ గ్రేషియా ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. వీరికి ప్రమాదాలు జరుగుతూ ఉండడం వల్ల రాబోయే కాలంలో వీరు కనపడని పరిస్థితి వస్తుంది. ఎందుకంటే ప్రమాదాలు జరగడం వల్ల ఏమీ రాదు, తరువాత జీవనోపాధి అంతంత మాత్రమే, కుటుంబం వీధిన పడే పరిస్థితి ఉంది. కావున ఆ కార్మికులు తగ్గే పరిస్థితి ఉంది. ముఖ్య మంత్రి గారు పెద్ద మనస్సు చేసుకొని దింపు ఒలుపు కార్మికులకు కల్లు గీత కార్మికుల మాదిరిగా ఎక్స్‌గ్రేషియాను ప్రకటించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ ః అధ్యక్షా, సభ్యురాలు చెప్పింది దింపు ఒలుపు కార్మికుల సమస్య. జెన్యూన్ సమస్య. గౌరవ ముఖ్య మంత్రి గారితో చర్చించి సత్వరమే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఉగ్రనరసింహా రెడ్డి (కనిగిరి)ః అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. సప్లిమెంటరీలో రీజినల్ ఐ సెంటర్ గురించి మాట్లాడాము. అది విశాఖ పట్టణంలోని కోస్తా బెల్ట్‌లో ఉంది. మా ప్రాంతం నుండి సర్జరీ చేయించుకోవాలంటే అక్కడికి వెళ్లాలి. కాటరాక్ట్ సర్జరీ ప్రకాశం జిల్లాలో లేదు. ఆ సర్జరీకి హైదరాబాదో, విశాఖపట్టణమో వెళ్లాలి. ట్రాన్స్‌పోర్టేషన్ ఎక్కువ అవుతుంది. ముందుగా బిపి, షుగర్ లెవెల్ కంట్రోల్ చేసుకొని తిరిగి మళ్లీ వెళ్లవలసి వస్తుంది. గతంలో మంత్రిగారిని అడిగితే అవసరం లేదు, గుంటూరు ప్రభుత్వం ఆసుపత్రిలో అన్నీ ఉన్నాయన్నారు. అక్కడ కాటరాక్ట్‌కి సంబంధించి మాత్రమే ఉంది. మిగతా సర్జరీలు చేయాలి. కనిగిరిలో ఆప్తాలమాలజిస్ట్ ఉన్నారు. మైక్రోస్కోప్‌కి సంబంధించి మంత్రిగారికి నివేదిక ఇచ్చాము. అది కూడా ప్రొవైడ్ చేస్తే, కాటరాక్ట్ సర్జరీ మా సెంటర్‌లోనే జరిగే అవకాశం ఉంటుంది.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (వైద్య విద్యా శాఖా మంత్రి)ః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. దానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.30

శ్రీ కె.కె.వి.వి.వి. సత్యనారాయణ రెడ్డి (రంపచోడవరం): అధ్యక్షా, మా రంపచోడవరం ఏజన్సీ నియోజకవర్గంలో 108 సర్వీసులు మూడే మూడు ఉన్నాయి. ఏడు మండలాలు ఉన్నాయి. లోయర్ సీలేరు నుండి రంపచోడవరం రావడానికి 160 కి.మీ.ల దూరం ఉంటుంది. ఆ ఏరియాలో 108 సర్వీసులు ఒకటి ప్రవేశపెట్టాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఈ ప్రాంతంలో మంచినీటి సమస్య కూడా చాలాఎక్కువగా ఉంది. దీని విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళి మోహన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశం నోట్ చేసుకోవడం జరిగింది. 108 సరీసులను రివైవ్ చేయగలిగాము. మొత్తం అన్నీ అందుతున్నాయి. సభ్యులు ఏదైనా పంపితే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మంచినీటి సమస్య గురించి చెప్పారు. సంబంధిత మంత్రి గారి దృష్టికి తగు చర్య నిమిత్తం ఈ విషయాన్ని తీసుకువెళతాను.

(అంతరాయం)

శ్రీమతి బంగారు ఉషారాణి (పాలకొల్లు): అధ్యక్షా, మా పాలకొల్లు మునిసిపాలిటి గురించి ఇక్కడ ప్రస్తావించే భాగ్యం కల్గించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మనిషి పుట్టుక నుండి చనిపోయే వరకు మునిసిపాలిటీలో ప్రతి ఒక్కరికీ రోజూ ఏదో ఒక అవసరం ఉంటూనే ఉంటుంది. పాలకొల్లు మునిపిపాలిటి పరిస్థితి చాలా దారుణంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ముగ్గురు ఎ.ఇ.లు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారు. ఇద్దరు ఎ.ఇ.లు ట్రైనింగ్‌కి వెళ్లారు. మునిసిపల్ మేనేజర్ గారు ప్రమోషన్ పై బదిలి కాబడ్డారు. వీరి బాధ్యతలను అకౌంటెంట్ గారే నిర్వర్తిస్తున్నారు. మనిసిపల్ కమీషనర్ గారు వచ్చి రెండు మాసాలైనా పది రోజులు కూడా ఇక్కడ పనిచేయలేదు. ఇప్పుడు ఆయనకు శిక్షపడి సెల్ లో ఉన్నారని తెలిసింది. ఇక్కడ ఇద్దరు శ్యానిటరీ ఇన్స్‌పెక్టర్స్ కూడా లేరు. ఎస్.ఇ.గారు మాత్రమే ఆ డ్యూటీ చేస్తున్నారు. కమీషనర్ డ్యూటి ఉన్న ఒక్క ఎ.ఇ. గారే నిర్వహిస్తున్నారు.

వెస్ట్ గోదావరి జిల్లాలో నర్సాపూర్ కాలువకు మోడ్రనైజేషన్ జరుగుతోంది.

MR.SPEAKR : Only one.

శ్రీ కొండ్రు మురళి మోహన్ : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత అంశాన్ని మంత్రిగారి దృష్టికి తగు చర్య నిమిత్తం తీసుకువెళ్లడం జరుగుతుంది.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (ముథోల్): అధ్యక్షా, ఇది అగ్రికల్చర్ రిలీఫ్‌కి సంబంధించిన అంశం. గత ఫిబ్రవరిలో గౌరవ ముఖ్యమంత్రి గారు రచ్చబండ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లాలోని తామెడు మండలానికి వచ్చారు. ఆనాడు పంట నష్టపోయిన రైతులకు రిలీఫ్ అమౌంట్ ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వారికి ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చినా ఇంతవరకు ఆ హామీ అమలు కాలేదు. దయచేసి అగ్రికల్చర్ రిలీఫ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళి మోహన్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత అంశాన్ని మంత్రిగారి దృష్టికి తగు చర్య నిమిత్తం తీసుకువెళ్లడం జరుగుతుంది.

MR. SPEAKER: Linga Reddy Garu, I do not think you need a mike. You are so loud enough, the whole House can hear it without mike.

SRI M. LINGA REDDY(Proddatur): Rule 42 pertains to the regulation of the business in the House. During the Zero Hour, it has become the right of every Member to demand answers. It has become the right of the Minister to deny the answers and delay the actions.

My submission is kindly look into the aspect of the importance of the Zero Hour. There may not be many questions. There must be only answers in every week. Please fix a day in every week. During that Zero hour, there will be no questions and the answers should be from the side of the Government. Otherwise, the very purpose of the Zero Hour is being defeated. Please see to it.

( Interruptions )

MR. SPEAKER: Linga Reddy Garu let me assure to this august House that every mention that is mentioned in the Zero Hour is being monitored both by the Government and by the Legislature Secretariat. The replies are being furnished. As of the last session, every mention made by the hon'ble Members have already been circulated back to the Members.

## ప్రత్యేక ప్రస్తావనలు

MR. SPEAKER: Mrs. Christine Lazares.

MRS. CHRISTINE LAZARES(Nominated): Thank you so much for calling me for the special mention, on the eve of the Centenary Celebrations of International Women' Day. I want to request through you, the Government, specially the Chief Minister and the Minister for Health that women need health and wellness. Many of the N.G.Os, throughout our State in various places that I had been, all are asking for wellness clinics that can be supported by the Government with the NGO partnership.

There is a need for health awareness and the early detection particularly of cancer and breast cancer. Training of Medico Social Workers is needed. There are very few medico social workers, the diagnostic centres needs professional training and for technicians in laboratory technology.

Nursing aid is a very very important need for the people who are sick at home. These N.G.Os, if the Government gives a helping hand, will also train the nursing for the wellness clinics that women wish to run.

It is so important that even in agriculture areas, I have been there, many P.H.C.s need to have the women to work in these areas. There are people who are anemic and malnutritious and they need to have a lot of advise and a lot of team work in these areas is needed. There is a very grave need for poly clinic not only in our Metros and also in the PHCs. I am requesting the Government to please consider counseling centres for women in the PHCs. There are so many issues. I understand that GHMC and Metros are having night shelters for women for whom medical facilities and medical aid is to be provided by the trained women.

I understand that you are celebrating the Womens Day on 12th and I request you to see that wellness clinics in our entire State is to be taken up by the Government with the support of NGOs.

Thank you Sir.

MR. SPEAKER: I have an announcement on that. I will make it later.

శ్రీ పేర్ని వెంకట రామయ్య (మచిలీపట్నం): అధ్యక్షా, స్పెషల్ మెన్షన్‌లో మాట్లాడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇది ఫిషరీస్ శాఖకు సంబంధించింది. మత్స్య కార్మికులకు ప్రభుత్వం వేట నిషేధించిన రెండు మసాల కాలంలో కుటుంబానికి 20 కేజీల బియ్యం ఇచ్చే కార్యక్రమం ఉంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి 20 కేజీల బియ్యం ఇస్తున్నాము. ఈ మత్స్యకారులకు ఇచ్చే బియ్యాన్ని దాంట్లోనే సర్దుబాటు చేస్తున్నాం.

ఉ.11.40

రెండు మాసాల కాలం ఈ మత్స్య కార్మికుల జీవనానికి ఇబ్బందికర పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఆ పరిస్థితిని దృష్టిలో వుంచుకొని నేను మంత్రి గారిని కోరేది ఏమంటే రోజుకు 50 రూపాయల చొప్పున ఆ రెండు మాసాల కాలానికి అంటే 60 రోజులకు మొత్తం మూడు వేల రూపాయలు భృతిగా ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే వారి బడ్జెట్‌ను రు. 110 కోట్ల నుండి ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో ఈ సంవత్సరం 2012-13 బడ్జెట్‌లో రు.235 కోట్లకు దయతో పెంచటం జరిగింది. అటువంటి సౌలభ్యాన్ని కల్పించడానికి బడ్జెట్ కూడా పెరిగింది కాబట్టి రోజుకు 50 రూపాయల చొప్పున మత్స్యకారులకు 60 రోజుల కాలానికి భృతి క్రింద ఇవ్వమని, ఆ మొత్తాన్ని వాళ్ల బ్యాంకు అకౌంట్‌లో వేసే ఆలోచన చేయమని కోరుతున్నాను. అట్లాగే ఆయిల్ సబ్సిడీ విధానాన్ని అమలు చేయడంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. మంచి ఆఫీసర్లుంటే పరవా లేదు. కాని దురదృష్టవశాత్తూ ప్రజలకు సేవ చేయాలన్న మంచి ఆలోచనలు లేని ఆఫీసర్స్ వున్న చోట ఆయిల్ సబ్సిడీ ఇచ్చే విషయంలో చాలా పెద్దయెత్తున డబ్బులు డిమాండ్ చేసే పరిస్థితులున్నాయి. అట్లాగే దానికి సంబంధించి కూపన్లు అవీ సబ్మిట్ చేయటంలో ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏవైతే ఆయిల్ సబ్సిడీ కాంపోనెంట్స్ వస్తాయో గవర్నమెంట్ నిర్ణయించిన అలాంటి ఆఫ్కాబ్ బంకుల్లోనే కనీసం మన రాష్ట్రానికి సంబంధించిన షేర్స్ వరకైనా ఇమ్మీడియట్‌గా సబ్సిడీని వాళ్లకు అందించే ఆలోచన చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ రెండు విషయాల పట్ల మంత్రి గారు పాజిటివ్‌గా స్పందించి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

Mr. SPEAKER: You can send the special mentions here and I will forward them to the concerned Minister.

శ్రీ పి. విశ్వరూపుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సూచనను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని పాజిటివ్‌గానే స్పందించడం జరుగుతుంది.

## ప్రకటన

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు కామన్‌వెల్త్ దినోత్సవ నిర్వహణ గురించి

MR. SPEAKER: I am to announce to the House that the Andhra Pradesh Legislature and the Andhra Pradesh Branch of Commonwealth Parliamentary Association is organizing International Women's Day and Commonwealth Day on 12th of March, 2012. A workshop on the role of Women in Parliamentary Democracy and Cultural Integration is being organized in the Central Hall of the Assembly Hall of Assembly Building on that day.

May I request all the Hon'ble Members to please participate in the programme as large number of young students from Hyderabad also are going to be invited specially for this occasion.

Tea Break for 15 minutes.

(Then the House at 11-42 a.m. adjourned for 15 minutes for TEA)

మ. 12.10

## (THE HOUSE REASSEMBLED AT 12-17 PM WITH HON'BLE DEPUTY SPEAKERK IN THE CHAIR)

* * *

## లఘుచర్చ

## రాష్ట్రంలోని విద్యుత్తు సరఫరా పరిస్థితిపై లఘుచర్చ

MR. DEPUTY SPEAKER: Now, Short Discussion on Power Supply position. Sri Venkateswara Reddy Garu, kindly speak on the subject.

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి (సత్తెనపల్లి)ః ఈ రోజు రాష్ట్రంలో కరెంటు పరిస్థితి ఎలా ఉందో మనందరికీ తెలిసిందే. గతంలో జనరేషన్ విషయంలో ఆనాటి ప్రభుత్వం చేసిన అశ్రద్ధ వల్ల ఈనాటి పరిస్థితులు

ఏర్పడ్డాయని అర్థం చేసుకోవాలి. 2003కు ముందు 3.2 మెట్రిక్ టన్నులు సామర్థ్యం గల థర్మల్ ప్రాజెక్టును ఎ.పి. జెన్‌కోకు ఆ రోజు సెంట్రల్ గవర్నమెంట్ అలకేషన్ చేసింది. ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జెన్‌కోకు ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువ ఉత్పత్తి చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కువ అవసరాలున్నాయనే పరిస్థితులను గమనించి ఆ విధంగా చేయడం జరిగింది. 14.7 మిలియన్ టన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా ఈ రాష్ట్ర జెన్‌కోకు సప్లై చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో పవర్ జనరేషన్‌కు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చింది. జెన్‌కోలో పరిస్థితి మనకు తెలుసు. ఉత్పత్తి విషయంలో ఉన్న సమస్యలను గమనించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జెన్‌కోకు కోల్ మైన్స్ అలకేషన్ చేసే పరిస్థితి తీసుకోవడం జరిగింది. గతంలో జెన్‌కో మరియు సింగరేణి ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా కోల్ తీసుకోవడం జరిగింది తప్ప ఓన్‌గా మైన్స్ తీసుకునే ప్రయత్నం చేయలేదు. రాష్ట్రంలో ఈ రోజు గ్రామాలలో కరెంటు సమస్యలు రావడానికి కారణం గత ప్రభుత్వంలో చేసిన విధానాలేనని మనం గమనించాలి.

మ.12.20

అధ్యక్షా, ఆ విధంగా ఈ రోజు జెన్కోకి దాదాపుగా 45 మిలియన్ మెట్రిక్ టన్నుల కోల్‌ను తాడిచర్ల నుండి అలకేట్ చేయడం జరిగింది. ఒరిస్సా నుండి 450 మిలియన్ మెట్రిక్ టన్నుల కోల్‌ని ఈ జెన్కోకి అలకేట్ చేయడం జరిగింది. మధ్యప్రదేశ్ నుండి 150 మిలియన్ మెట్రిక్ టన్నుల కోల్‌ని తీసుకోవడం వల్ల, 650 మిలియన్ మెట్రిక్ టన్నుల కోల్‌ని జెన్కోకి రాష్ట్ర ప్రభుత్వం అలకేట్ చేయడం జరిగింది. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఉంది. గతంలో ఉన్న పరిస్థితికి భిన్నంగా ప్రైవేట్ సెక్టార్ నుండి కాకుండా జెన్కో ద్వారా ఉత్పత్తి చేస్తున్నారు.

డిమాండ్‌ని ఒకసారి చూడాలి అధ్యక్షా. గతంలో వాళ్లు అధికారంలో ఉన్న రోజులలో రోజుకు 130 మిలియన్ మెట్రిక్ టన్నులు అవసరం ఉండేది. కాని, ఈ రోజు దాదాపు 230 మిలియన్ మెట్రిక్ టన్నుల అవసరం పడుతోంది. గుజారాత్, కేరళ, రాజస్తాన్ తప్ప మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ముందు ఉందని గమనించాలి. రాష్ట్రంలో 6.2 పర్సెంట్ పవర్ సప్లై షార్టేజ్ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పర్ డేకి 275 మిలియన్ యూనిట్లు కావలసి ఉండగా తొమ్మిది శాతం షార్టేజ్ ఉంది. తమిళ నాడులో రోజుకు 255 మిలియన్ యూనిట్లు అవసరం ఉండగా, 190 M.U ఉంది, దాదాపు 25 శాతం తక్కువగా ఉంది. కర్నాటకలో 190 M.U కావలసి ఉండగా, 170 MU ఉంది, ఇరవై శాతం షార్టేజ్ ఉంది, యం.పిలో 170 MU రిక్వైర్‌మెంట్ ఉండగా, 137 MU ఉంది, ఇరవై శాతం తక్కువగా ఉంది. యు.పి ఎలక్షన్ రిజల్ట్స్ నిన్న వచ్చాయి. ఆ ప్రాంతంలో దాదాపు దాదాపు 232 మిలియన్ యూనిట్లు రోజుకు అవసరం ఉంది. ఆ ప్రాంతానికంటే మన రాష్ట్రానికి ఎక్కువ సప్లై చేయగలుగుతున్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు పవర్ సప్లైని అందిస్తున్నారు. జెన్కో, డిస్కమ్‌లు కష్టపడి పనిచేస్తున్నందున ఆ విధంగా మనకు పవర్

సప్లై వస్తుంది. వర్షపాతం తక్కువగా ఉన్నా విద్యుత్‌ను ఉత్పత్తి చేసి ప్రజలకు అందించగలుగుతున్నారు. బోర్ బావుల కింద ఎండిపోతున్న పంటలకు, రాష్ట్ర ప్రభుత్వం పర్చేస్ చేసి పవర్‌ను ఇచ్చే విధంగా ఆలోచిస్తుంది. సబ్‌స్టేషన్స్, లైన్స్, మిగిలిన పంపు సెట్ల విషయంలో, ఎంత అవసరం ఉందో అంత పవర్‌ను సప్లై చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్స్ వస్తే, ఎన్ని రోజులలో బాగుచేసేవారో మనకు తెలుసు. మహబూబ్‌నగర్ జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రైతులు ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్స్ లేవని ఎక్కడా లేదు. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌కి సరైన చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్స్ వస్తే, లోకల్‌గా ఉన్న ప్రజలు చెందాలు వేసుకొని రిపేర్స్ చేయించుకునేవారు. ఆ రోజులలో సప్లై అందేది కాదు. లోకల్‌గా ఉన్న రైస్ మిల్లర్స్ ఖర్చుపెట్టుకునే వారు. ఈనాడు అటువంటి పరిస్థితి లేదు. ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ ఇస్తున్నారు. రాష్ట్రంలో 7 సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల సమస్యలు తీరాయని గమనించాలి.

అధ్యక్షా, ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ను గమనించాలి. గతంలో 22.3 శాతం షార్టేజ్ ఉండేది. దానిని 15.93 శాతానికి తీసుకురావడం జరిగింది. అందువల్ల రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి మెరుగుపడింది. అందుకు ఆ డిపార్ట్‌మెంట్‌ని అభినందించాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్ విషయాన్ని చూడండి. 11.35 శాతం ఆ రోజు ఉండేది, ఇప్పుడు 6.67 శాతం ఉంది. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల, డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి ఆ స్టాఫ్ తీసుకున్న చర్యల వల్ల రాష్ట్రంలో కరెంట్ సమస్యలను సాధ్యమైనంత వరకూ తగ్గించడానికి ప్రయత్నం చేశారు. న్యూ కనెక్షన్స్ విషయాన్ని చూడండి. 77 లక్షల కనెక్షన్లను గతంలో ఇచ్చారు. ఈ రోజు 80.7 లక్షల కనెక్షన్లు ఇచ్చారు. ఈ రోజు రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో విద్యుత్‌ని వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని చిన్న చిన్న గుడిసెలలోని పేద వాళ్లు కూడా ఫ్యాన్ లేకుండా ఉండడం లేదు. గతంలో ఉన్న పరిస్థితికి భిన్నంగా విద్యుత్‌ని సప్లై చేసి రాష్ట్ర ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తుంది. రాష్ట్రంలో డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి చేస్తుంది. ఆ విధంగా ఆలోచిస్తే, గతంలో తీసుకున్న కోల్ బేస్డ్ ప్రాజెక్టులు, థర్మల్ ప్రాజెక్టుల అవసరాలను కాకుండా మిగిలిన అవసరాలను గమనించాలి. కోల్ బేస్డ్, హైడల్ బేస్డ్ ప్రాజెక్టులన్నీ కంప్లీట్ చేయడం జరిగింది. జూరాల వంటి ప్రాజెక్టులు తప్ప, పులిచింతల వంటి హైడెల్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. మినీ హైడల్ ప్రాజెక్టులకు సంబంధించి 104 m.w పవర్ సప్లై ఆల్‌రెడీ ఉత్పత్తిలో ఉంది. ఇంకా తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకొని మినీ హైడల్ ప్రాజెక్టులను కంప్లీట్ చేసే ప్రయత్నం చేస్తుంది. సోలార్ ఎనర్జీ, విండ్ పవర్‌ను మన రాష్ట్రంలో ఉత్పత్తి చేయవలసిన బాధ్యత ఉంది. వాటికి ప్రిఫరెన్స్ ఇవ్వాలి. కోల్ షార్టేజ్ ఉంది. విండ్ పవర్, సోలార్ ఎనర్జీ ద్వారా ఏ విధమైన పొల్యూషన్ లేకుండా పవర్ సప్లైని అందించవచ్చు. విండ్ పవర్‌కి సంబంధించి గతంలో ఎక్కువ వెలాసిటితో ఉండేది. టెక్నాలజీని ఉపయోగించుకొని, తక్కువ వెలాసిటీతో విండ్ పవర్ స్టేషన్స్‌ను స్టార్ట్ చేయగలిగితే, విండ్ పవర్ ద్వారా

కొంత ఉత్పత్తి చేసుకొని రాష్ట్రంలో డిమాండ్‌కి తగినట్లుగా మనం ఉపయోగించుకునే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను.

మ.12.30

సౌర విద్యుత్ అవసరాన్ని మనమందరం గమనించాలి. భారతదేశంలో బొగ్గు ద్వారా, గ్యాస్ ద్వారా రకరకాల ఇంధానాల ద్వారా విద్యుదుత్పత్తి చేయడం వల్ల భవిష్యత్తులో వాతావరణ కాలుష్యంతో బాటు ఇంధన కొరత ఏర్పడే ప్రమాదం ఉంది కాబట్టి సౌర విద్యుత్‌ను ప్రోత్సహించవలసిన అవసరముంది. మన రాష్ట్రంలో 82,500 మెగావాట్ల విద్యుత్ అవసరముంటే మన రాష్ట్రంలో ఉన్న భూమిలో కేవలం ఒక శాతం భూమిని సౌర విద్యుత్ కోసం ఉపయోగించగలిగితే సౌరవిద్యుత్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్క గృహానికి విద్యుత్ అందించే అవకాశం ఉంది కాబట్టి ఆ విధమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

సాంప్రదాయేతర పద్ధతుల్లో ఒక మెగావాట్ విద్యుదుత్పత్తికి సుమారు రూ.13 కోట్ల నుంచి రూ.14 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. కానీ అందులో వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించినట్లయితే కేవలం రూ.8 కోట్ల నుంచి రూ.9 కోట్లకు ఖర్చు తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు కాబట్టి ఆ విధమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించి రాబోయే రోజులో సౌర విద్యుత్‌ను ప్రోత్సహించవలసిన అవసరముంది. అదే విధంగా జల విద్యుత్, థర్మల్ విద్యుదుత్పత్తిని తగ్గించుకొని సౌర విద్యుదుత్పత్తిని ప్రోత్సహించవలసిన అవసరముంది. అందుకోసం తగిన రీతిలో చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సౌర విద్యుత్ గురించి మిగిలిన రాష్ట్రాలలో విచారిస్తే దాదాపు 5 రాష్ట్రాలు బిడ్డింగ్ ద్వారా యూనిట్ కాస్ట్ తక్కువ కోట్ చేసిన వారికి పనులు అప్పగించడం జరిగింది. అలాగే మన రాష్ట్రంలో కూడా ఆ విధమైన చర్యలు తీసుకొంటే సౌర విద్యుత్‌ను ప్రోత్సహించిన వారమవుతాం . రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది కాబట్టి సత్వరమే ప్రభుత్వం సౌర విద్యుదుత్పత్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

బయోమాస్, మునిపల్ సాలిడ్ వేస్ట్ నుంచి విద్యుదుత్పత్తి చేయడానికి చిన్న చిన్న యూనిట్లు పెట్టడానికి కొందరు ముందుకు వస్తున్నారు. ఇండస్ట్రియల్ బేస్డ్‌గా కొన్ని వచ్చాయి. వీటన్నింటిలో మునిసిపల్ వేస్ట్ కాలుష్య ప్రమాదం కాబట్టి జనరేషన్‌లో కొత్త టెక్నాలజీని ఉపయోగించి కాలుష్యం తగ్గేట్లు చూడాలని కోరుతున్నాను. సాలిడ్ వేస్ట్‌తోబాటు, ఇండస్ట్రియల్ బేస్డ్ ద్వారా ఈ విధమైన ప్లాంట్లను నెలకొల్పి పవర్ జనరేషన్ చేయాల్సిన అవసరాన్ని గుర్తించి ఆ విధమైన చర్యలు తీసుకొని విద్యుదుత్పత్తిని పెంచే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

మిత్రులు నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ సకల జనుల సమ్మె సమయంలో శ్రీశైలం జలాశయంలోని 72 టీఎంసీలను వినియోగించి జల విద్యుదుత్పత్తి చేయడం వలన ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కొరత ఏర్పడిందని అన్నారు. కానీ ఇక్కడ ఒక విషయం గమనించాలి. అపుడున్న పరిస్థితుల్లో శ్రీశైలంలోని విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి విద్యుదుత్పత్తి చేయడం వలన అక్కడ నుంచి విడుదలైన నీరు నాగార్జునసాగర్ జలాశయంలోకి వచ్చింది. నాగార్జున సాగర్ జలాశయం కొంతవరకు ఖాళీగా ఉండడం వలన ఆ నీటిని దిగువకు సముద్రంలోకి వదలలేదు. ఇరిగేషన్‌కే ఉపయోగించగలిగారు తప్ప 70 టి.ఎం.సి.ల నీరు వృథాగా సముద్రంలోకి పోలేదు. ఆరోజు 70 టి.ఎం.సి.ల నీరు శ్రీశైలంలోనే ఉండి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదని అన్నారు కానీ ఆ నీరు వృథాగా పోలేదు. సాగర్ ఆయకట్టుకు నీరందించడం జరిగింది. అపుడు రాష్ట్రంలో జరిగిన సకల జనుల సమ్మెకు అందరూ కారకులే. ఈ విధమైన సమస్యలు ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు నష్టం జరుగుతుంది తప్ప మేలు జరగదు. కొంత మంది రాజకీయ లబ్ధి కోసం చేసిన పనుల వలన రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎత్తిపోతల పథకాల గురించి, వాటికి అవసరవమైన మోటార్ల గురించి, విద్యుత్ గురించి నిన్న ఎవరో సభలో మాట్లాడారు. లిఫ్టులలో ఉపయోగించేందుకు కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన మోటార్లు వినియోగించినట్లయితే తక్కువ విద్యుత్‌తో పనిచేస్తాయి కాబట్టి కొంతవరకు విద్యుత్‌ను ఆదా చేయవచ్చు. ఆ విధంగా విద్యుత్ వినియోగం తగ్గించినవారమవుతాం. అదే విధంగా తక్కువ విద్యుత్‌తో ఎక్కువ కాంతినిచ్చే బల్బులను స్ట్రీట్ లైట్స్‌కు బిగించినట్లయితే విద్యుత్ వినియోగం తగ్గే అవకాశముందని తెలియజేస్తున్నాను. అటువంటి చర్యలు తీసుకొని విద్యుత్ వినియోగం తగ్గించినట్లయితే రాష్ట్ర ప్రజలకు మేలుచేసిన వారమవుతాం.

గతంలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికలకు ముందు ఒక మాట చెప్పారు. అప్పుడు దేవేందర్ గౌడ్ గారు కూడా ఆయన పక్కన ఉన్నారు. ఉచిత విద్యుత్ ఇవ్వడం వలన ఈ రాష్ట్రంలో రైతులకు మేలు చేయడం కాదు, విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని, రైతులు కరెంట్ తీగల మీద బట్టలు ఆరేసుకుంటారని పదే పదే చెప్పడం జరిగింది. ఆ తరవాత 5 సంవత్సరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ సరఫరా సక్రమంగా చేయడం లేదని మాట మార్చారు. మేం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సంస్కరణల వల్లే మీరు పవర్ సప్లై సక్రమంగా చేయగలిగారు తప్ప మీరు చేసేంది ఏమీ లేదని పదే పదే చెప్పడాన్ని, రాజకీయ లబ్ధి కోసం మీరు చేస్తున్న విధానాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఎందుకంటే ఉచిత విద్యుత్ అందిస్తే వ్యవస్థ మొత్తం కుప్పకూలుతుందని, నాశనమవుతుందని అన్న వ్యక్తులు సక్రమంగా అమలు జరుగుతున్నప్పుడు మరలా మాట మార్చి మేం తీసుకొన్న సంస్కరణల వల్ల జరిగిందనని పదే పదే చెప్పుకుంటున్నారు. తరవాత ఇంకో మాట మార్చారు. ఆ రోజున ఉచిత విద్యుత్

ఇచ్చి ఉంటే అధికారంలోకి వచ్చి ఉండేవారమని చెబుతున్నారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవమున్న చంద్రబాబు గారు ఒకసారి ఆలోచించాలి. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ ఎంత ఉంటుందని ఆలోచించి ఉచిత విద్యుత్ ప్రకటించి ఉంటే బాగుంటుంది. అవగాహన లేనివారు అలా మాట్లాడతారు గానీ, అంత అవగాహన ఉన్న వ్యక్తి ఆవిధమైన చర్యలు తీసుకొని ఉచిత విద్యుత్ ఇస్తే బాగుంటుందని చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు గారు చెప్పే మాటలు నమ్మరు.

రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో రకరకాల సమస్యలున్నాయి. ప్రస్తుతం విద్యుత్‌ను సక్రమంగా ఎలా అందించాలా అని సూచించే ప్రయత్నం చేయకుండా, ఏ విధమైన చర్యలు తీసుకొంటే రైతులకు, పరిశ్రమ వర్గాలకు ఉపయోగపడుతుందని చెప్పకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం మరలా అధికారంలోకి రావడం కోసం చేస్తున్న ప్రయత్నం తప్ప మరేమీ కాదు. రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. ప్రధానంగా ప్రధాన ప్రతిపక్షం ప్రజల పక్షాన మాట్లాడి, ప్రభుత్వం చేయవలసిన విధానాల గురించి సూచించాలి. అవన్నీ చేయకుండా కేవలం ప్రభుత్వాన్ని విమర్శించాలి కాబట్టి విమర్శిస్తామనే రీతిలో వ్యవహరించడం భావ్యం కాదు. జల విద్యుత్, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పూర్తి స్థాయిలో చేస్తున్నా రాష్ట్ర అవసరాలకు సరిపోవడం లేదు. మన రాష్ట్రంలో ఉన్న బొగ్గు నిల్వలు తరుగుతున్నాయి కాబట్టి రాబోయే కాలంలో విద్యుత్ అవసరం చాలా ఎక్కువగా ఉన్న విషయాన్ని దృ ష్టిలో పెట్టుకొని కోస్తా ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు శ్రీకాకుళం జిల్లా నుంచి నెల్లూరు జిల్లా వరకు స్థాపించే ప్రయత్నం చేస్తున్నందుకు మీరందరూ ప్రభుత్వాన్ని అభినందించాలి. ప్రధానంగా కోస్తా కారిడార్ ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు స్థాపిస్తున్నందుకు హర్షించాలి. ప్రధాన కారణమేమంటే విదేశాల నుంచి దిగుమతి చేసుకొన్న బొగ్గును రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు తరలించాలంటే రవాణా వ్యయం ఎక్కువవుతుంది కాబట్టి సముద్ర తీర ప్రాంతాలలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు స్థాపించడం జరిగింది. కాబట్టి తీర ప్రాంతంలోని విద్యుత్ కేంద్రాలకు మనమందరం చేయూతనివ్వాల్సిన అవసరముంది. కాలుష్యం పెరుగుతుందని, మత్స్యకారులకు ఇబ్బందులొస్తాయని మనం చెబుతున్నాం కానీ రాష్ట్రంలోని ప్రతి గృహానికి విద్యుత్ అందించాలి. మా ప్రాంతంలో విద్యుత్ కేంద్రాలు వద్దు అనే భావనను ప్రజల్లో చెరిపివేసే ప్రయత్నం చేయకుండా వారి మనసులను ఇంకా కలుషితం చేసే ప్రయత్నం ప్రస్తుతం జరుగుతున్నది. పార్టీలకు అతీతంగా మనం ప్రయత్నం చేయకపోతే భావితరాలు మనల్ని క్షమించరు.

మ.12.40

పొల్యూషన్ నిరోధానికి కావలసిన చర్యలు తీసుకుని ఫిషర్‌మెన్ ఎఫెక్ట్ కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాల్లో హైడల్ ప్రాజెక్టులను పెడుతున్నప్పుడు ముంపుకి గురైన గ్రామవాసులు అక్కడ ప్రాజెక్టులని పెట్టవద్దంటున్నారు. అలాగే థర్మల్ ప్లాంట్లు పెట్టేటప్పుడు పొల్యూషన్

ఏర్పడుతుందని అంటున్నారు. న్యూక్లియర్ ప్లాంట్లు ఆనాడు వచ్చినప్పుడు హెల్తుకి ప్రాబ్లమ్ ఉంటుందని ఆయా ప్రాంతాల వాళ్లు వద్దంటున్నారు. ప్లాంట్లన్నీ వద్దంటున్నా మనకందరికీ పవర్ సప్లై కావాలి. పవర్ సప్లై ఎక్కడ నుంచి వస్తుందని ఏ ఒక్క వ్యక్తి కూడా ఆలోచించకుండా రాజకీయ లబ్ధి కోసం మనం ప్రయత్నం చేసి ప్రజలందరికీ అన్యాయం చేసే విధానం సరియైంది కాదు. ప్రతిపక్షాలు ఈ రాష్ట్రంలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతూ ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందో తగు సలహాలు ఇవ్వడం ద్వారా ఈ రాష్ట్రంలో డిమాండ్‌కి తగ్గట్లుగా ఉత్పత్తి పెంచే విధంగా, రాష్ట్రంలో ప్రజలకి సక్రమంగా కరెంటుని అందించే విధంగా ఏ విధమైన సలహాలు ఇస్తే బాగుంటుందో ఆలోచించుకుని ఆ విధమైన సూచనలు ఇవ్వాలి. నిన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడిన దానిలో అలాంటి సూచనలేమీ చేయకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం ఈ చర్చను తీసుకు వచ్చి ప్రజలకు అన్యాయం జరిగిందని తెలియచేసే ఉద్దేశం తప్ప ఏ విధమైన సూచనలు గానీ, సలహాలు గానీ ఇవ్వకుండా రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఆపక్క ఉంటే ఒక మాట, ఈ పక్క ఉంటే మరొక మాటగా కాకుండా ఈ రాష్ట్రంలోని ప్రజలను, ఇక్కడున్న సభ్యులను నేను కోరేదేమంటే అందరం కలిసి ఈ రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులను స్థాపించడానికి సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ ఆ విధమైన ప్రయత్నాలు చేయకపోతే భవిష్యత్తు తరాలు మనల్ని క్షమించరని తెలియచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.కన్నబాబు (కాకినాడ-రూరల్)ః అధ్యక్షా, విద్యుత్ ఈరోజు నిత్యావసరం. రెండు రోజులు భోజనం లేకపోయినా ఉండగలుగుతాము గానీ ఈరోజు కరెంటు లేకపోతే ఉండలేని స్థితికి మనం చేరుకున్నాం. క్రమంగా ఎప్పుడైతే మన క్వాలిటీ ఆఫ్ లైఫ్ పెరుగుతుందో, ఎప్పుడైతే సౌకర్యాలు కావాలని కోరుకుంటున్నామో, అభివృద్ధి జరగాలని ఆశిస్తామో ఆ క్రమంలో మొట్టమొదటిగా భారం పడేది విద్యుత్ రంగం పైనే. అందుకనే విద్యుత్ రంగం చాలా సున్నితమైన రంగం. అంతే గాకుండా ఎప్పటికప్పుడు ప్లానింగ్ గానీ, మానిటరింగ్ గానీ కావలసిన రంగం. అది జరిగినప్పుడు మాత్రమే మనం భవిష్యత్తు విద్యుత్ అవసరాలు తీర్చే విధంగా ముందుకు వెళ్లగలుగుతాం. విద్యుత్ రంగాన్ని ప్రధానంగా ఒక్కొక్క ప్రభుత్వం ఒక్కొక్క దృష్టితో చూస్తుంది. ఒక ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సంస్కరణల దృష్టితో చూస్తే మరొక ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సంక్షేమం దృష్టితో చూస్తుంది. ఓవరాల్‌గా ఏ ప్రభుత్వం అయినా సరే ఈ రంగాన్ని ఈరోజు ఏ విధంగా ఉంది అనేది కాకుండా భవిష్యత్తు అవసరాలను ఏ విధంగా తీర్చగలుగుతామో కూడా చూడాలి.

మన రాష్ట్రంలో పరిస్థితి చూస్తే డిమాండ్‌కి, సప్లైకి మధ్య అంతరం బాగా పెరుగుతున్నది. గృహ వినియోగం పెరుగుతోంది. వ్యవసాయ వినియోగం పెరుగుతోంది. పారిశ్రామిక వినియోగం పెరుగుతోంది. మనం ఫోర్‌కాస్ట్ చేసిన దానికి మించి డిమాండ్ పెరుగుతోంది. అందుకే ఒక్కొక్కసారి ప్రభుత్వం చేతుల్లో

కూడా లేకుండా uninterrupted power supply ఇచ్చే పరిస్థితి లేకుండా కొన్ని సార్లు షెడ్యూల్‌కి భిన్నంగా విద్యుత్ కోతను విధించే పరిస్థితి వస్తున్నదని నేను భావిస్తున్నాను. ఈరోజు ఈ రాష్ట్రంలో సుమారు 2 కోట్ల 30 లక్షల మంది వినియోగదార్లున్నారు. గత నాలుగు, ఐదేళ్లల్లో చూస్తే దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న సుమారు 26 లక్షల కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అంతేకాకుండా గ్రామాల్లో కూడా క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఎప్పుడైతే పెరుగుతున్నదో గృ హోపకరణాలు టి.వి.లుగానీ ఇతర వస్తువులు గానీ పెరుగుతున్నాయి. వినియోగం పెరిగే కొద్దీ దాన్ని తట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కూడా కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం ఒక్కొక్కసారి విద్యుత్ కోతని విధించక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే విద్యుత్‌ని దాచుకోలేం. కేవలం ఒక్క సూత్రం మీదనే ఈ రంగం చాలా క్రిటికల్‌గా మారిపోయింది. అందుకే ఈ సమస్యని ఎప్పటికప్పుడు తీర్చాలంటే మంత్రదండాలు ఏమీ ఉండవు.

ఒకసారి మొత్తం పరిశీలిస్తే ఈరోజు సుమారు రోజుకి 285 మిలియన్ యూనిట్లకు డిమాండ్ చేరుకుంది. ఐదారేళ్ల క్రితం 185 మిలియన్ యూనిట్ల పీక్ డిమాండ్‌ని తీర్చగలిగితే ఒక రికార్డుగా భావించేవాళ్లం. అలాంటిది రెగ్యులర్‌గా 250 మిలియన్ యూనిట్లని సప్లై చేయవలసిన పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, నిన్న మొన్న కూడా సుమారుగా 250 మిలియన్ యూనిట్లు రోజుకి మనకు సప్లై చేస్తున్నారు. అంతకు ముందున్న ప్రభుత్వాలు గానీ, అంతకు ముందున్న పరిస్థితులు గానీ 130 నుంచి 135 మిలియన్ యూనిట్లు మాత్రమే యావరేజ్‌గా సప్లై చేసేవాళ్లు. అలాంటిది ఈరోజు కేవలం డొమెస్టిక్ కన్జంప్షన్ తీసుకుంటేనే 100 శాతం వినియోగం పెరిగింది. గతంతో పోలిస్తే మొత్తం మీద మన రాష్ట్రం యొక్క వినియోగం 14 శాతం పెరిగినట్లుగా లెక్కలు చెబుతున్నాయి. 2003-04కీ, ఇప్పటికీ పరిస్థితి చూడండి. 2003-04 లో సంవత్సరానికి 48,161 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ని మనం సప్లై చేయగలిగితే 2011-12లో 81,320 మిలియన్ యూనిట్లు ఇంచుమించుగా 90 శాతం అదనంగా మనం పవర్ సప్లై చేశాం. అయినప్పటికీ కూడా సుమారు 10, 15 శాతం డెఫిసిట్ కనిపిస్తున్నది. ఎప్పుడైతే డెఫిసిట్ కనిపించిందో ఇది ప్రధానంగా గ్రామాలపైనే భారం పడుతుందనే అపవాదు ప్రభుత్వం మీద ఉంది. అది నిజం కూడా. ఎక్కడైనా విద్యుత్ కొరత వస్తే ముందుగా గ్రామాల్లోనే విద్యుత్ సరఫరాని నిరోధిస్తున్నారు, నియంత్రిస్తున్నారు, దానివల్ల చాలా విమర్శలు వస్తున్నాయనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. ఈ రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులందరూ ఒక్కటే. ద్వితీయ శ్రేణి వినియోగదార్లు, మొదటి శ్రేణి వినియోగదార్లు ఉండరు. మనం గ్రామాల్లో ఉన్న గ్రామీణ వినియోగదార్లను ఒక విధంగానూ అర్బన్‌లో ఉన్న వినియోగదార్లను మరొక రకంగా చూసే విధానాలు ఈ రాష్ట్రంలో చాలా కాలం నుంచి అంటే దాదాపు 10, 15 సంవత్సరాల నుంచి మనం అదే విధానాన్ని పాటిస్తున్నాం. గ్రామాల్లో ఆరు నుంచి ఎనిమిది గంటలు, ఒక్కోసారి పది గంటలు విద్యుత్ కోత విధించిన రోజులున్నాయి. కానీ పట్టణాలకు వచ్చేసరికి అధికంగా విద్యుత్‌ని సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయాన్ని మసం దృష్టిలో

పెట్టుకోవాలి. ఎందుకు ప్రభుత్వం మీద విమర్శలు వస్తున్నాయంటే గ్రామాల్లో మనం విద్యుత్ సరఫరా పైన కొంత కాన్సంట్రేట్ చేయవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, మన రాష్ట్రంలో తలసరి వినియోగాన్ని చూస్తే 2003-04 సంవత్సరాన్ని తీసుకుంటే ఒక్కొక్కరి తలసరి వినియోగం 560 యూనిట్లుగా ఉంది. 2010-11 సంవత్సరానికి వచ్చే సరికి 952 యూనిట్లను వినియోగిస్తున్నాం. ఒక ఎకనమిక్ గ్రోత్ ఇండికేటర్‌గా మనం పవర్‌ని చూడవచ్చు. అలా చూసినప్పుడు అభివృద్ధి చాలా బ్రహ్మాండంగా సాగుతోంది అనే విషయం మనకు అర్థమవుతోంది. అయితే పవర్ సప్లైకి సంబంధించి ఏ విధంగా క్షేత్ర స్థాయిలో ఇంకా మెరుగ్గా అందించగలము అనే విషయంలో డెడికేటెడ్‌గా మనం పనిచేయడానికి మాత్రం ఖచ్చితంగా దీన్ని అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, ఈ పవర్ సప్లై ఒక్కసారిగా ఇంత క్రిటికల్‌గా ఎందుకు మారిందనే విషయాన్ని మనం ఒకసారి విశ్లేషించుకుంటే ఏదైతే జల విద్యుత్ (హైడల్ పవర్) ఉందో అది గత ఏడాదికీ, ఇప్పటికీ సుమారు వెయ్యి మిలియన్ యూనిట్లు తగ్గిపోయింది. వర్షాలు సకాలంలో పడకపోవడం, రిజర్వాయర్‌లో నీరు లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. మరొక వైపు చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యాల క్రింద గ్యాస్ ప్రాజెక్టులను స్థాపించే ఏర్పాటు చేశారు. అప్పట్లో పీపీఏల పైన విమర్శలు వచ్చినప్పటికీ కూడా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆయన గ్యాస్ ప్రాజెక్టులను స్థాపించారు. అయితే ఇవాళ గ్యాస్ ఎలకేషన్ మనకు ఉన్నప్పటికీ కూడా సప్లై లేకపోవడం వలన గ్యాస్‌కి సంబంధించిన ఉత్పత్తి కూడా తగ్గిపోయింది. మన రాష్ట్రంలో 2772 మెగావాట్ల సామర్థ్యం కలిగిన గ్యాస్ ప్రాజెక్టులుంటే కేవలం 1500 మెగావాట్లు మాత్రమే మనం ఉత్పత్తి చేయగలుగుతున్నాం.

మ.12.50

1272 మెగావాట్ల సామర్థ్యాన్ని మనం ఖాళీగా వుంచుతున్నాం. దీనికి ప్రధాన కారణమేమంటే ఈ గ్యాస్ ఎక్స్‌ప్లోరేషన్‌కు సంబంధించి న్యూ ఎక్స్‌ప్లోరేషన్ పాలసీని నేషనల్ లెవల్‌లో ప్రభుత్వం తీసుకువచ్చినప్పుడు, మనం మన రాష్ట్రం నుండి బిడ్డింగ్ చేయలేకపోయాం. మన రాష్ట్రం ఈ బిడ్డింగ్‌లో పాల్గొన లేదు. రిలయన్స్‌కి మొత్తం గ్యాస్‌కి సంబంధించిన నిక్షేపాలను తవ్వితీసే అవకాశం బిడ్డింగ్‌లో దొరికింది. చివరికి ఎక్కడో వున్న గుజరాత్ రాష్ట్రం కూడా బిడ్డింగ్‌లో పాల్గొని మన రాష్ట్రంలో వున్న గ్యాస్‌ని వాళ్లు పైప్‌లైన్ ద్వారా తరలించుకుని, వాళ్ల రాష్ట్రంలో వినియోగించుకుంటున్నా కూడా మనం ఇక్కడ వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల ఇవాళ ఈ గ్యాస్ ప్రాజెక్టు వున్నప్పటికీ కూడా, ముందుచూపుతో చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేసినా గ్యాస్ అలొకేషన్ ఉన్నప్పటికీ సప్లై లేని కారణంగా ఇవాళ మనం 1272 మెగావాట్లని ఖాళీగా పెట్టి వుంచుతున్నాము. నిజంగా ఆ 1272 మెగావాట్ల విద్యుత్ మనకు వుండివుంటే ఇవాళ ఈ రాష్ట్రం సర్ప్లస్ స్టేట్‌గా వుండేది. గుజరాత్ ఏవిధంగా

అయితే బిడ్డింగ్‌లో పాల్గొని వాళ్ల రాష్ట్రానికి గ్యాస్ తీసుకువెళ్లిందో, ఆ విధంగా మన రాష్ట్రానికి కూడా గ్యాస్ నిక్షేపాలు వచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేసి వుంటే బాగుండేది. ఆ విధంగా చేయకపోవడం వల్ల దాని ప్రభావం ఈ రోజు మన మీద పడుతోంది.

అధ్యక్షా, ఈ గ్యాస్‌కు సంబంధించి ఈ మధ్య కాలంలో మన జెన్కో గాని, ఏపీఐఐసీ గాని ఒక జాయింట్ వెంచర్‌లో ఒక ప్రాజెక్టుని ఏర్పాటు చేసి ఇప్పుడు ఒఎన్‌జీసీని ఒక స్ట్రాటజిక్ పార్టనర్‌గా పెట్టుకుని ముందుకు వెళుతోంది. నిజంగా అది గనుక సక్సెస్ అయితే మనకున్న గ్యాస్ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే పరిస్థితి వస్తుందని నేను భావిస్తున్నాను. మనం ప్రధానంగా ఇవాళ చూసుకుంటే మన డిమాండులో మేజర్ పార్ట్‌ని ఏపీ జెన్కో నుండే తీసుకుంటున్నాము. ఎప్పుడైనా సరే ప్రైవేటు వాళ్ల మీద ఆధారపడటమో, లేకపోతే వేరే వాళ్ల మీద ఆధారపడటమో కాదు. ఖచ్చితంగా మనం మన కాళ్ల మీద నిలబడాలంటే ప్రభుత్వానికి సొంత ఉత్పత్తి వుండాలనేది ఇవాళ మనకి ఒక అనుభవపూర్వకంగా కనిపిస్తోంది.

1995 నుండి 2004 మధ్యలో 9 సంవత్సరాల్లో జెన్కోలో ఒక్క యూనిట్ గాని, ఒక్క మెగావాట్ గాని అదనంగా సామర్థ్యాన్ని మనం పెంచుకునే ప్రయత్నం చేయలేదు. 2004 నుండి ఈ రోజు వరకు సుమారు 2500 నుండి 2800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని మనం పెంచుకోగలిగాం. 2017 నాటికి మరో 4000 మెగావాట్లకు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఈ సందర్భంగా నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేదేమంటే జెన్కోని బలోపేతం చేయాలి. జెన్కోని బలోపేతం చేయకుండా, మన సొంత ఉత్పత్తి సంస్థలను గాలికి వదిలేసి ప్రైవేటు సంస్థల వైపు మొగ్గు చూపితే ఇదే విధంగా వుంటుంది. ఎందుకంటే ప్రైవేటు సంస్థల వైపు మొగ్గు చూపి మనం గ్యాస్ ప్రాజెక్టులు పెట్టాం గాని, ఆ రోజే గ్యాస్ ప్రాజెక్టులతోబాటు, బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాలను కూడా స్థాపించి వుంటే, జెన్కో సామర్థ్యాన్ని పెంచి వుంటే బాగుండేది. ఇవాళ అది లేకపోవడమనే లోటు చాలా స్పష్టంగా కనిపిస్తోందని నేను తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇప్పుడు కూడా మించిపోయిందేమీ లేదు. ఎందుకంటే విద్యుత్ వినియోగమనేది భారీగా పెరుగుతూనే వుంటుంది తప్ప, తగ్గే ప్రసక్తే లేదు. ఇప్పటికే పారిశ్రామిక అవసరాల కోసం గాని, గృహావసరాల కోసం గాని డిమాండు పెరుగుతూనే వుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని జెన్కోని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

సింగరేణి వారు కూడా సొంతంగా 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక రూపొందించుకున్నారని వింటున్నాం. దాన్లో కూడా కంప్లీట్‌గా డెడికేటెడ్‌గా ఆ పవర్ అంతా మన రాష్ట్రానికే వచ్చే విధంగా చూడాలని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని

కోరుతున్నాను. జెన్కోకి బొగ్గుకి సంబంధించిన సొంత బ్లాక్స్ కేటాయించడం కూడా చాలా మంచి విషయం. ఈ ప్రయత్నాన్ని చేస్తున్న, చొరవని తీసుకున్న ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. జెన్కో కేవలం మన రాష్ట్రంలోని సింగరేణిలో మాత్రమే కాకుండా, ఇటు ఒరిస్సాలోని తాడిచెర్లలో గాని, మధ్యప్రదేశ్‌లోని సిలివేరిలో గాని బొగ్గు గనులను టైఅప్ చేసి భవిష్యత్ అవసరాల కోసం ముందుచూపుతో వెళుతున్నాం. అందుకే మన ముందు కనిపిస్తున్న విద్యుత్ కొరత అనే ఈ సవాలును ఎదుర్కోవాలంటే, మన ముందు కనిపిస్తున్న ఒక పరిష్కార మార్గం మన ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉత్పత్తిని పెంచుకోవడమనేది నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా ఒక విషయాన్ని మాత్రం చాలా ఖచ్చితంగా మనం డిస్కస్ చేయాలి. అదేమంటే ఈ రాష్ట్రంలో మర్చంచ్ పవర్ ప్లాంట్స్ ఇబ్బడిముబ్బడిగా చాలా పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్నాయి. అంటే విద్యుత్ విధానాల్లో ఎంత దారుణమైన విధానాలు ఈ దేశంలో వస్తున్నాయనే దానికి ఇదొక ఉదాహరణ. మన వనరులు వాడుకుంటారు, మన నీళ్లు వాడుకుంటారు, మన భూములు వాడుకుంటారు. మన ప్రభుత్వం మాత్రం క్యూలో వెళ్లి విద్యుత్‌ని బిడ్డింగ్ ద్వారా వాళ్ల నుండి కొనుక్కునే విధానాన్ని మనం కేంద్ర ప్రభుత్వం గాని, అక్కడున్న పవర్ హై లైవల్ కమిటీ ఏదైతే వుందో అది దీన్ని ఏర్పాటు చేసింది. ఆ ప్రకారం మనం కూడా బిడ్డింగ్‌లో క్యూలో వెళ్లి వాళ్ల దగ్గర విద్యుత్ కొనుక్కోవాల్సి రావడమనేది అన్యాయం. మన వనరులిచ్చి, మన భూములిచ్చి, మన నీళ్లిచ్చి, మనం అన్నీ సమకూర్చి ఈ రోజు మనం వాళ్ల దగ్గర క్యూలో నిల్చోవాల్సిన అవసరం లేదు. నేను ఈ మధ్యనే అధ్యయనం చేస్తే, పక్కనే వున్న ఒరిస్సాలో ఈ మర్చంట్ పవర్ ప్లాంట్ విధానంలో మర్చంట్ పవర్ ప్లాంట్స్ అక్కడ వస్తున్నప్పటికీ, వాళ్లు ఏవైతే వనరులు సమకూరుస్తున్నారో దాని కోసం వాళ్లు ప్రభుత్వ ఉత్పత్తి ధరతో సమానంగా వాళ్లకి విద్యుత్ ఇచ్చే విధంగా ఒప్పందాలు చేసుకునే క్రమంలో ఉందని నేను అర్థం చేసుకున్నాను. దయచేసి, వాటన్నింటినీ కూడా మనం ఒకసారి అధ్యయనం చేయాల్సిన అవసరముంది.

ఇటు శ్రీకాకుళం నుండి కృష్ణపట్నం వరకు సుమారు 13,000 మెగావాట్ల ప్రైవేట్ విద్యుత్ కేంద్రాలు, మర్చంట్ పవర్ ప్లాంట్స్ వస్తున్నాయి. మనం ఈ ప్లాంట్స్‌లో కనీసం 50 శాతం విద్యుత్ అయినాసరే, ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తి ధరకుగాని తీసుకోగలిగితే చాలా మేలు జరుగుతుంది. ఈ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా భవిష్యత్తులో మనం ఉండగలుగుతామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం కొంత చొరవ చూపాల్సిన అవసరముంది. ఈ మధ్య కాలంలోనే హిందూజా పవర్ ప్రాజెక్టుకి సంబంధించి అధ్యయనం చేసినప్పుడు, హిందూజాలో అది కూడా మర్చంట్ పవర్ ప్లాంట్‌గా వస్తోంది. దాన్ని కూడా మనం బిడ్డింగ్‌లో కొనుగోలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. విశాఖపట్నం లాంటి అత్యంత విలువైన ప్రాంతంలో భూముల ధరలు అత్యధికంగా వున్న చోట్ల కూడా మనం పెద్ద ఎత్తున భూములు కేటాయించి,

వారికి అన్ని వనరులు సమకూర్చినప్పుడు ఖచ్చితంగా వారు మనకి పక్కనే వున్న ఎన్టీపీసీ ధరకి గాని, లేకపోతే ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ జెన్కో ఉత్పత్తి ధరకు గాని ఆ విద్యుత్ కేటాయించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరముందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతమున్న విద్యుత్ కొరత అనే సమస్యని మనం ఎదుర్కోవాలంటే కొన్ని మార్గాలున్నాయి. ప్రభుత్వం విద్యుత్ కొనడంతోబాటు, కేంద్ర ప్రభుత్వం నుండి మనకు రావాల్సిన వాటాను కూడా పొందాల్సిన అవసరముంది. ఆ విధంగా ఆ దిశగా ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరముంది. అన్ ఎలొకేటెడ్ పవర్ ఏదైతే వుందో, దాన్నుంచి కూడా మన షేర్ని మనం పొందాలి. ఈ ప్రయత్నంలో ప్రభుత్వం ఈ మధ్యనే తీసుకున్న ఒక స్టెప్ ఏదైతే వుందో, మనకి కాకుండా అన్ ఎలొకేటెడ్ పవర్ నుండి పక్కనే వున్న తమిళనాడుకి కేటాయింపులు జరిగాయన్న ఉద్దేశంతో హైకోర్టుకు వెళ్లి మన ప్రభుత్వం మనకు రావాల్సిన కొంత విద్యుత్ సరఫరాని పొందగలిగాము. అంత మంచి చొరవ తీసుకుని, మన రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే పోరాటమైనా చేస్తామనే ఒక సూచనని ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు అందరికీ తెలిసే విధంగా ఒక నిర్ణయం తీసుకున్నారు. దానికి నేను వారిని పూర్తిగా అభినందిస్తున్నాను. ఎవరూ కూడా ఆ విధంగా చేయలేరు.

శ్రీ ఎం.లింగారెడ్డిః మన రాష్ట్రానికి సంబంధించిన మంత్రిని కేంద్రంలో పెట్టుకుని మీరు కోర్టుకు పోయారండీ?

శ్రీ కె. కన్నబాబుః బహుశా లింగారెడ్డి గారికి పెద్దగా అవగాహన లేనట్లుంది. కొంచెం అవగాహన లేదు. కూర్చోండి.. కూర్చోండి... గ్యాస్ ప్రాజెక్ట్.. గ్యాస్ ప్రాజెక్ట్ అని గ్యాస్లాగా అలా మాట్లాడితే ఎట్లా? ఉన్న పాయింట్ మాట్లాడాలి. విషయం మాట్లాడాలి.

శ్రీ ఎం. లింగారెడ్డిః చంద్రబాబు నాయుడి గారి చేతుల్లో వుండేది చేస్తారు. మీ చేతుల్లో వుండేది మాత్రం చేయరు.

శ్రీ కె. కన్నబాబుః సార్, తెలుగుదేశం సభ్యులు ఎప్పుడూ ఎందుకు రెచ్చగొడతారంటే వాళ్లు రెచ్చగొట్టినప్పుడు వాళ్ల నాయకుడిని మనమేదన్నా అంటే వాళ్లకు అదొక ఆనందం. అందుకే రెచ్చగొడుతుంటారు. వాళ్లు అలా రెచ్చగొట్టారనుకోండి వాళ్ల చంద్రబాబు నాయుడి గారిని విమర్శిస్తే, వాళ్లు లోపల లోపల ఆనందపడుతుంటారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః స్పీకర్ సార్...

శ్రీ కె.కన్నబాబుః ఏంటి సార్ ఇది? నేను మాట్లాడుతుంటే అనవసరంగా ఇంటరప్ట్ చేస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః కన్నబాబు గారూ... మీరు మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః స్పీకర్ సార్... ఆయన గురించి ఆయన ఎక్కువ ఊహించుకుంటే ఎట్లా? ముందు ఆయన సంగతి చూసుకోమనండి. చంద్రబాబు నాయుడు గారి గురించి ఎందుకు మాట్లాడతారు?

శ్రీ కె. కన్నబాబుః నరేంద్ర గారూ... మీరు ఆగండి. ఆయన లాగా మీరెందుకు మాట్లాడతారు. ప్లీజ్..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః కన్నబాబు గారూ... మీరు మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః ఆయన మాట్లాడేదేదో మాట్లాడమనండి. చంద్రబాబు నాయుడి గురించి ఎందుకు? మేం కూడా వారి జాతకాలు మాట్లాడతాము. ముఖ్యమంత్రి గారికి ఆయన (కన్నబాబు) దత్తపుత్రుడు అయ్యాడు సార్.

శ్రీ కె. కన్నబాబుః సార్, నేను మీ నాయకుడి గురించి ఏమీ అనలేదు. అనవసరంగా మీరే ముందు తయారౌతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః దయచేసి ఛైర్‌ని అడ్రస్ చేస్తూ మాట్లాడండి.

శ్రీ కె. కన్నబాబుః అధ్యక్షా, ఈ ట్రాన్స్‌మిషన్‌కు సంబంధించినంత వరకు కేంద్రం నుండి విద్యుత్‌ని పొందడంతోబాటు మనం నేషనల్ గ్రిడ్‌కి అంటే నేషనల్ కారిడార్‌కి మనం అనుసంధానం అవ్వవలసిన పరిస్థితి వుంది. నేషనల్ కారిడార్‌కు మనం అనుసంధానం కాకపోవడం వల్ల ఒక్కొక్కసారి దూర ప్రాంతాల నుండి విద్యుత్‌ను కొని తీసుకురావడం కష్టమవుతున్న పరిస్థితి వుంది కాబట్టి, ఈ టెక్నికల్ అంశాలను పరిశీలించి అవసరమైతే దానికి ఏదన్నా కమిటీని నియమించి, టెక్నికల్‌గా దానికి సంబంధించి ఎంత త్వరగా, ఎంత వేగంగా మనం నేషనల్ కారిడార్‌కి, ఆ నేషనల్ గ్రిడ్‌కి అనుసంధానం కాగలుగుతామనేది చూడాలని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాను.

మ.1.00

అధ్యక్షా, 2012 ఈ సంవత్సరం ఫిబ్రవరి – మే నెలల మధ్య సుమారు 1280 మెగావాట్ల విద్యుత్తును కొనాలనే ఒక ప్రణాళికను ప్రభుత్వం రూపొందించింది. ఈ ప్రణాళికలో చాలా క్రిటికల్ మంత్స్ అంటే మార్చి, ఏప్రిల్. ఎందుకంటే, రబీ సీజన్ అయ్యేటప్పటికీ ఏప్రిల్ ఎండ్ అవుతుంది. ఏప్రిల్ ఎండ్‌కి విద్యుత్ వినియోగం తగ్గిపోతే, గృహ వినియోగానికి కొంత వరకు ఆ విద్యుత్తును మనం వినియోగించుకోగలుగుతాం. కాబట్టి, నా సూచన ఏమంటే, సాధ్యమైనంత కరెంటును మీరు ఈ నెల ఏప్రిల్ నెలలో కొనగలిగితే, ఇటు పరీక్షలకు సంబంధించిన గృహ అవసరాలకు, వ్యవసాయ అవసరాలకు కూడా పనికొస్తుందని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

దీనితోపాటు నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలను కూడా తమరి ద్వారా చేస్తున్నాను. క్వాలిటీ ఆఫ్ పవర్‌కి సంబంధించి మనం సిస్టాన్ని ఇంప్రూవ్ చేస్తున్నాము. అయితే క్షేత్ర స్థాయిలో మ్యాన్ పవర్ క్వాలిటీ ఇంప్రూవ్ కావాల్సిన అవసరం కనిపిస్తుంది. మ్యాన్ పవర్ షార్ట్‌జ్‌తోపాటు మ్యాన్ పవర్ క్వాలిటీ కూడా కావాలి. నేను నిన్ననే ఉన్నతాధికారులతో ఒక సందర్భంలో మాట్లాడుతున్నప్పుడు కూడా చెప్పడం జరిగింది. కనీసం వేసవిలో, ఈ మూడు నాలుగు నెలల కరెంటు సరఫరాకు సంబంధించి చాలా క్రిటికల్ మంత్స్, డిస్కమ్ సిఎండీ స్థాయిలో ఉన్న ఒక అధికారి ఒక జిల్లాను రెవ్యూ చేశారా? అని అడుగుతున్నాను. పరిస్థితులు ఏమి ఉన్నాయి? ఎక్కడెక్కడ లోపాలున్నాయి? ఏమి చేయాలి? అని డిస్కం సిఎండీ స్థాయిలో ఒక్క జిల్లానైనా రెవ్యూ చేశారా? ఎందుకు చేయడం లేదు? ఆ విధంగా రెవ్యూ చేసినప్పుడు ఆ ప్రణాళికను సిద్ధం చేసుకునే అవకాశం ఉంటుంది. అది చేయకపోవడం పొరపాటని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఎందుకంటే, కేవలం కరెంట్ సరఫరాకు సంబంధించిన సమస్యలే కాదు, వినియోగదారులకు సంబంధించిన చాలా సమస్యల గురించి ఎడ్రస్ చేసే విషయంలో కూడా అలక్ష్యం ఉందని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ ఫీల్డ్ లెవల్ ఇన్స్‌పెక్షన్‌కి సంబంధించిన ఇంప్రూవ్‌మెంట్ మీద కూడా దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే లైన్‌మెన్‌లు అందుబాటులో లేకపోవడం, గ్రామాల్లో ఉండకపోవడం దీని వలన కూడా సమస్యలు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. ప్రధానంగా జవాబుదారితనం ఉండాలి. మనకు సిటిజన్ చార్టర్ ఉంది. ఏ సమయానికి ఏ విధమైన సేవలు అందించాలి, అందించలేకపోతే వినియోగదారులకు డబ్బులు తిరిగి చెల్లించాలని ' 2003 ఎలక్రిసిటీ యాక్ట్ ' ద్వారా మనకు తెలుస్తుంది. ఆ ప్రకారం, అవసరమైతే సిటిజన్ చార్టర్‌ని అలౌ చేసి, దానిని కఠినంగా అమలు చేసినప్పుడు వినియోగదారులకు మెరుగైన సేవలను అందించగలుగుతామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మొన్న కూడా చూశాం. చిన్న పరిశ్రమదారులందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రీయల్ పాలసీ ఒకటి కావాలి. విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇండస్ట్రీయల్ పాలసీ లేకపోతే మనం క్రెడిబిలిటీని పెంచుకోలేము. నిజానికి ఇంటరప్షన్స్‌తో వారు నష్టపోకూడదు అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒక విధానం తీసుకున్నప్పటికీ, దాంట్లో వాళ్లు అసహనానికి లేక అసౌకర్యానికి గురయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి.

అందుకే చిన్న పరిశ్రమలకు, పరిశ్రమలకు విద్యుత్తును సరఫరా చేయడం కోసం ఒక పాలసీ కావాలని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అంతేకాదు, మనం హైదరాబాదు వస్తే ఇక్కడున్న షాపింగ్ మాల్స్, లేదంటే పెద్ద పెద్ద హోర్డింగ్స్ చాలా ధగధగలాడటం, బ్రహ్మాండంగా వెలిగిపోవడం చూస్తుంటాం. ఈ క్రిటికల్ మంత్స్‌లో విద్యుత్ కొరత ఉన్న సమయంలో వాటన్నింటినీ నియంత్రించి కొంత వరకు విద్యుత్ ఆడిట్ చేసి, ఆ విద్యుత్‌ను అవసరమైన ప్రాంతాలకు సరఫరా చేసే విధంగా ఎందుకు ప్లాన్ చేసుకోలేకపోతున్నాం? ఒక ప్రాంతం
ధగధగలాడుతుంది, మరొ ప్రాంతంలో కొంత అసౌకర్యం ఉంది. ఆ సమతుల్యత లేని పరిస్థితి వస్తుందనేది కూడా మనం గుర్తించాలి. ప్రధానంగా నేను తమరి ద్వారా తెలియజేసే సూచన ఏమంటే, ఈ సీజన్లో అనవసరమైన వాటికి విద్యుత్‌ను వినియోగించకుండా, అవసరమైన రంగాలకు ప్రాధాన్యతనిచ్చి విద్యుత్‌ను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోగలుగుతామేమో చూడాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఇంతకు ముందు కూడా ' విద్యుత్ పొదుపు విధానం ' ఒకటి ఈ రాష్ట్రానికి ఉండాలని చాలా కాలం ప్రయత్నం చేశారు. అంటే సిఎఫ్ఎల్ బల్బులు ఇవ్వడం, దాని మీద ప్రచారాన్ని ముమ్మరం చేయడం, వీధి దీపాల వంటి వాటి నిర్వహణ, విద్యుత్‌ను పొదుపు చేసే కొన్ని పరికరాలను వినియోగించడంలో ఒక విధానాన్ని తీసుకురావాలని భావించారు. ఆ విధానం ఈ రోజు వరకు అమలులోకి రాలేదు. దీని పైన ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నాను. విద్యుత్ సరఫరా అనేది నిరంతర ప్రక్రియ, ఈ ప్రక్రియలో ఒక్కొక్కసారి ప్రభుత్వం ఎంత మెరుగుగా సరఫరా చేసినప్పటికీ ప్రజల నుంచి విమర్శలు వస్తున్న విషయాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో కొన్ని సమస్యలు రాకుండా చూసే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కోరుతున్నాను.

మరొక విషయమేమంటే, గ్రామాల్లో మంచి నీటి సరఫరా విషయంలో ఏదైతే ఓవర్ హెడ్ ట్యాంక్స్ ఉంటున్నాయో, వాటికి నీటిని సప్లై చేయడానికి ఒక్కొక్కసారి సరైనంత కరెంటు ఉండటం లేదనే విమర్శ ఒకటి ఉంది. దాని వల్ల గ్రామాల్లో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నేను ఏమి

సూచిస్తున్నానంటే ఒక సమయం పెట్టి ఆ సమయంలో ఆ ఫీడర్లకు ఖచ్చితంగా నీళ్లు ఇచ్చే విధంగా చూడటం, లేదంటే అక్కడ ఉన్న మోటర్ల కెపాసిటిని త్రీ ఫేజ్ నుంచి సింగిల్ ఫేజ్‌కి మార్పించడం వంటి కార్యక్రమాలను చేయాలి. దాని కోసం అక్కడున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు విద్యుత్ శాఖ అధికారులకు మధ్య ఒక సమన్వయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ కె.కన్నబాబు ః అధ్యక్షా ముగిస్తున్నాను. గ్రామాల్లో ఫీడర్స్‌కి సంబంధించి కొంత వరకు అన్ షెడ్యూల్డుగా చేస్తున్న మాట వాస్తవం అయినప్పటికీ ఇంకా దానిని సిస్టమైజ్ చేయాలి. షెడ్యూల్స్‌ను ప్రకటించే విషయంలో కొంత అలక్ష్యం ఏర్పడుతుంది దానిని కూడా మీరు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ, విద్యుత్ అనేది నిరంతరమైన కార్యక్రమం గనుక, దీనిని ఇంకా మెరుగుగా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీమతి వంగా గీత విశ్వనాద్ మరియు శ్రీ ఎం.లింగారెడ్డి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరారు)

శ్రీ కె.సాంబశివరావు (కొత్తగూడెం)ః అధ్యక్షా, విద్యుత్ రంగానికి సంబంధించి ఒక మంచి డిబేట్ జరిగితే, ఈ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరంగా ఉంటుందని మనందరం భావిస్తున్నాం. అయితే నిన్న మన మంత్రి గారు ప్రకటన చేసినప్పుడు మాట్లాడిన విధానంగానీ, ముఖ్యమంత్రి గారి ఇంటర్‌వెన్షన్స్‌లో గానీ ఎందుకో వారు భయపడుతున్నట్లుగా అనిపిస్తుంది. వాస్తవంగా వారు వ్యక్తిగతంగా ఏమి తప్పు చేయలేదు. ముఖ్యమంత్రి గారు తప్పు చేశారని నేను అనను, మంత్రి గారు తప్పు చేశారని నేను అనను. కానీ ఎందుకు భయపడుతున్నారు? జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని, ధైర్యంగా వాటిని స్వీకరించి ఈ రాష్ట్రంలో ఈ విద్యుత్ సంక్షోభం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావన చేసి, దాని పరిష్కార మార్గాలను వారు సూచిస్తూ, ప్రతిపక్షాల నుంచి కూడా తగు సలహాలను తీసుకుంటే ఈ డిబేట్ ఎంతో పారదర్శకంగా ఉండేది, ఈ రాష్ట్రానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉండేది. కానీ జరుగుతున్న పరిస్థితి ఏమంటే, తెలుగుదేశం పార్టీ వారు గతంలోని విషయాలను గురించి వారు ప్రస్తావన చేస్తే, దాని పైన కౌంటర్ ఎటాక్‌లాగా వీరు ప్రస్తావన చేయడం, తద్వారా అసల సమస్యను ప్రక్కదారి పట్టించి, అసలు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావన చేయకుండా, తద్వారా అంతా సవ్యంగా సజావుగా జరుగుతున్న ఫీలింగుని కల్పించడానికి వారు ప్రయత్నం చేస్తున్నట్లు నేను భావిస్తున్నాను. నేను మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు గుండె మీద చెయ్యేసుకొని చెప్పండి సార్. మీ ద్వారానే అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఏ సమస్యలు లేవా? ఉంటే ఎందుకు ప్రస్తావన చేయలేదు? ఈ రోజు

నిన్నగాక మొన్న పరిశ్రమల సమాఖ్య వారు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను మొదలుపెట్టారు. కనీస ప్రస్తావన ఇందులో లేదు.

మ.1.10

అదే విధంగా రాష్ట్రంలో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల వివరాలు మీరు తీసుకుంటే విద్యుత్‌కు సంబంధించిన పంప్‌సెట్లు ఉపయోగించే రైతాంగంలో ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని మనకు వార్తల ద్వారా అర్థమవుతున్నది. నేను వీటి వివరాలలోనికి వెళ్లను, సంబంధిత పేర్లు కూడా నా దగ్గరున్నాయి. మీరిచ్చే ఉచిత విద్యుత్ వారి ప్రాణాలను తీయకుండా బ్రతికించడం లేదని మీ దృష్టికి తీ సుకొస్తున్నాను. ఆ ప్రస్తావన కూడా లేదు. అలాగే రోజుకు ఎంత నష్టం వస్తుందనే ప్రస్తావన కూడా లేదు.

లక్షలాది మంది విద్యార్థులు ఏ రోజైనా సరే ప్రశాంతంగా రేపటి పరీక్షకు మేం చదువుకోగల్గుతామనే ఆత్మ విశ్వాసంతో చదువుకోగలిగే పరిస్థితి రాష్ట్రంలో లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని లేదంటే వారు ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులను తిట్టుకోకుండా ఉండే రోజు ఒక్క రోజు కూడా లేదు. ఇరవై నాలుగు గంటలూ కరెంటు కావాలని అందరు కోరుకుంటుంటే కనీసం రోజులో పది గంటలు కూడా కరెంటు సరఫరా చెయ్యలేని అసమర్థ ప్రభుత్వంగా ఉన్నదని చెప్పడానికి నేను విచారాన్ని తెలియజేస్తున్నాను.

నేను వ్యక్తిగతంగా ఎవ్వరినీ విమర్శించడానికి సిద్ధంగా లేను. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనకు సంబంధం లేకపోయినా గడచిన పది సంవత్సరాల కాలంలో ఇంత విద్యుత్ సంక్షోభం ఎప్పుడూ లేదు, 1995సంవత్సరానికి ముందు ఉండేది. 1995 సంవత్సరం తర్వాత తిరిగి ఇప్పుడే ఇంతటి విద్యుత్ సంక్షోభమున్నది. దాని ఫలితం పాపం ఆయన మీద పోతున్నది. రాష్ట్రంలో ఎందుకు ఈ రకమైన సంక్షోభమున్నదని ఎవరైనా ప్రతిపక్షాలు అడిగితే లేదంటే ప్రజలు అడిగితే దానికి మీరు చెప్పే సమాధానమేమిటంటే అంతా బాగానే ఉంది. లేదంటే అంతా బాగున్నా ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం వలన ఈ రకమైన ఇబ్బంది వస్తున్నది, లేదంటే వర్షాలు పడకపోవడం వల్ల ఈ ఇబ్బంది వస్తున్నదని చెబుతారు.

ఉచిత విద్యుత్‌కు సంబంధించి ఎన్.టి.రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారు పాపం ప్రచారం చేసుకోలేకపోయారు. ఎన్.టి.రామారావు గారి కాలంలోనే 3 HP మోటరు వాడే వారికి సబ్సిడైజ్డ్ రేట్ల మీద 1 HP మోటరుకి రూ. 50/- మాత్రమే కట్టించుకునేవారు. అంటే రూ.150/-లతో 3 HP మోటరుకు కరెంట్ వాడుకునే సౌకర్యం ఆరోజు ఉండేది. ఆ తర్వాత రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి

అయిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్‌నిస్తామని ప్రకటన చేసి వారిచ్చింది రూ.300 కోట్లు మాత్రమే. అంటే రూ.300 కోట్లు మాత్రమే అదనపు భారం ప్రభుత్వం మీద పడింది. అంతకు ముందు రూ.1200 కోట్లు అప్పు ఉన్నదని చెప్పి, ఆ అప్పును రద్దు చేస్తున్నామని రాజశేఖర రెడ్డి గారు చెప్పారు గానీ ఒక్క రూపాయి కూడా రద్దు చెయ్యలేదంటే అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా డిస్కం వారి సొమ్మును ప్రజలకు ఉచితంగా ఇస్తున్నట్లుగా చెప్పి వారిని ఇబ్బందుల పాలు చేశారు. అదే విధంగా ఆనాడు రూ. 300 కోట్లు మాత్రమే అదనంగా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా మొత్తం వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ పేరుతో ఇస్తున్న సబ్సిడీ కేవలం రూ.2,376కోట్లు మాత్రమే. మొత్తం సబ్సిడీలు కలిపి రూ.4,210 కోట్లు. మరొక వైపు వివిధ రకాల పేర్లతో ప్రజల నుంచి మీరు వసూలు చేస్తున్నది దాదాపు రూ.20,000 కోట్లు. రూ.20,000 కోట్లు ప్రజల నుంచి వసూలు చేస్తూ మీరిస్తున్నదేమో కేవలం రూ.300 కోట్లు. దానికే సర్వం మేం చేశాం, ఇంతకంటే చెయ్యగలిగేది ఏం లేదని చెప్పడం రాష్ట్రాన్ని పక్కదారి పట్టించడానికి రాష్ట్ర ప్రజలను అసలు సమస్య నుంచి పక్కదారి పట్టించి అసలు సమస్యకు పరిష్కారం కనుగొనకుండా మీకు మీరు తప్పు చేసే విధానమని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇవ్వాళ వర్షాలు పడటం లేదు, ప్రకృతి సహకరించడం లేదని చెబుతున్నారు. అంతా బాగుంటే మీరెందుకండీ? సకాలంలో వర్షాలు పడి కరెంట్ ఉత్పత్తి అయితే ఆ ఘనత మీదా? అంతా సవ్యంగా జరిగితే ఆ ఘనత మీదా ? ఇది దేవుడి రాజ్యం కాదండీ. దేవుడిపైన ఆధారపడి దేవుడు వర్షాలు కురిపించి అంతా బాగుంటే మేం పరిపాలన చేస్తామంటే అసలు అక్కడ మీరు అవసరం లేదు. ఏ చిన్న పిల్లవాడిని ఆ కుర్చీలో కూర్చోపెట్టినా కూడా పరిపాలన నడుస్తుంది. మీకు ముందు జాగ్రత్త ఉండాలా వద్దా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

సకల జనుల సమ్మె పేరు చెప్పారు. సకల జనుల సమ్మె వంటి ఏ సమ్మె వచ్చినా, ఇంకేదైనా ఉపద్రవమొచ్చినా, విపత్తు వచ్చినా ఆ ఆలోచనతో కనీసం నెల, రెండు నెలలకు సరిపడిన బొగ్గు గాని లేదంటే ఇతర అవసరాలకు సరిపడిన ముడి వనరులను దాచుకోవాలనే ఇంగిత జ్ఞానం ఈ ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. జెన్‌కో దగ్గర రెండు రోజులకు సరిపడే బొగ్గు లేదని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అంటే ఆపద వచ్చినప్పుడు, దప్పికైనప్పుడు బావి తవ్వుకునే అలవాటు కల్గినటువంటి ఈ ప్రభుత్వ చర్యలు మంచికి దారి తీస్తాయా లేకపోతే ప్రజలను మోసం చేయడానికి దారి తీస్తాయా అన్నది ఆలోచన చెయ్యాల్సిన అవసరమున్నదని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పూర్తిగా మన ఉత్పత్తి సామర్థ్యం 15,760 మెగావాట్లు. అందులో ఉత్పత్తి అవుతున్నది కేవలం 4000 మెగావాట్లు. ఒకవైపేమో 10,000 మెగావాట్లు ఇస్తున్నామని చెబుతున్నారు. ఈ 10,000మెగావాట్లలో దాదాపు 6,000 మెగావాట్లు పిపిఎల నుంచి గాని ఇతర ప్రైవేట్ సంస్థల నుంచి

గాని మీకు వస్తుంటే జెన్‌కో ద్వారా ఉత్పత్తి అవుతున్న 4,000 మెగావాట్లు మాత్రమే మన రాష్ట్రానికి అందుతున్నది. హైడల్ ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయింది. ఎప్పుడో ఒకసారి సాయంత్రాలు వస్తే తప్పితే హైడల్ ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయింది. అంటే పేరుకేమో మన ఉత్పత్తి సామర్థ్యం 15,768 మెగావాట్లు ఉంటుంది, ఆచరణలోకి వచ్చేసరికి కేవలం 4,000 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి అవుతుందంటే దీని వలన ఇది సమర్థవంతమైన ప్రభుత్వమా, అసమర్థమైన ప్రభుత్వమా అనేది ఆలోచన చేసుకోవాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం పిపిఏ పేరుతో రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం తలపెడుతున్నదని నేను నా విమర్శను మీ ద్వారా ఈ ప్రభుత్వానికి ఎక్కుపెడుతున్నానని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

మీ మీద విల్లంబులు ఎక్కుపెడుతున్నానని చెబుతున్నాను, కాచుకోండి. మొత్తంగా నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది చేతగాని వారు, అసమర్థులు అయిన వారికి మాత్రమే ఈ రకమైన కోపం వస్తుంది. వారు మాత్రమే ఈ అడ్డదిడ్డమైన వాదనలు చేస్తారు. నిజంగా స్పోర్టివ్‌నెస్ ఉంటే నిజంగా మీరు చేస్తున్న తప్పుల మీద మీకు అవగాహన ఉండి న్యాయం జరగాలని కోరిక ఉంటే ఎదుటివారు మాట్లాడుతుంటే వారికి మాట్లాడే అవకాశమివ్వాలి. వారు మాట్లాడకుండా మీరు మధ్యలో డిస్టర్బ్ చేశారంటేనే మీ తప్పులు మీకు తెలుసు, మీ చేతగాని తనం, మీ అసమర్థత మీకు తెలుసు. అందుకని దయచేసి నాకు మాట్లాడే అవకాశమివ్వమనండి.

మ.1.20

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సాంబశివరావు గారు, ఒక నిమిషం కూర్చోండి. మంత్రి గారు మాట్లాడదలిచారు. డా.శైలజనాథ్ గారు మాట్లాడండి.

డా.యస్. శైలజనాథ్ (ప్రాథమిక విద్యా శాఖా మంత్రి): అధ్యక్షా, సాంబశివరావు గారు, వారి ప్రసంగంలో చాలా పదాలు వాడుతున్నారు. ఎక్కువగా కూడా మాట్లాడుతున్నారు. సమర్థత, బాధ్యత ఇవన్నీ వారు మాట్లాడితే ఎట్లా సార్? వాళ్ల నాయకుడు, గౌరవ మంత్రి, అక్క పైన చేసిన ఒక్క కామెంట్ చాలు, వాళ్లెంత అన్యాయంగా మాట్లాడతారనడానికి, ఎంత అసహ్యంగా మాట్లాడతారనడానికి నిదర్శనం. మాట్లాడి, నిట్టనిలువున, అందరూ చూస్తున్నా సరే, దాన్ని ఏ మాత్రం ఇబ్బందిలేకుండా, అడ్డు లేదనో, మాట మార్చామనో చెప్పుకుని పోయే వాళ్లు. కాబట్టి, వారు ఉపయోగించే భాష, కొంచెం సముయోచితంగా వాడితే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు: అధ్యక్షా, దీన్ని బట్టి ఎవరి సంస్కారం ఎంతుందో మీకు అర్ధమౌతుంది. నేను ఇప్పటి వరకు కూడా ఒక un-parliamentary పదాన్ని వాడలేదు. సభలో లేని వాళ్లను గురించి వారు ఎందుకు ప్రస్తావన చేస్తున్నారో, నేను ఆ అంశం పైన తిరిగి చర్చించడానికి ఇక్కడ సిద్ధంగా లేను. ఆ అంశం పైన చర్చ జరిపితే, అసలు సమస్య ప్రక్కదారి పట్టే ప్రమాదం ఉంది కాబట్టి, దాని జోలికి వెళ్లడం లేదు. కావాలంటే, బయట మనం మాట్లాడుకుందాం.

అధ్యక్షా, ఇవాళ నేను మిమ్మల్ని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేదేమిటంటే, ఈ పి.పి.ఏ.ల పేరుతో గానీ, మర్చంట్ పవర్ పాలసీల పేరుతో గానీ, మన రాష్ట్రానికి లభించాల్సినటువంటి ప్రయోజనం మొత్తం అంతా కూడా మనం పొందలేకపోతున్నామని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వాస్తవంగా, ప్రైవేట్ పవర్ ప్లాంట్స్ గానీ, మర్చంట్ పవర్ ప్లాంట్స్ గానీ రాష్ట్రంలో దాదాపు 2,000 దాకా ఉంటే, వాటి ద్వారా 2,495 మెగా వాట్ల విద్యుత్‌ను మనకు సరఫరా చేయాల్సి ఉంటే, దాదాపు 1,200 మెగా వాట్ల విద్యుత్‌ను వాళ్లు మనకు సరఫరా చేయలేకపోతున్నారు. కారణమేమిటంటే, మనం వాళ్లకు గ్యాస్ సరఫరా చేయడం లేదనే కారణాన్ని ఆ సంస్థలు చెబుతున్నాయి. అంటే, వాళ్లు ఇన్‌స్టాల్డ్ కెపాసిటీకి అనుగుణంగా, మనం ఎప్పటికప్పుడు గ్యాస్ సరఫరా చేయకపోతే, మీరు గ్యాస్‌ను సరఫరా చేయలేకపోతున్నారు కాబట్టి, మేం మా ఫ్యాక్టరీని మీరు గ్యాస్ సరఫరా చేస్తారనే ఉద్దేశంతో నిర్మించుకున్నామని, గ్యాస్ సరఫరా చేయకపోవడం మీ తప్పే అని, మీరే మాకు పెనాల్టి లాగ డబ్బు కట్టండనేటటువంటి ఒప్పందాలను వాళ్లతో మన ప్రభుత్వం దగ్గర చేసుకుని, ప్రతి సంవత్సరం ఫిక్స్‌డ్ కాస్ట్ పేరుతో డబ్బును వాళ్లు కట్టించుకోవడం జరుగుతోంది. గత సంవత్సరాలలో ఎంత డబ్బు కట్టించుకున్నారనే వివరాలు నాకు తెలియదు. మనకు విద్యుత్‌ను సరఫరా చేయకపోవడమనేది వాళ్ల తప్పు అయితే, సరఫరా చేయలేకపోయినందుకు వాళ్ల నుంచి మనం డబ్బు వసూలు చేయాల్సి ఉండగా, పి.పి.ఏ.ల పేరుతో ప్రభుత్వంతో జరిగిన ఒప్పందాలను అడ్డం పెట్టుకుని, ప్రతి సంవత్సరం, ఈ సంవత్సరం ప్రత్యేకించి రూ. 1,630 కోట్లు ఫిక్స్‌డ్ కాస్ట్ పేరుతో, మనకు ఎవరైతే విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నారో, వాళ్లకు ఈ ప్రభుత్వం డబ్బు చెల్లిస్తున్న విషయం వాస్తవమా, కాదా, అని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇంకా విచిత్రమేమిటంటే, అందులో భాగంగానే, ఈ పి.పి.ఏ.లపేరుతో అనేక విద్యుత్ ప్లాంట్స్ మన రాష్ట్రానికి వచ్చాయి. వాటిలో కొన్ని ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయి. నిర్మాణమైన పవర్ ప్లాంట్స్ ఇంతవరకు విద్యుత్ ఉత్పత్తినే ప్రారంభించలేదు. ఉత్పత్తే ప్రారంభం కాలేదు, కానీ, మీరు మాకు గ్యాస్ సరఫరా చేయడం లేదు, కాబట్టి ప్రభుత్వమే పెనాల్టి కట్టాలనే విధంగా మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఆ కోవలోనే లార్డ్ వెంకటేశ్వర పవర్ ప్లాంట్. ఇంత వరకు ఉత్పత్తి ప్రారంభం కాలేదు. కావాలంటే, మీరు ఒకసారి వెరిఫై చేసుకోండి. ఆ ప్లాంట్‌కు ప్రతి సంవత్సరం 30 నుంచి 50 కోట్ల రూపాయల వరకు పెనాల్టి రూపంలో డబ్బు చెల్లిస్తున్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సాంబశివరావు గారు, త్వరగా కంప్లీట్ చేయండి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉంది. త్వరగా పూర్తిచేయండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు: సార్, ఐదు నిమిషాల సమయం ఇవ్వండి. చాలా అంశాలను ప్రస్తావించాలి. ఇంతవరకు చాలా పద్ధతుల్లో వృధాగా సభా సమయాన్ని సక్రమంగా ఉపయోగించుకోకుండా, బయట కాలం గడిపి వచ్చాం. కాబట్టి కొంచెం టైమ్ ఇవ్వండి.

అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. వారిని కూడా నేను మీ ద్వారా కోరుతున్నాను. ఏమిటంటే, పి.పి.ఏ.ల పేరుతో, ఫిక్స్‌డ్ కాస్ట్ పేరుతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతోంది. ఆ ఒప్పందాలు మీ కాలంలో జరిగాయా, గతంలో పనిచేసిన వారి కాలంలో జరిగాయా, లేదా అంతకు ముందు జరిగాయా, అనేది నాకు తెలియదు. ఒప్పందాలు ఎప్పుడు జరిగివుండనీ కూడా, ఒకసారి మీరు వాటిని రివ్యూ చేసి, వాటిని రద్దు చేయాలని నేను సభాముఖంగా కోరుతున్నాను. కొన్ని పి.పి.ఏ.ల కైతే, అసలు ఉత్పత్తి సామర్థ్యం అంత లేకుండానే............

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు అంతరాయం)

ఎవరైనా సరే, నాకనవసరం. వారా, మీరా అనేది నాకు తెలియదండి. వారు అగ్రిమెంట్ చేసినా సరే, అందులో తప్పు ఉంటే, ఇప్పుడు మీరు వాటిని రద్దు చేయండి. ఆ పేరు చెప్పి, మీరు అవే పద్ధతులను కొనసాగిస్తూ, ఇవన్నీ మీరు చేస్తున్నారంటే, అదేదో, మీకు, వాళ్లకు some understanding ఉందన్నట్టుగా మేం భావిస్తున్నాం. అందువల్ల మీరు ఆ జోలికి వెళ్లకండి.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తిరిగి అంతరాయం)

మీరు ఆ పేరు చెప్పి, మర్చంట్ పవర్ ప్లాంట్స్ పేరుతోనో, లేదా ప్రైవేట్ పవర్ ప్లాంట్స్ పేరుతోనో, ఆ రకంగా మీరు వాటితో లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి గారు ఇప్పటి వరకు కూడా క్లీన్ ముఖ్యమంత్రిగా వారు ఉన్నారు. కాబట్టి, పాత ఒప్పందాలనన్నింటినీ కూడా మీరు తిరిగి పున: సమీక్ష జరిపి, తప్పులేమైనా ఉంటే వాటిని రద్దు చేయాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా మర్చంట్ పవర్ ప్లాంట్స్ విషయంలో ఎంతో అన్యాయం జరిగింది. గ్యాస్ నిక్షేపాలు మన దేశంలో, మన రాష్ట్రంలో పడతాయి. కానీ, దీనిపైన ఎవరో పెత్తనం చేస్తారా? అంబానీలు పెత్తనం చేస్తారా? అంటే, ఏదో బిడ్డింగులు, ఏదో సాంకేతిక కారణాలు అని అంటారు. ఆ బిడ్డింగులో

మనం సరైన సమయంలో పాల్గొనలేక పోయామని, లేకుంటే, ఇంకో పేరుతో, మరో పేరుతో కాలయాపన చేస్తూ, ఆయన క్రొత్తగా ఇప్పుడు మళ్లీ ప్రభుత్వం మాకు చెల్లిస్తున్న ధర చాలడం లేదు కాబట్టి, ధర పెంచాలనే కారణంతో మళ్లీ గ్యాస్ సరఫరా చేయకుండా ఆగిపోతే, ఆయన పైన చర్య తీసుకునేటటువంటి ధైర్యం ఈ ప్రభుత్వానికి ఎందుకు లేదని నేను అడుగుతున్నాను. అంటే, అంబానీ అంటే అంత భయపడిపోతున్నట్టుగా ఉంది. సార్, ఇది అసందర్భమైనా సరే, నేను ఒక విషయాన్ని సభలో ప్రస్తావించదలచాను. ఎందుకంటే, అంత పెద్ద నింద వచ్చింది కాబట్టి, ప్రస్తావన చేయాల్సి వస్తోంది. ఏమిటంటే, గత ముఖ్యమంత్రి, కీర్తిశేషులు, డా.రాజశేఖర్‌రెడ్డి గారి మరణం గురించి కూడా ఈ సందర్భంగా గుర్తుచేయాలి. చాలా పత్రికల్లో కూడా కథనాలు వెలువడినాయి. అంటే, అందులో వాస్తవం ఉంటుందని నేను భావించడం లేదు. వాస్తవమో, అవాస్తవమో, నాకు తెలియదు, కానీ, అంబానీ కుట్ర వల్ల రాజశేఖర్‌రెడ్డి గారు చనిపోయారనేంత వరకు అక్కడ సమస్య వెళ్లిపోయింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు అంతరాయం)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి: అధ్యక్షా.........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సాంబశివరావు గారు ఒక నిమిషం కూర్చోండి. చీఫ్ విప్ గారు మాట్లాడతారు.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లె): అధ్యక్షా, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేస్తూ, అధికారంలో ఉండి ఒక ప్రమాదంలో చనిపోయినటువంటి, గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి, అసందర్భంగా, అంటే, ఆ విషయంలో ఒక ప్రక్క దర్యాప్తు, విచారణలు జరిగాయి, అదంతా, అయిపోయింది. మళ్లీ సాంబశివరావు గారు వాటిని ప్రస్తావించడమనేది అసమంజసం. సాంబశివరావు గారు మాట్లాడదలిస్తే, విద్యుత్ సరఫరాపై వేరే విధంగా వారి పేరును ప్రస్తావించవచ్చు కానీ, రాజశేఖర్ రెడ్డి గారి మరణంతో ఈ అంశాన్ని ముడిపెట్టి సాంబశివరావు గారు మాట్లాడడమనేది భావ్యం కాదు. ఆయన చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. వారు మాట్లాడిన మాటలను తక్షణమే విత్‌డ్రా చేసుకోవాలి. అదే విధంగా సభకు క్షమాపణ కూడా చెప్పాల్సిన అవసరముంది. కాబట్టి, వారు క్షమాపణ కూడా చెప్పాలి. ఎందుకంటే, ఈ రాష్ట్ర ప్రజలకు ఒక విశ్వాసాన్ని కల్గించాల్సినటువంటి ఈ నిండు సభలో, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ మరణం గురించి కూడా వారు అనుమానాలను రేకెత్తించే విధంగా వారు మాట్లాడేటటువంటి మాటలు ఏమైతే ఉన్నాయో, అవి చాలా దారుణంగా ఉన్నాయి. కాబట్టి, వారు తక్షణమే వాటిని విత్‌డ్రా చేసుకోవాలని, అదే విధంగా సభకు క్షమాపణ కూడా చెప్పుకోవాలని మేం వారిని డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా క్షమాపణలు చెప్పేవరకు కూడా, వారిని సభలో మాట్లాడించే అవకాశం కూడా లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సాంబశివరావు గారు, మాట్లాడండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు: అధ్యక్షా, క్షమాపణ అనే పదానికి ఉండే అర్థాన్నే వీరు మార్చేస్తున్నారు. ఆ కోణంలో వార్తలు వచ్చాయని నేను చెప్పాను తప్పితే, అందులో వాస్తవం ఉంటుందని కూడా నేను అనుకోలేదు అని నేనంటే, అంటే, అంబానీ కుటుంబం యొక్క ప్రభావం ఈ దేశం పైన అంతగా ఉందనే విధంగా stress చేసే విధంగా, emphasize చేసే విధంగా ఉందని చెప్పాలనే నేను మీ దృష్టికి తీసుకువచ్చాను తప్పితే, అందులోని లోతుపాతులు నాకు తెలియదు. అయినా మీరేమి తప్పు చేశారు. మీరేమి తప్పు చేయలేదు కదా! మీరెందుకు ఉలిక్కి పడుతున్నారు. ఆ ప్రమాదంలో మీ కారణం ఉందని నేను చెప్పడం లేదు కదా! దయచేసి మీరు విత్‌డ్రా చేసుకోవాల్సిందిగా నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సాంబశివరావు గారు త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ గండ్ర వెంకట రమణారావు: మీరు కరెంటుకు సంబంధించి మాట్లాడండి. అంతేగానీ, ఏదేదో మాట్లాడితే ఎట్లా?

శ్రీ కూనంనేని సాంబశివరావు: ఇది కరెంటుకు సంబంధించినదే సార్. గ్యాస్‌కు సంబంధించిన విషయాలే ఇందులో ఇమిడి ఉన్నాయి. ఇవన్నీ కూడా Gas connected. ఆ గ్యాస్‌ను మనం సద్వినియోగం చేసుకుంటే, ఆ గ్యాస్‌ను మనం సక్రమంగా ఉపయోగించుకోగల్గితే, మన రాష్ట్రంలో లభిస్తున్నటువంటి గ్యాస్ పైన మనకు పూర్తి హక్కు ఉంటే, ఈ కొరత రాదు. అదే విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారైనటువంటి, శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారికి, గతంలో ఏ ముఖ్యమంత్రి గారికి రానటువంటి మంచి పేరు వచ్చేటటువంటి అవకాశం ఉందనే, ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొనే నేను వారికి చెబుతున్నాను. అందులో ఎటువంటి దురుద్దేశం లేదు. మన వనరుల పైన మనకు హక్కు ఉండాలని, ఈ అంశాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, చివరిగా ఒక అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చి, శెలవు తీసుకుంటాను. ఇంకా ప్రస్తావించవల్సిన అంశాలు చాలా ఉన్నాయి. కానీ, మీరు సమయం ఎక్కువగా ఇవ్వకపోవడం వల్ల, ఒకే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తేదలచాను. నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరేదేమిటంటే, ఇవాళ డిస్కామ్స్‌ను గురించి చెప్పదలచాను. డిస్కామ్స్‌ను, వాటి పనిని వాటిని చేయనీయండి. మన భారాలన్నీ

డిస్కాంలమీద పెట్టకండి. ఆ విధంగా భారం పెట్టి, మనమేమో వరాలిచ్చేస్తుంటాం, ఆ వరాలన్నీ కూడా, ఆ డిస్కాంలను మీరే పూడ్చుకోండి లేకపోతే, మీ కర్మ మీరే చావండి అనేటటువంటి పద్ధతి మంచిది కాదు. రూ. 12,000 కోట్ల డిస్కాంలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అప్పు ఉంది. ఇది ఎప్పటి అప్పండి? రాజశేఖర్ రెడ్డి గారు గత ఎన్నికల కంటే ముందు, మీరు ఎంత రేటైనా సరే, విద్యుత్‌ను కొనండి అని చెప్పి, వాటి చేత విద్యుత్‌ను కొనిపించినటువంటి ఆనాటి అప్పు ఇంతవరకు తీర్చలేదు. అందువల్ల, ముఖ్యమంత్రి గారిన నేను కోరుతున్నాను. ఇక ముందు నుంచి అటువంటి విధానాలకు పాల్పడకండి.అదే విధంగా మనకు ఉన్నటువంటి 15,000 మెగా వాట్ల పూర్తి స్థాయి సామర్థ్యం వచ్చే విధంగా ఆ గ్యాస్‌ను మీరు సంపాదించే వైపు కృషి చేయండి. అదే విధంగా ఇంకో 3,000, 4,000 మెగా వాట్లైతే మన అవసరాలకు పూర్తి స్థాయిలో సరిపోతుంది. 30,000 మెగావాట్లుంటే, మరో పది సంవత్సరాలకు సరిపోతుంది.

మ.1.30

అందువల్ల ముఖ్యమంత్రి గారిని తమ ద్వారా కోరేదేమంటే, ఇటువంటి విధానాలకు పాల్పడవద్దని కోరుతున్నాను. మనకు ఉన్న 15,000 మెగావాట్లను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా వచ్చే విధంగా ఆ గ్యాస్‌ని సంపాదించే వైపుకు కృషి చేయండి. మరొక మూడు, నాలుగు వేల మెగావాట్లయితే మన అవసరాలకు పూర్తి స్థాయిలో సరిపోతుంది. 30,000 మెగావాట్లయితే మరో 10 సంవత్సరాల వరకూ సరిపోతుంది. 77,000 మెగావాట్లను శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకూ ప్రైవేట్ ప్లాంట్లకు అనుమతిని ఇస్తున్నారు. ఉత్పత్తి అవసరం, విద్యుత్ అవసరమే, కాని ప్రజల ప్రాణాలతో ఆడుకునే విద్యుత్ అవసరం లేదు. ఎక్కడ ఇబ్బంది లేదో ఏ ప్రాంతం పర్యావరణానికి హానికరం కాకుండా ఉంటుందో అక్కడ స్టడీ చేసి చేయమనండి. అదనంగా తీసుకోండి. వారు, మేము కలిసి వెళ్లి పరిశీలన చేద్దాము. రెవ్యూ చేద్దాము. ఆ విధంగా చేయకుండా ఇవన్నీ చేయడం అంటే అర్థం ఎలా వస్తుందంటే, దేశం కానీ, రాష్ట్రం కాని అంతా మాఫియ మయం అయింది. విద్యుత్ మాఫియా, జల మాఫియా, ల్యాండ్ మాఫియా, మైన్స్ మాఫియా అన్నీ మాఫియా అయ్యే పరిస్థితి ఉంది. ఈ ముఖ్య మంత్రి గారికి మంచి పేరు ఉంది. వారూ, ప్రధాని మన్‌మోహన్ సింగ్ గారూ, ఇద్దరూ వ్యక్తిగతంగా క్లీన్. ఆ మాఫియాల వల్ల కేంద్రంలో, అనేక రాష్ట్రాలలో ఆ పార్టీ దెబ్బతింటోంది. మన ముఖ్య మంత్రి గారు యువకులు. పైకి రావాలని కోరుతున్నాను. ఇటువంటి విద్యుత్ మాఫియాల మీద భారతీయుడిలాగా విరుచుకుపడమంటున్నాను. వారికి మంచి పేరు వస్తుంది తద్వారా భవిష్యత్తులో విద్యుత్ సంక్షోభం లేకుండా అన్ని అవకాశాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. వాటిని వినియోగించుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, మంచి సలహాలు ప్రభుత్వానికి ఇవ్వకుండా సబ్జక్ట్‌ని డైవర్ట్ చేయకుండా సభ్యులు ఉండాలనీ, డైవర్ట్ చేసే సభ్యులను మందలించాలని తమను కోరుతున్నాను.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ (నిజామాబాదు -అర్బన్)ః అధ్యక్షా, విద్యుత్‌కి సంబంధించిన విషయం, గతంలో మనకు సంబంధించిన పూర్వీకులు ముట్టించని దీపాలు వస్తాయనే వారు. ఆ స్థితి నుండి మనం ఇప్పుడు ఎక్కడ ఉన్నామంటే, వయస్సు మళ్లిన తరువాత కాలక్రమంలో మరణిస్తే విద్యుత్ మిషన్‌ల మీద ఇతర లోకాలకు పోయే పరిస్థితి ఉంది. నేను తమ ద్వారా అడిగేదేమంటే, విద్యుత్ వినియోగం లేని స్థితి నుండి ప్రతీ అంశం విద్యుత్‌తో ముడిపడే స్థాయి వరకూ మనం వచ్చాము. అభివృద్ధి అనేది విద్యుత్ ఎన్ని గంటలు నిరంతరంగా ఇస్తున్నారో అనే దాని మీద కొలమానంగా ఏర్పడే పరిస్థితి ఉంది. ఇది పరీక్షల సమయం, విద్యుత్ కొరత ఏర్పడింది. అడుగంటిన భూగర్భ జలాలు, ఎక్కడయినా అందుబాటులోకి వస్తే, అరకొర కరెంటు ఇస్తున్నది కూడా 6 గంటలు , 9 గంటలు అంటున్నారు అది కూడా కొన్ని చోట్ల రెండు విడతలు, మూడు విడతలుగా ఇస్తున్నారు. అది కూడా పంటలకు సరైన నీటిని అందించే పరిస్థితిలో లేరు. బోర్లలో నీరు ఉన్నా అందించని పరిస్థితి ఉంది. నిన్న కాక మొన్న చిన్న తరహా పరిశ్రమలకు విధించిన కోత విషయంలో లే-ఆఫ్ ప్రకటించే పరిస్థితికి వారంతా వచ్చారు. ఇటువంటి విద్యుత్ అవసరాలు జీవితాంతం అభివృద్ధితో ముడిపడి ఉన్న విద్యుత్ అవసరాలు తీర్చవలసిన విషయంలో ప్రభుత్వానికి ముందుచూపు కొరవడిందని చెప్పకతప్పదు. భవిష్యత్తుకి సంబంధించి భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించింది. రాబోయే 25 సంవత్సరాల కోసం 2016 నుండి విద్యుత్ కొనుగోలు గురించి ఆలోచన జరుగుతోంది. విద్యుత్‌ని సముపార్జించుకోవడం, తెచ్చుకోవడం కోసం కొనుగోలు మీద ఎంతవరకూ ఆధారపడాలి?

ఒకవైపు తెలంగాణాలో చూస్తే, సత్తుపల్లి పవర్ ప్లాంట్ 600 మెగావాట్లకు సంబంధించింది. బొగ్గు అందుబాటులో ఉన్న ప్రాంతాలను ప్రతిపాదించి బొగ్గు లేదన్న సాకుతో ముందుకు కదలనివ్వలేదు. 2000వ సంవత్సరంలో ప్రతిపాదించిన శంకరపల్లి పవర్ ప్లాంట్ 1400 మెగావాట్లకు సంబంధించింది. గ్యాస్, గ్యాస్ పైప్‌లైన్ లేదన్న సాకుతో మూలపడ్డాయి. కరీంనగర్ నేదునూరుకి సంబంధించిన 2,100 మెగావాట్ల గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్‌కి గ్యాస్ లేదని పక్కన పెట్టారు. ప్రైవేట్ పవర్ ప్లాంట్లు గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్లయిన వేమగిరి, జివికె, కోనసీమ, గౌతమి, ల్యాంకో, రిలయన్స్ మొదలైన వాటికి 2,050 మెగావాట్లకి సంబంధించిన గ్యాస్ ఆధారిత ప్రాజెక్ట్‌లు ప్రైవేట్ సెక్టార్‌లో ఉంటే, 4,050 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్‌లకి గ్యాస్ లేదనే సాకుతో బొగ్గు లేదనే సాకుతో మూల పెట్టడం ఎంతవరకూ సమంజసం?

నిన్న మొన్న మన పక్కన ఉన్న రాష్ట్రం తనకు అవసరమైన దానికన్నా, మరో 30,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేయడం కోసం ప్రణాళికలతో ముందుకు పోతున్నది చత్తీస్‌ఘడ్ రాష్ట్రం . మన దగ్గర ఉన్న

గ్యాస్‌ని ఎక్కడో ఉన్న గుజరాత్ ఇక్కడున్న నిక్షేపాలను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ నిక్షేపాల బిడ్డింగ్ చేసి గ్యాస్‌ని సమృద్ధిగా వాడుకుంటున్నారు. వారు మిగతా వారికి కూడా ఇస్తున్నారు. భవిష్యత్తులో ఈ విషయంలో ప్రభుత్వం తప్పకుండా ఈ పవర్ ప్లాంట్‌లకు సంబంధించిన దిశలో విద్యుత్ ఉత్పత్తి రంగం మీద ఎక్కువ దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. విద్యుత్ రంగాన్ని పరిపుష్టం చేయవలసిన పరిస్థితిలో దాదాపు 10,000 కోట్లు పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో కంపెనీలు బకాయి పెరిగిపోయిన సందర్భంలో ఏ విధంగా వీటిని పరిపుష్టం చేస్తారు. వివిధ శాఖలకు సంబంధించి రూ.1500 కోట్లు బకాయి ప్రభుత్వ కంపెనీలు చెల్లించవలసిన పరిస్థితిలో రూ.4,000 కోట్లు డిస్కామ్ కంపెనీ, జెన్కోకి ఇవ్వవలసిన పరిస్థితిలో ఏ విధంగా జెన్కో విద్యుదుత్పత్తి మీద దృష్టి పెడుతుంది. ఈ రోజు వీటిని బలోపేతం చేయడం కోసం వాటికి ఉన్న బకాయి తీర్చి డిస్ట్రిబ్యూషన్‌లో లోపాలు లేకుండా విద్యుత్ అవసరాన్ని ఉత్పత్తిని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాను.

మ.1.40

అధ్యక్షా, నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి సంబంధించి ఒక విషయం చెప్పాలి. డిమాండ్ మేరకు విద్యుత్ కేటాయింపులు ఏవైతే జరిగాయో అవి 2004 ఆధారంగా జరిగాయి. 2004వ సంవత్సరంలో ఉన్న కరవు పరిస్థితులను, భూగర్భ జలాలు లేని పరిస్థితులను, వ్యవసాయ అవసరాలకు విద్యుత్‌ని సరిగా వినియోగించని పరిస్థితులను, అలాగే ఆ రోజు డిమాండ్‌ని ఆధారంగా చేసుకొనే విద్యుత్ కేటాయింపులు జరిగాయి. తదనంతర కాలంలో వ్యవసాయావసరాలు పెరిగాయి. కాబట్టి, ఈ కేటాయింపులను పునః సమీక్షించాలి. అవసరాల మేరకు విద్యుత్ కేటాయింపు విషయంలో మనం శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి సంబంధించి కరవు పరిస్థితుల్లో విద్యుత్ అవసరాలు మనకు ఎక్కువగా ఉన్నాయి. అయినా, 15 శాతం ఇతర కంపెనీలకు విద్యుత్‌ని అమ్ముతున్నారు. ఈ అమ్మే విషయంలో కూడా సమీక్ష చేయాలని నేను కోరుతున్నాను. సెంట్రల్ డిస్కామ్ కంపెనీలకు సంబంధించి చెప్పాలి. హైదరాబాద్ అవసరాల కోసం కంటిన్యువస్‌గా విద్యుత్ సరఫరా చేస్తున్న తరుణంలో, ప్రక్క జిల్లాలైన నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు కోత విధిస్తున్నారు. ఈ జిల్లాల ప్రజానీకం అనేక వెతలకు గురౌతోంది. హైదరాబాద్ జిల్లా అవసరాలకు అధిక కేటాయింపులు చేయాలని నేను కోరుతున్నాను. 29 లక్షల పంపు సెట్లకు విద్యుత్ సరఫరా చేస్తున్న విషయంలో 15 లక్షల పంపు సెట్లు తెలంగాణాలోనే ఉన్నాయి. మూడు లక్షల ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి కనెక్షన్స్ ఇచ్చే విషయమై మీరు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : లక్ష్మీనారాయణ గారు ముగించండి.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ : నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పరిధిలో ఉన్నటువంటి జిల్లాలోని ప్రతి చోటా, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్, వీటన్నిటిలో కూడా పవర్ ప్రొడక్షన్ ప్లాంట్స్ ఉన్నాయి. ఈ డిస్కామ్ పరిధిలో నిజామాబాద్ జిల్లా చిట్ట చివరన ఉంది. విద్యుత్ సరఫరా లాసెస్ ఉన్నాయి. భవిష్యత్తులో రాబోయే ప్రాణహిత-చేవెళ్ల విద్యుత్ అవసరాలను, అక్కడ ఉన్న విద్యుత్ పంపుసెట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ 600 మెగావాట్ల విద్యుత్ పవర్ప్లాంట్ని ఏర్పాటు చేసే విషయం ఆలోచించాలని కోరుతున్నాను. పెద్దపల్లి నుండి కూడా రైల్వే కనెక్టివిటీ రాబోతున్న దృష్ట్యా , బొగ్గు సరఫరాకు అనుకూలంగా ఉన్న దృష్ట్యా , శ్రీరామ్ సాగర్ జలాలు అక్కడ అందుబాటులో ఉన్న దృష్ట్యా మీరు విద్యుత్ పవర్ప్లాంట్స్ ఏర్పాటు చేయాల్సిన విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, విద్యుత్ కోత వల్ల గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు చాలా ఇబ్బంది పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఐదు, ఆరు గంటల కంటే కూడా ఎక్కువ సేపు కరెంట్ సప్లై చేయలేని పరిస్థితి ఉంది. అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా నాలుగైదు గంటలు విద్యుత్ సరఫరా ఆగిపోతోంది. దీని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. వీరు చదువుకోవాలంటే ఇబ్బంది అవుతోంది. ఎన్నికల ప్రణాళికలో తొమ్మిది గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించారు. ఏడుగంటల పాటు రైతాంగానికి నిరంతరాయంగా సప్లై చేస్తామని చెప్పి ఇవ్వడం లేదు. ఈ ఏడు గంటల సప్లై కూడా రెండు పర్యాయాలు ఇస్తూ, దీంట్లో కూడా ఇంటరప్షన్ జరుగుతోంది. రాత్రి పూట విద్యుత్ సరఫరాను మూడు గంటలపాటు అంతరాయం లేకుండా సప్లై చేస్తున్నారు. పగటి పూట ఇచ్చే నాలుగు గంటల విద్యుత్ సరఫరాలో ఇంటరప్షన్ ఏర్పడుతోంది. దీని వల్ల పారినటువంటి మడే పారుతోంది. రెండవ మడికి నీరు అందకుండా పోతోంది. లో ఓల్టేజీ సమస్య కూడా చాలా తీవ్రంగా ఉంటోంది. ఒక ట్రాన్ఫార్మర్ కాలిపోతే, దాన్ని రైతులే బాగు చేయించడానికి తీసుకువెళ్లి ఇవ్వాలి. ఇచ్చిన వెంటనే ట్రాన్స్ఫార్మర్స్ని రిపేర్ చేసి ఇవ్వరు. అక్కడ సిబ్బంది దగ్గర మెటీరియల్ ఉండదు. రైతులే బయట నుండి కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉంటోంది. వారాల తరబడి రైతులు ఆ రిపేర్ సెంటర్స్లో ఉండి ట్రాన్స్ఫార్మర్స్ని వారి ట్రాన్స్పోర్టేషన్ తోనే తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటోంది. మొన్న మా జిల్లా డి.అర్.సి. మీటింగ్లో, ఉమా మాధవరెడ్డి, మాజీమంత్రి గారు ఆవేదనతో తన వాట క్రింద రూ.5,000 లంచం ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇద్దరు గౌరవ మంత్రుల సమక్షంలో ఆమె ఆవేదనతో చెప్పారు. రాష్ట్రంలో కరెంటు పరిస్థితి ఈ విధంగా ఉందని ఆమె చెప్పారు. ఈ విషయాన్ని చాలా సీరియస్గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదే విధంగా మ్యాచింగ్ మెటీరియల్ అనేది ప్రతి జిల్లాలో స్టోర్లో తయారు చేసి సప్లై చేయాలి. కానీ ఆ కాంట్రాక్టర్స్ 90 శాతం, 95 శాతం లెస్కి వెళ్లి , వారు చేయలేక చేతులెత్తేసి నడిపించుకొనే పరిస్థితి లేదు. మాచింగ్ మెటీరియల్ లేదని చెపితే రైతులు ఒక్కో ట్రాన్స్ఫారంకి రూ.15,000 నుండి 20,000 వరకు వారు డబ్బు పెట్టుకొని కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది వారిపై భారం పడుతోంది. దీని విషయంలో ప్రత్యేకంగా ఆలోచించాలి.

ఎక్కడికక్కడ లూజ్ లైన్స్ ఉండడం వల్ల యాక్సిడెంట్స్ అవుతున్నాయి. చాలా పశువులు, చనిపోతున్నాయి. గడ్డి తీసుకువెళ్లే ట్రాక్టర్స్‌కి తగులుతున్నాయి. ఈ లూజ్ లైన్స్ వల్ల కూడా చాలా ఇబ్బంది కలుగుతోంది. 20, 25 సంవత్సరాల క్రితం వేసిన కండక్టర్ వైర్లు ఉండడం వల్ల కూడా కరెంటు కొంత దుబారా అవుతోంది. ఇప్పుడు ఉన్న లేటెస్ట్ పద్ధతుల ప్రకారం ఆ వైర్స్‌ని మారిస్తే, విద్యుత్‌ని కొంత వరకు సేవ్ చేయవచ్చు. ఈ విషయంలో కూడా మీరు ఆలోచించాలి. వారానికి రెండు రోజులు పరిశ్రమలకు కరెంట్ ఆపుతున్నారు. ప్రతి రోజూ ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా ఆగిపోతోంది. దీని వల్ల పరిశ్రమలన్నీ సంక్షోభానికి గురై పరిశ్రమలు నడుపలేని పరిస్థితి వస్తోందని తెలియజేస్తున్నాను. వీరు ఆందోళన చెందడం జరుగుతోంది. మన ప్రాణానికి గుండె ఎట్లా ఉంటుందో, రాష్ట్రానికి పవర్ అన్నది కూడా అంతే. ఈ విద్యుచ్ఛక్తిపైనే అన్ని రంగాలు ఆధారపడి ఉన్నాయి. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, విద్యా రంగం, ఏ రంగం చూసుకొన్నా విద్యుత్‌పైనే అన్ని రంగాలు ఆధారపడి ఉన్నందున ఇంతకంటే ముఖ్యమైన రంగం మరొకటి లేదు. ఈ రంగం ఆగిపోతే అన్ని రంగాలూ ఆగిపోతాయి. అన్ని వ్యవస్థలు దెబ్బతింటాయి. మొత్తం సమాజానికి నష్ట వస్తుంది. ఇంత ముఖ్యమైన రంగానికి తగిన ప్రాధాన్యత తగిన విధంగా ఇవ్వడం లేదన్నది మా అభిప్రాయం. విద్యుత్ శాఖలో చాలా మంది సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారులు, టెక్నికల్‌గా అనుభవం ఉన్న వారు పనిచేస్తున్నారు. కానీ వారికి అవసరం ఉన్న సహకారం ప్రభుత్వ పరంగా తగిన విధంగా అందకపోవడం వల్ల వారు ముందుకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో విద్యుత్‌ని కోత లేకుండా ఎప్పుడైతే మనం ఇస్తామో, అప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెందడంతోబాటు ఇతర పరిశ్రమలు కూడా మన రాష్ట్రానికి వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. విద్యుత్ కోతలు ఉంటే పరిశ్రమలు రావు. ఉన్న పరిశ్రమలు కూడా నడవలేవు. ఉన్న వ్యవసాయం సరిగా నడవదు. కొత్తగా వ్యవసాయం చేసే పరిస్థితి కూడా ఉండదు. ఈ విషయాల్లో చాలా లోతుగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయమై సమగ్రంగా ఆలోచించి శాస్త్రీయమైన పద్ధతుల్లో అమలు చేయాల్సిన అవసరం ఉంది.

**మ.1.50**

ఇప్పుడు మన రాష్ట్రానికి కరెంట్ విషయంలో ముందు ఆలోచన లేకనా, అది వున్నా ఏమీ చేయలేమని ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారా అన్నది అర్థం కాని విషయం. మీరు చెప్పిన ప్రకారమే మన రాష్ట్రానికి 94,000 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరముంటే జెన్‌కో నుండి కాని ప్రైవేట్ విద్యుత్ కంపెనీల నుండి కాని అన్ని రకాలుగా మనం 82,000 మిలియన్ యూనిట్లు తీసుకుంటున్నాం. ఇంకా 12,000 మిలియన్ యూనిట్ల లోటు ఏర్పడుతున్నది. అంటే రోజుకు 260 మిలియన్ యూనిట్లు అవసరమైతే ఇంకా 30/35 మిలియన్ యూనిట్లు లోటుగా వున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. ఆ లోటు

నుంచి బయట పడే మార్గాల గురించి ఇవ్వాళ ఆలోచించాల్సిన అవసరమున్నది. జెన్‌కో ఆధ్వర్యంలో 75 కేంద్రాలు మాత్రమే నడుస్తున్నాయి. జెన్‌కోకు ప్రత్యేకంగా కావలసిన టెక్నాలజీ వున్నది. మంచి ఆఫీసర్లున్నారు. వనరులున్నాయి. అన్నీ వున్నాయి. సంవత్సరానికి రెండు లేక రూ.3,000 కోట్లను జెన్‌కోకు కేటాయించి జెన్‌కో ఆధ్వర్యంలో మనం పవర్ జనరేషన్ చేసినట్లయితే ఆ లోటును పూడ్చుకోవటానికి అవకాశముంటుంది కదా? అంత కంటే ముఖ్యమైన కార్యక్రమం కాని, రంగం కాని మనకు ఏముంది? ఇంత పెద్ద బడ్జెట్‌లో సంవత్సరం మొత్తంలో రెండు వేలో మూడు వేలో కోట్లు కేటాయించి జెన్‌కో ఆధ్వర్యంలోనే ఉత్పత్తి చేయవచ్చు. మనం ప్రైవేట్ వారి దగ్గరకెందుకెళ్లాలి? వాళ్ల చేతులెందుకు పట్టుకోవాలి? వాళ్లతో ఎందుకు బేరమాడాలి? మనకున్న వనరులు, యంత్రాంగంతోనే ఆ పని చేసినట్లయితే బాగుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారే ఆ శాఖను చూస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా పవర్ విషయంలో వారి పవర్‌ను వుపయోగించి రాష్ట్రంలో పవర్ కోతలేని ప్రభుత్వంగా పేరు తెచ్చుకోవాలంటే ఆయన పవర్‌ను వుపయోగించి సంవత్సరానికి రెండు లేదా రూ.3,000 కోట్లు ఉపయోగించి పవర్ జనరేషన్ చేయటానికి ఒక పాలసీ తీసుకొచ్చినట్లయితే ఆ లోటును పూడ్చుకోవటానికి అవకాశముంటుంది. ఇవ్వాళ నెల్లూరు జిల్లాలో 32,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి కోసం ప్రైవేట్ వాళ్లతో ఒప్పందం కుదుర్చుకుని 32 పవర్ ప్రాజెక్టులకు పర్మిషన్ ఇచ్చారు. దానికి సంబంధించి 32 యూనిట్లలో ఏ ఒక్కటి కూడా నడిచే పరిస్థితి ఉందా ఇప్పుడు? ఒక్కటి కూడా నడవటం లేదు. 32,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి కోసం వేల ఎరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూములు వాళ్లకిచ్చారు. వాళ్లు ఇంతవరకు ఒక్క పవర్ ప్లాంటు కూడా ఏర్పాటు చేసిన పరిస్థితి లేదు. వాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొని ఆ భూములను అమ్ముకునే పరిస్థితి వుంది. దానిపైన ఏమి చర్య తీసుకున్నారు? దాని గురించి మీరు ఎందుకు సీరియస్‌గా తీసుకోవటం లేదు? మీరు ఆ లోపాలను అర్థం చేసుకోకుండా వున్నట్లయితే మన రాష్ట్రానికి అన్యాయం జరిగే పరిస్థితి వుంటుంది తప్పఇంకొకటి కాదు. మీరు 32,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి కోసం ప్రైవేట్ పవర్ ప్రాజెక్టుల కోసం పర్మిషన్ ఇచ్చారా లేదా? ఇచ్చి ఎంతకాలమయ్యింది? వాళ్లిష్టమొచ్చినట్లుగా ఆ భూములను అమ్ముకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుం టూ ఇంతవరకు విద్యుదుత్పత్తి చేయనందుకు వాళ్ల మీద ప్రభుత్వ పరంగా మీరు తీసుకున్న చర్యలేమిటి? దీని మీద సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరమున్నది.

అదేవిధంగా వెనుకబడిన కరీంనగర్ జిల్లాలో 2100, రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో 1,000 ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో 600 మెగావాట్ల విద్యుదుత్పత్తి కోసం పర్మిషన్ ఇవ్వటం జరిగింది. అక్కడ బొగ్గు లేదు. గ్యాస్ లేదు. బొగ్గు కాని గ్యాస్ కాని అక్కడ లేనందువల్ల అవి వృధాగా వున్న పరిస్థితి కనపడుతోంది.

అదేవిధంగా డిస్కంలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 16,000 కోట్లను ఇవ్వాల్సివుండగా అది ఇవ్వటం లేదు. ఎప్పుడు అడిగినా అది పక్కన పెట్టండి తరువాత ఇస్తామని చెప్పటం వల్ల వాళ్లు ప్రభుత్వాన్ని దబాయించి అడిగి తీసుకునే పరిస్థితి వుండదుకదా? మీరు ఇవ్వాల్సిన రూ.16,000 కోట్ల బకాయిలకు గాను అది చెల్లించకుండా వాళ్లకు రూ.4,950 కోట్ల మేరకు విద్యుత్ ఛార్జీలను పెంచుకోవటానికి ప్రతిపాదనలు తయారు చేశారు.

(బెల్)

రూ.4,950 కోట్ల మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచటానికి ప్రతిపాదనలు చేసి మరొకపక్క రూ.6,103 కోట్లు పెంచాలని చూస్తున్నారు. అయ్యా, వెయ్యి కోట్లు పెంచితేనే గతంలోబషీర్‌బాగ్‌లో పెద్దయెత్తున్న ఉద్యమాలు నడిచాయి. కాల్పులు కూడా జరిగాయి. ఇప్పుడు రూ.4,950 కోట్లు కనుక పెంచితే రాష్ట్రం అగ్నిగుండంగా తయారవుతుంది తప్ప ఇంకొకటి కాదు. దయచేసి అటువంటి ప్రయోగం మాత్రం చేయకండి. ఒకవేళ అలాంటి ప్రయోగం చేస్తే ఈ కరెంట్ షాక్‌లో మీరూ షాక్ అయిపోతారు. ప్రభుత్వం కూడా షాక్‌కు గురయ్యే పరిస్థితి వస్తుంది తప్ప ఇంకొకటి కాదు. అలాంటి ప్రయోగాలు చేయకుండా రాష్ట్ర బడ్జెట్ నుండే అటువంటి లోటును పూడ్చే ప్రయత్నాలు చేయాలి. ఈ సంవత్సరం బడ్జెట్‌లో విద్యుత్‌కు కేటాయించింది రూ.5,937 కోట్లు మాత్రమే. పోయిన సంవత్సరం రూ.4,927 కోట్లు కేటాయించారు. అన్ని రంగాల కంటే ముఖ్యమైనది, గుండెకాయ లాంటిది విద్యుత్ రంగం. లిఫ్టులు నడవాలన్నా వ్యవసాయం నడవాలన్నా, మనం సమావేశాలు నడుపుకోవాలన్నా, విద్యా సంస్థలు నడవాలన్నా అన్నింటికీ అత్యవసరమైన ఇంతటి ముఖ్యమైన రంగానికి బడ్జెట్‌లో కేవలం రూ.5,937 కోట్లు కేటాయిస్తే మరి మీరు అందరికీ పవర్ ఎట్లా ఇస్తారు? అందరికీ పవర్ ఇవ్వాలంటే మీరు మీ బడ్జెట్ నుండి పెద్ద మొత్తంలో ఈ శాఖకు నిధులు కేటాయించాల్సిన అవసరమున్నది. ఈ రూ.17,000 కోట్లు కూడా మీరు ప్రభుత్వం నుండి ఏదో విధంగా సర్దుబాటు చేసి ఇవ్వాలి తప్ప మేం ఇచ్చేదేమీ లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అనే పద్ధతిలో మీరు అన్నీ తయారు చేసిపెట్టారు. మీరు తయారుచేసి పెట్టిన ప్రతిపాదనలను అమలు చేసి చార్జీలను పెంచితే భగ్గుమని పెద్దయెత్తున ఉద్యమాలు వచ్చే పరిస్థితి వుంటుంది తప్ప ఇంకొకటి కాదు.

(బెల్)

ఆ రకమైన ఆలోచన మానుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్......

శ్రీ జూలకంటి రంగా రెడ్డిః    ఈ ప్రభుత్వానికి నా రిక్వెస్ట్ ఏమిటంటే గౌరవ  ముఖ్యమంత్రి గారే విద్యుత్ శాఖను కూడా చూస్తున్నారు కాబట్టి   ఆయనకు అనేక పనులు, బాధ్యతలు వుంటాయి కాబట్టి మంత్రి వర్గంలో

కాస్త మంచి పవర్ వున్న   మంత్రిని ఈ శాఖకు ఏర్పాటు చేయమని కోరుతున్నాను.   ఎందుకంటే ఆ శాఖకు ప్రత్యేకంగా ఒక మంత్రి వుంటే ఆయన   ప్రత్యేకంగా ఆ శాఖను అధ్యయనం చేయటానికి  జెన్‌కో తదితర విద్యుత్ శాఖలో పని చేస్తున్న అధికారుల పనితీరుపై ఇంకా లోతుగా అధ్యయనం   చేసి   ఈ రాష్ట్రాన్ని కరెంటు కోతలు లేని రాష్ట్రంగా చేయటానికి అవకాశముంటుంది. మనకేమీ వనరులు లేక కాదు. మనకు బొగ్గు, గ్యాస్, నీరు అన్నీ వున్నాయి.  అన్నీ వున్నా  అల్లుని నోట్లో శని వుందన్నట్లుగా  ప్లాన్ చేయటంలో గాని, వాటిని చిత్తశుద్ధితో  అమలు చేయకపోవటం వల్ల, కొత్త ప్లాంట్లను ఏర్పాటు చేసుకోకపోవటం వల్ల, ఉత్పత్తి చేసుకోకపోవటం వల్ల,ప్రభుత్వ పరంగా వాళ్లకు అవసరమైన  బడ్జెట్ కేటాయింపులు చేయలేకపోవటం వల్ల, అనేక పవర్ ప్రాజెక్టులు తీసుకురాకపోవటం వల్ల మనకు కరెంట్ కోత అనేది వస్తున్నది తప్ప మరొకటి కాదు.  మనకు అన్ని అవకావశాలు, వనరులు వున్నాయి. వాటిని సక్రమంగా వుపయోగించుకోకపోవటం వల్ల  మనకు చాలా నష్టం జరుగుతున్నది తప్ప ఇంకొకటి కాదు. దీనిపైన ప్రత్యేకమైన అధ్యయనం చేయాల్సిన అవసరమున్నది.  దీని రెండు  భాగాలుగా ఆలోచించాల్సిన అవసరమున్నది. ఒకటేమో  విద్యుత్ జనరేషన్ చేయటానికి ఏయే చర్యలు తీసుకోవాలన్నది  రెండోదేమో ప్రస్తుతం మనకు విద్యుత్ ఎక్కడెక్కడ దుబారా అవుతున్నదో  తెలుసుకొని దానిని అరికట్టాల్సిన అవసరమున్నది.   అట్లాగే క్రింది స్థాయిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలి.  ఈ రకంగా రెండు మూడు కోణాల నుంచి ఈ  అంశాన్ని అధ్యయనం చేయటానికి ఉన్నతాధికారులు,ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి విద్యుత్ విషయంలో ప్రజలకు కోతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః  ప్లీజ్ కంక్లూడ్......

శ్రీ జూలకంటి రంగా రెడ్డిః    అయిపోయింది సర్.....  సబ్ స్టేషన్‌వారీగా మీరు  ప్రత్యేకంగా అఖిల పక్ష సమావేశాలు జరపాలి. అవి గతంలో జరిగేవి. ఇప్పుడు జరగటం లేదు.  గతంలో ట్రాన్స్‌ఫార్మర్లవారీగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసిన సందర్భాలు కూడా వున్నాయి. అవి కూడా జరగటం లేదు.  రైతులకవసరమైన మెటీరియల్ కూడా ఇవ్వాల్సిన అవసరమున్నది.  తత్కాల్ క్రింద రైతులు  మాకు కరెంట్ కావాలని డీడీలు కడతామన్నా  బడ్జెట్ లేదని ఇవ్వటం లేదు. అటువంటి పరిస్థితి ఇప్పుడుంది. మా నల్గొండ జిల్లా కేవలం  వ్యవసాయం మీదనే ఆధారపడి వున్నది.  జిల్లాలో మూడు లక్షల పంపుసెట్లున్నాయి.  రాయలసీమలో కూడా పంపుసెట్లు పెద్దయెత్తున వున్నాయి.  దానివల్ల పంపుసెట్ల మీద ఆధారపడిన రైతాంగం చాలా నష్టపోతున్నారు. దాని వల్ల వేల రూపాయల చొప్పున సొంతంగా ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.  దానిని అరికట్టకపోతే రైతులు తీవ్రంగా ఇబ్బంది పడి

నష్టపోయే పరిస్థితి  వుంది కాబట్టి  ఆ విషయంలో లోతుగా అధ్యయనం చేసి రాష్ట్రంలో కరెంట్ కోత లేకుండా ఎట్లా చేయాలి,  కరెంటును   అవినీతికి, అక్రమాలకు అవకతవకలకు ఆస్కారం లేకుండా సక్రమమైన పద్ధతుల్లో ప్రజలకు, రైతులకు ఏ విధంగా అందించాలన్నదానికి ఏ రకమైన చర్యలు తీసుకోవాలన్న దానికి సంబంధించి ఉన్నత స్థాయిలో ఒక అధ్యయనం చేసి దానికి అనుగుణంగా  ప్రజలకు ఇబ్బంది లేని పద్ధతుల్లో తీసుకురావలసిన అవసరమున్నది.  అప్పుడు మాత్రమే కరెంటు   కోతల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాని పరిస్థితి  వుంటుంది.

మ.2.00

అప్పుడు మాత్రమే ప్రజలు కరెంటుకు ఇబ్బంది పడకుండా ఉండే పరిస్థితి ఉంటుంది.  పవర్ సప్లై చేయలేని ప్రభుత్వమా ఇది?  అంటే పవర్ లేని ప్రభుత్వమా ఇది?   పవర్ ఉన్న ప్రభుత్వం అని అంటున్నారు కాబట్టి  పవర్ సప్లై ఎందుకు చేయరు?  పవర్ ఉన్న ప్రభుత్వమని రుజువు చేసుకోవాలంటే అందరికీ అవసరం ఉన్న పవర్ సప్లై చేయాలి.  ఈ రకమైన చర్యలు తీసుకుంటూ పవర్ జనరేషన్ చేయడానికి ఇంకా అనేక ఇండస్ట్రీస్‌ను తీసుకురండి.   జెన్‌కోకు పెద్దయెత్తున బడ్జెట్ కేటాయించాలి.  ఆ లోటును కేంద్ర ప్రభుత్వమే భర్తీ చేయాలని, ఆ విధంగా చర్యలు తీసుకుంటే మనకు ఇబ్బంది లేకుండా పవర్ అందించడానికి అవకాశాలుంటాయి.  ఈ రకమైన ఆలోచనలు చేసి తగు చర్యలు  తీసుకొని చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER:  Now, the House is adjourned to meet again at 9-00 AM on 12-03-2012tomorrow.

**(The House then adjourned at 2-01 PM to meet again at 9-00 AM on Monday, the 12th of March 2012)**